WWW.nindam.co.in
తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, జూన్ 12, 2025 | సంపుటి - 21 | సంచిక 266 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## పాక్‌పై ఆపరేషన్ సింధూర్ దెబ్బ

రక్షణ బడ్జెట్ 20 శాతం పెంపు

ఆర్థికాభివృద్ధిని పక్కకు పెట్టి ఆయుధాల కొనుగోళ్లపై దృష్టి




## TV3 CHANNEL

ఆ యువకుడు తప్పు చేశాడు..

అక్రమంగా ఆ దేశంలోకి ప్రవేశించాడు

భారత విదేశాంగ శాఖ

2లో..

## బీఆరెస్ కుతంత్రాలు



పరిశ్రమలు రాకుండా చేస్తోంది

మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణాలో పరిశ్రమలు ఏర్పాటు కాకుండా బీఆరెస్ పార్టీ కుట్రలు చేస్తోందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆరోపించారు. యువతకు ఉపాధి దొరకకుండా చేయాలన్నదే వారి దుర్మార్గపు ఆలోచనగా కనిపిస్తోందని బుధవారం ఆయన ఒక ప్రకటనలో దుయ్యబట్టారు.

2లో..

## మత్తు వివాదంలో సింగర్ మంగ్లీ



రిసార్టులో ఎస్‌వోటి పోలీసుల దాడి

గాయని మంగ్లీపై కేసు నమోదు

మంగ్లీ బర్త్ డే పార్టీకి వచ్చిన వారిలో 48 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించగా 9 మందికి పాజిటివ్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. - చేవెళ్ల, నినాదం

3లో..

## 7వేలకు పైగా కోవిడ్ కేసులు

ప్రధానిని కలవాలంటే కోవిడ్ టెస్ట్ తప్పనిసరి

అధికార వర్గాల సమాచారం



2లో..

## నేను ఉన్నంతవరకు కాంగ్రెస్‌లోకి కేసీఆర్‌ను రానివ్వను



కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా

తెలంగాణకు ప్రథమ శత్రువు కేసీఆర్ కుటుంబమే

రాష్ట్ర అభివృద్ధికి కిషన్ రెడ్డి ప్రధాన అడ్డంకి

- హైదరాబాద్‌కు వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు
- మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

2లో..

# కేబినేట్ నిర్ణయమే

మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు-, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు.

బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు.

## వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే కాళేశ్వరం నిర్మాణం



త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు

వ్యాప్కోస్ సూచన మేరకు స్థల మార్పు

- ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత
- 50 నిముషాల పాటు కేసీఆర్‌ను విచారించిన కాళేశ్వరం కమిషన్
- సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన మాజీ సీఎం
- ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ

**హైదరాబాద్,జూన్11(నినాదం):**

కాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది.

▸▸తరువాయి 2లో..

## స్కిల్ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్‌గా తెలంగాణ

- సెమీ కండక్టర్ల తయారీ, డిజైనింగ్ లో యువతకు శిక్షణ
- 2030 నాటికి 10వేల మందికి ఇచ్చేందుకు స్ప్రింగ్ సెమీ కండక్టర్స్ అంగీకారం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్,జూన్11(నినాదం):**

"స్కిల్ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్ 'గా తెలంగాణను మార్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్న యూకేకు చెందిన సెమీ కండక్టర్ దిగ్గజ సంస్థ ఆర్మ్ హోల్డింగ్స్ సంస్థ ప్రతినిధులతో ఆయన బుధవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో భేటీ అయ్యారు.

▸▸తరువాయి 2లో..



2లో..

## సర్కార్ బడుల్లోనూ ఎల్‌కేజీ చదువులు

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, నినాదం:**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రైవేట్ తరహాలో ఎల్‌కేజి చదువులు అందుబాటులోకి రానున్నాయి. వాటికి దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే క్రమంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## ఇంజనీర్ నూనె శ్రీధర్ ఆస్తులు వందకోట్ల పైనే

విల్లాలు, ఫ్లాట్లు, ఓపెన్ ప్లాట్లు, 16 ఎకరాల వ్యవసాయ భూమి

ఏసిబి సోదాల్లో భారీగా బయటపడ్డ ఆస్తులు



వివరాలు 2లో..




## గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తేయండి

హైకోర్టును ఆశ్రయించిన నలుగురు అభ్యర్థులు

30న వాదనలు వింటామని స్పష్టం చేసిన హెచ్‌సీ

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణలో గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని కోరుతూ హైకోర్టును పలువురు ఆశ్రయించారు. ఈ మేరకు నాలుగు పిటిషన్లు దాఖలయ్యాయి.

2లో..

## కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

- ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థ బలోపేతం
- కమిషన్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు
- ఎంతటి వారున్నా వదిలేది లేదన్న మంత్రి పొంగులేటి



**ములుగు,జూన్11(నినాదం):**

గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని, ఎంతటి వారైనా తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగులో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

▸▸తరువాయి 2లో..



## ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతుల ఆత్మహత్యలు

- గిట్టుబాటు ధరలు లేక రైతన్నల ఆందోళన
- మా హయాంలో రైతులకు స్వర్ణయుగం
- రైతన్నలకు రైతుభరోసా ఇచ్చి ఆదుకున్నాం
- పొదిలిలో పొగాకు రైతలను పరామర్శించిన జగన్
- కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై ఆగ్రహం

5లో..

## కూటమి సర్కార్ ఏడాది పాలన

ఏడాది పాలనపై నేడు బాబు సందేశం



ఏపీలో ఎన్డీయే కూటమి సర్కార్ ఏర్పాటై నేటికి ఏడాది పూర్తి అవుతుంది. స్వపరిపాలన - స్వర్ణాంధ్ర ప్రదేశ్ పేరుతో అమరావతిలో రాష్ట్ర స్థాయి సభ ఏర్పాటుకు సన్నాహాలు కొనసాగుతున్నాయి.

5లో..



## ఆకట్టుకున్న వాటర్ క్రాఫ్ట్ ఫ్లోటింగ్ యోగా

- కృష్ణా తీరంలో ఉత్సాహంగా సాగిన ప్రదర్శనలు
- వాటర్ క్రాఫ్టులపై వేయిమంది యోగాసనాలు
- కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి కేశినేని చిన్ని

# స్కిల్ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్‌గా తెలంగాణ



పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అనుకూలతలు, పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను ఈ సందర్భంగా వివరించారు. 'సెమీ కండక్టర్ల తయారీ, డిజైనింగ్ లో దిగ్గజ సంస్థగా ఉన్న ఆర్మ్ హోల్డింగ్స్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపించడం మా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం. తెలంగాణ రైజింగ్ లో భాగస్వామ్యయ్యేందుకు ముందుకొచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు. పరిశ్రమ ఏర్పాటులో అన్ని రకాలుగా అండగా ఉంటాం' అని హామీ ఇచ్చారు. 'మాకున్న పెద్ద ఆస్తి యువత. వారిలో ప్రతిభకు కొదువ లేదు. కొంచెం సానబెడితే మెరికల్లా తయారవుతారు. పరిశ్రమలకు అవసరమైన రెడిమేడ్ మానవ వనరులను అందించే బాధ్యతను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా మా ప్రభుత్వం తీసుకుంది' అని వివరించారు. 'సెమీ కండక్టర్ల తయారీ, డిజైనింగ్ లో ఉన్న డిమాండ్ కు అనుగుణంగా తెలంగాణ యువతను తీర్చి దిద్దేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రయాణంలో మీరు కూడా భాగస్వామ్యం కావాలన్నది మా ఆకాంక్ష. 10వేల మంది యువత శిక్షణనిచ్చే బాధ్యతను తీసుకోవాలి' అని సమావేశానికి హాజరైన మలేషియాకు చెందిన దిగ్గజ సంస్థ "స్ప్రింగ్ సెమీ కండక్టర్స్(Spring Semi Conductors) సీఈవో కెన్ కూను కోరారు. 'తెలంగాణను స్కిల్ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్ గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం. మా వంతుగా ఇక్కడి యువతను సెమీ కండక్టర్ల తయారీ, డిజైనింగ్ లో అత్యుత్తమ మానవ వనరులుగా తీర్చి దిద్దేలా ప్రత్యేక కరిక్యులమ్ ను రూపొందిస్తాం. విద్యా సంస్థల సహకారంతో ఆరు నెలలు ఇక్కడ శిక్షణ... మిగిలిన కాలం తైవాన్, దక్షిణ కొరియా, జపాన్ తదితర దేశాల్లో ఇంటర్న్ షిప్ చేసేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. టీ కన్సల్ట్ సహకారంతో 2030 నాటికి 10వేల మంది యువతకు శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తాం' అని కెన్ కూ... మంత్రి శ్రీధర్ బాబుకు వివరించారు. సానుకూలంగా స్పందించిన కెన్ కూ మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టీ కన్సల్ట్ ఛైర్మన్ సందీప్ కుమార్ మక్తాలా, వరల్డ్ తెలుగు ఐటీ కౌన్సిల్ మలేషియా విభాగం ప్రెసిడెంట్ మారుతీ, ఇతర ప్రతినిధులు మహేష్ నటరాజ్, వాకిటి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బీఆరెస్ కుతంత్రాలు

తెలంగాణాలో పరిశ్రమలు ఏర్పాటు కాకుండా బీఆరెస్ పార్టీ కుట్రలు చేస్తోందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆరోపించారు. యువతకు ఉపాధి దొరకకుండా చేయాలన్నదే వారి దుర్మార్గపు ఆలోచనగా కనిపిస్తోందని బుధవారం నాడు ఆయన ఒక ప్రకటనలో దుయ్యబట్టారు. ఏడాదిన్నర కాలంలో రాష్ట్రంలోకి రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, ప్రైవేటు సెక్టారులో లక్షన్నర ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. పరోక్షంగా మరో లక్ష మంది ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. పెట్టుబడులన్నీ కార్యరూపం దాలిస్తే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదని గులాబీ పార్టీ కళవర పడుతోందని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ఆటంకాలు సృష్టిస్తూ రైతులను రెచ్చగొడ్తోందని శ్రీధర్ బాబు అన్నారు. అరాచకం సృష్టించాలని చూస్తే ప్రభుత్వ యంత్రాంగాలు చూస్తూ ఊరుకోవని ఆయన హెచ్చరించారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే రాష్ట్రాన్ని పెట్టుబడులకు గమ్యం స్థానంగా మార్చించదని ఆయన తెలిపారు. గతంలో నైపుణ్యం ఉన్న కార్మికుల కొరత వల్ల పరిశ్రమలు రావడానికి వెనకాడేవి. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటుతో చదువులకు, ఇండస్ట్రీకి మధ్య ఉన్న నైపుణ్యాలకు సంబంధించిన గ్యాపును పూరిస్తున్నామని శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రతి నిరుద్యోగి ఏదో ఒక స్కిల్ లో శిక్షణ పొందేలా ప్రభుత్వం జిల్లాల స్థాయిలో నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు చేస్తోందని తెలిపారు. "మేం ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఏనాడూ పరిశ్రమలను, అభివృద్ధి కార్యక్రమాలను వ్యతిరేకించలేదు. రాష్ట్రాభివృద్ధి జరగాలని కోరుకున్నాం. అప్పటి ఒప్పందాలకు అభ్యంతరాలు చెప్పకుండా పెద్ద మనసుతో కొనసాగిస్తున్నాం. రోజు రోజుకు ఉనికి కోల్పోతున్న బీఆరెస్ ప్రజల దృష్టిని మళ్లించేందుకు రైతులను రెచ్చగొడ్తోంది. 2025-26 నాటికి పెట్రోలులో 20 శాతం ఇథనాల్ కలపాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దేశవ్యాప్తంగా ఇథనాల్ పరిశ్రమల అనుమతులకు సంబంధించి విధివిధానాలు జారీ చేసింది. జోగులాంబ గద్వాల జిల్లా పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీ కూడా కేంద్ర నిర్ణయం మేరకు ఏర్పాటవుతోంది. దానికి అనుమతులు కూడా కేంద్రం ఇచ్చినవే. భూములు పరిశ్రమ వారే సొంతంగా కొనుక్కునారు. నిర్మాణం పూర్తయి ఉత్పత్తి ప్రారంభమైతే స్థానిక యువతకు ఉద్యోగాలు దొరికి ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. పారిశ్రామిక ప్రగతికి ఆటంకాలు కల్పించుకుంటూ పోతే ఆ పార్టీని ప్రజలు ఎప్పటికీ క్షమించరు. విధ్వంస కార్యక్రమాలతో ఏపార్టీ మనుగడ సాగించలేదు. గత ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకుని రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తే తప్ప ప్రజా మద్ధతు దొరకదు".



# పాక్‌పై ఆపరేషన్ సింధూర్ దెబ్బ..



దాయాది పాకిస్థాన్ పై ఆపరేషన్ సింధూర్ దెబ్బ గట్టిగానే పడింది. ఆ దేశం ఆర్థికాభివృద్ధిని ఫణంగా పెట్టి మరీ ఆయుధాల కొనుగోళ్లపై దృష్టిసారించింది. తాజాగా ప్రవేశపెట్టిన రక్షణ బడ్జెట్‌ను ఏకంగా 20 శాతం పెంచింది. ఆపరేషన్ సింధూర్‌తో తీవ్రంగా దెబ్బతిన్న కొన్ని వారాల్లోనే పాకిస్థాన్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాక్ ప్రభుత్వం ఆ దేశ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ డిమాండ్లను సంతృప్తి పర్చడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ బడ్జెట్‌లో రక్షణశాఖకు 9 బిలియన్ డాలర్లను కేటాయించింది. గత ఏడాదితో పోలిస్తే ఇది 20 శాతం అధికం. ఇదిలావుంటే ప్రభుత్వ ఖర్చులో మాత్రం 7 శాతం కోత విధించింది. ఇక పాకిస్థాన్ పర్యావరణ బడ్జెట్‌లో కూడా భారీగా కోత విధించింది. పర్యావరణ విపత్తులు ఎదుర్కొనే దేశాల్లో పాకిస్థాన్ ఎనిమిదో స్థానంలో ఉంది. 2022లో ఇక్కడ వరదల కారణంగా 3.3 కోట్ల మంది ప్రభావితంకాగా 15 బిలియన్ డాలర్ల ఆస్తినష్టం జరిగింది. ఇక్కడ ప్రకృతి విపత్తులు జీడీపీలో 18-20 శాతం వరకు నష్టపర్చే ప్రమాదం ఉందని ప్రపంచ బ్యాంకు హెచ్చరించింది. కానీ పాకిస్థాన్ మాత్రం ఆయుధ కొనుగోళ్లకే మొగ్గు చూపింది. భారత్ గత నెల 7-10 తేదీల మధ్య చేపట్టిన దాడులవల్ల పాక్ సైన్యం ఖర్చులు గణనీయంగా పెరిగాయి. ముఖ్యంగా ఆ దేశ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థల్లో లోపాలను సరిదిద్దుకోవడం వంటి అవసరాలున్నాయి. ఇస్లామాబాద్ వినియోగించిన హెచ్‌క్యూ-9 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, బైరక్తర్ టీబీ2 డ్రోన్లు ఆశించిన స్థాయిలో ఫలితాలను ఇవ్వలేదు. దాంతో రావల్పిండి సమీపంలోని నూర్‌ఖాన్ సహా పలు వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో వ్యూహాత్మక మార్పులను ఆ దేశ సైన్యం మొదలుపెట్టింది. ఈ బడ్జెట్‌లో పెంచిన నిధులతో ఆపరేషన్ సింధూర్‌లో దెబ్బతిన్న టెర్రర్ క్యాంప్‌లను మళ్లీ పునరుద్ధరించే అవకాశం ఉంది. ఈ ఏడాది ఆగస్టులో కొనుగోలు చేయనున్న జే-35 స్టెల్త్ జెట్‌లకు కూడా ఈ నిధులను వెచ్చించనుంది. జే-35 స్టెల్త్ జెట్‌లను చైనా 50 శాతం డిస్కౌంట్‌పై పాకిస్థాన్‌కు విక్రయిస్తోంది. దీంతోపాటు 400 కిలోమీటర్ల రేంజి ఉన్న పీఎల్-17 క్షిపణులను కూడా పాక్ కొనుగోలు చేయవచ్చు. టైప్ 039బీ జలాంతర్గామి, జిన్నా శ్రేణి ఫ్రిగెట్ వంటివి కూడా పాక్ జాబితాలో ఉన్నాయి.

# ఆ యువకుడు తప్పు చేశాడు..

అమెరికా నెవార్క్ ఎయిర్‌పోర్ట్ లో భారతీయ విద్యార్థి పట్ల అమెరికా అధికారులు ప్రవర్తించిన తీరు ప్రస్తుతం చర్చనీయాంశమవుతోంది. ఈ ఘటన ను భారతీయులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై భారత విదేశాంగ శాఖ అధికారులు తాజాగా స్పందించారు. ఆ విద్యార్థి అక్రమంగా అమెరికాకు వెళ్లినట్లు తెలి పారు. 'ఆ యువకుడు తప్పు చేశాడు. హర్యాణాకు చెందిన అతడు చట్టవిరుద్ధంగా, సరైన వీసా లేకుండా ఆ దేశం లోకి అక్రమంగా ప్రవేశించాడు. ప్రయాణ సమయంలో అతడి ప్రవర్తన కూడా సరిగా లేదు. దీన్ని గుర్తించిన అక్కడి అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. యువకుడి పరిస్థితి మెరుగుపడిన తర్వాత భారత్‌కు పంపించే ఏర్పాట్లు జరుగుతాయి. దీనికి సంబంధించి అక్కడి అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నాం' అని భారత విదేశాంగశాఖ అధికారులు పేర్కొన్నారు. రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్.. అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఆ దేశంలో అక్రమంగా నివసిస్తున్న వారిని గుర్తించి స్వదేశాలకు పంపుతున్నారు. ఈ క్రమంలో భారత్‌కు చెందిన ఓ విద్యార్థి నెవార్క్ ఎయిర్‌పోర్ట్‌లో దిగగానే అక్కడి పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. నేలపై పడుకోబెట్టి, చేతులకు బేడీలు వేశారు. వీసా రద్దయిందని, చట్ట వ్యతిరేకంగా అమెరికాలోకి ప్రవేశించాడని పేర్కొన్నారు. ఎయిర్‌పోర్ట్‌లో ఈ వీడియో తీసిన కునాల్ జైన్ అనే ప్రవాస భారతీయుడు సోషల్‌మీడియాలో పోస్ట్ చేశాడు. సదరు విద్యార్థి మాటతీరు చూస్తుంటే హర్యాణాకు చెందిన వ్యక్తిగా అనిపించాడని పేర్కొన్నాడు. కలలను సాకారం చేసుకోవడానికి వచ్చానని, ఎవరికీ హాని తలపెట్టేందుకు రాలేదని.. విద్యార్థి బోరున విలపిస్తున్నా పట్టించుకోకుండా నేరస్థుడి పట్ల వ్యవహరించినట్టు ప్రవర్తించారని చెప్పాడు. ఈ దారుణంపై స్పందించలేని, నిస్సహాయ స్థితిలో చూస్తూ ఉండిపోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశాడు.



## 7వేలకు పైగా కోవిడ్ కేసులు

న్యూఢిల్లీ, నినాదం:



దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసులు అమాంతంగా పెరిగిపోయాయి. పదుల్లో ఉండే కేసులు ఇప్పుడు వేలల్లోకి వచ్చే శాయి. అన్ని రాష్ట్రాల్లోకరోనా కేసులు పెరిగిపోయాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 7 వేలకు పైగా కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి కార్యాలయం కూడా అప్రమత్తం అయింది. ఇకపై ప్రధాని మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంవో సూచించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. భారత్ లో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కేసుల సంఖ్య 6,815 కు చేరుకుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో కొత్తగా 324 మందికి ఈ వ్యాధి సోకింది. చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. మరో 783 మంది కోలుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 68 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది. దేశంలో కోవిడ్ యొక్క కొత్త వేరియంట్ కూడా వ్యాప్తి చెందుతున్నట్లు- కనుగొనబడిరది. దేశ వ్యాప్తంగా 163 మంది సోకిన వారిలో కొత్త ఓమిక్రాన్ వేరియంట్ ఎక్స్ఎఫ్ జి ఉనికిని కనుగొన్నట్లు- ఇండియన్ జెనోమిక్స్ కన్సార్టియం ప్రకటించింది. గతంలో జెఎన్1 , ఎల్ఎఫ్7 మరియు ఎక్స్ఎఫ్ జి వంటి ఓమిక్రాన్ వేరియంట్‌లు భారతదేశంలో వ్యాపిస్తున్నాయని ఐసిఎంఆర్ నిర్ధారించింది. పీఎంవో సూచన మేరకు బుధవారం సాయంత్రం ప్రధాని మోడీని కలవనున్న ఢల్లీ ముఖ్యమంత్రి, ఏడుగురు ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఢల్లీకి చెందిన దాదాపు 70 మంది బీజేపీ కార్యకర్తలు ఆర్టీ-పీసీఆర్ పరీక్ష చేయించుకోనున్నట్లు వర్గాలు వెల్లడించాయి.

## సర్కార్ బడుల్లోనూ ఎల్‌కేజీ చదువులు

ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సర్కారు బడుల్లో ఒకటో తరగతి నుంచి చదువుకునే అవకాశం ఉండగా... ప్రైవేట్ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు నడుస్తున్నాయి. పిల్లలకు మూడేళ్లు నిండగానే తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. దానివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఏటేటా విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని భావిస్తున్న ప్రభుత్వం.. శిశు విద్యను ప్రారంభించాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా 210 పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు నిర్వహించాలని ఆదేశాలిచ్చింది. 2025-26 విద్యా సంవత్సరానికి నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్లో విద్యార్థులను చేర్చుకోవాలని డీఈవోలకు సూచించింది. దీంతో ఎంపికచేసిన పలు పాఠశాలల్లో ఈ తరగతులు వెంటనే అమల్లోకి రానున్నాయి. దీంతో తల్లిదండ్రులకు కూడా భరోసా ఏర్పడనుంది.

## గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తేయండి

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా కేంద్రాల కేటాయింపు, మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని పలువురు అభ్యర్థులు గతంలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. గత నెలలోనే ఈ పిటిషన్లపై వాదనలు జరిగాయి. పునర్‌మూల్యాంకనం చేయాలని లేదా మరోసారి మెయిన్స్ నిర్వహించాలని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోరారు. అభ్యర్థులు కేవలం అపోహపడుతున్నారని, నిపుణులతో మెయిన్స్ పత్రాల మూల్యాంకనం చేయించామని టీ-జీపీఎస్సీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గ్రూప్-1 నియామకాలు ఆలస్యమైతే ఎంపి-కై-న అభ్యర్థులు నష్టపోతారని పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయస్థానం గ్రూప్-1 నియామకాలపై స్టే విధించింది. బుధవారం విచారణ సందర్భంగా స్టే వెకెట్ పిటిషన్లపై వాదనలు జరిగాయి. కౌంటరు దాఖలు చేయడానికి టీజీపీఎస్సీ, ఇతర న్యాయవాదులు సమయం కోరారు. విచారణను ఆలస్యం చేయొద్దని, దీని వల్ల ఎంపి-కై-న అభ్యర్థులకు ఇబ్బందులు ఉంటాయని హైకోర్టు తెలిపింది. వినిపించిన వాదనలే మళ్లీ వినిపించొద్దని, ఈనెల 30న పూర్తి స్థాయి వాదనలు వింటామని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

## తెలంగాణ టెట్ అర్హత పరీక్ష హాల్‌టిక్కెట్లు విడుదల

హైదరాబాద్ : తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. జూన్ 18 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను పాఠశాల విద్యాశాఖ అధికారులు బుధవారం సాయంత్రం వెబ్‌సైట్‌లో అందుబాటు-లో ఉంచారు. అభ్యర్థులు జర్నల్ నంబర్, పుట్టిన తేదీని ఎంటర్ చేసి హాల్‌టికెట్లు-డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. నిర్ణీత తేదీల్లో ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్- 1 మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు జరుగుతాయి. జూన్ 18, 19, 24 (మొదటి షిఫ్టు), 28, 29, 30 తేదీల్లో పేపర్ -2 పరీక్షలు జరగనుండగా.. జూన్ 20, 23, 24 (రెండో షిఫ్టు), 27 తేదీల్లో పేపర్ -1 పరీక్షలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 15 నుంచి 30 తేదీ వరకు -టె-ట్‌కు దరఖాస్తులు ఆహ్వానించగా 1.83లక్షల దరఖాస్తులు వచ్చాయి. పేపర్ 1కు 63,261మంది, పేపర్-2కు 1,20,392మంది దరఖాస్తు చేసుకోగా.. రెండు పేపర్లకు దరఖాస్తు చేసినవారు 15వేల మంది వరకు ఉన్నట్లు- అధికారులు పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌లోకి కేసీఆర్‌ను రానివ్వను

న్యూఢిల్లీ,జూన్11(నినాదం):

తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై ఢిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కులగణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడిరచారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన నిధులు సాధించలేదని విమర్శించారు. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు- తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రా(ని)కి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నెకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాలేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర కమిషన్ రిపోర్ట్ వచ్చాక చట్టపరమైన చర్యలు తప్పవని, ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే.. అందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయన్నారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని పొంగులేటి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు అంశాల్లో దోచుకోవడం పెట్టుకున్నారు. కాళేశ్వరాన్ని ఎనిమిదవ వింతగా చూపించారు. గొప్ప ప్రాజెక్టుగా చెప్పిన కాళేశ్వరం వాళ్లున్న (బీఆర్ఎస్) సమయంలోనే కూలిపోయింది. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కాళేశ్వరంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కాపాడే ప్రయత్నం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేసారు. రాష్ట్ర సంస్థలతో విచారణ జరిపితే పొలిటికల్, తప్పుడు ప్రచారాలు జరుగుతాయని కేంద్ర సంస్థతో విచారణ చేపట్టారు. కాళేశ్వరం నిర్మాణంలో ఉన్న లోపాలు బయటపడ్డాయి. ప్రాజెక్టు పేరుతో పింక్ కలర్ కుట్రని ఛేదించేందుకు కమిషన్‌ని నియమించింది. కేంద్ర సంస్థ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా జడ్జితో కమిషన్ వేసి పూర్తి వివరాలు తెలుసుకుంటూ ఉంటే.. దాన్ని తప్పు పట్టే ప్రయత్నం చేస్తున్నారు. తనకు తాను తెలంగాణ జాతిపితగా చెప్పుకునే పెద్ద మనిషి కూడా విచారణ హాజరు కావాల్సి వచ్చిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. 'కమిషన్ రిపోర్టు ఆధారంగా వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. పేదోడు సొమ్ము తిన్న వాళ్లు ఎంత పెద్ద వాళ్లు ఉన్నా చట్టం తన పని తాను చేసుకుపోతుంది. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే ఇందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయి. మిషన్ భగీరథలో దోచుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ భూములు అమ్ముకున్నారు. ఒక్కదాని తర్వాత మరొక దానిపై విచారణలు ఉంటాయి. ఇప్పుడు కాళేశ్వరంపై విచారణ కొనసాగుతుంది. వీటన్నింటితోటే ముడిపడిన అంశం ఫోన్ టాపింగ్. అందులో కూడా విచారణ జరుగుతుంది. అసలైన దోషులు ఎవరో త్వరలోనే తేలుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

# ఇంజనీర్ ఆస్తులు వందకోట్ల పైనే..

హైదరాబాద్, నినాదం:

నీటిపారుదల శాఖ ఈఈ నూనె శ్రీధర్ నివాసం, కార్యాలయం, అతని బంధువుల ఇళ్లలో ఏసీబీ అధికారులు జరిపిన సోదాల్లో భారీగా ఆస్తులు గుర్తించారు. కళ్లు చెదిరిపోయేలా ఆస్తులు ఉన్నట్లు తేలింది. శ్రీధర్ తన పదవిని అడ్డం పెట్టుకొని భారీగా అక్రమ ఆస్తులు కూడబెట్టినట్టు ఏసీబీ నిర్ధరించింది. దీంతో నూనె శ్రీధర్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసిన అధికారులు అతన్ని అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పర్చారు.వీటి విలువ కోట్లల్లో ఉంటుంది. తెల్లాపూర్‌లో విల్లా, షేక్‌పేటలో ప్లాట్, కరీంనగర్‌లో 3 ఓపెన్ ప్లాట్లు-, అమీర్‌పేటలో వాణిజ్య భవనం, హైదరాబాద్, కరీంనగర్, వరంగల్‌లో 3 ఇండిపెండెంట్ హౌస్‌లు, అతనికి సంబంధించి 16 ఎకరాల వ్యవసాయ భూమి గుర్తించారు. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్‌లో 19 ఓపెన్ ప్లాట్‌లు ఉన్నట్టు తేలింది. బహిరంగ మార్కెట్‌లో ఈ ఆస్తుల విలువ రూ.వందల కోట్లు- ఉంటుందని ఏసీబీ అధికారులు అంచనా వేస్తున్నారు. రెండు కార్లు, బంగారు ఆభరణాలు, బ్యాంకులో భారీగా నగదు నిల్వలు తనిఖీల్లో బయటపడ్డాయి. మరికొన్ని ప్రాంతాల్లో సోదాలు నిర్వహించాల్సి ఉందని ఏసీబీ అధికారులు తెలిపారు. శ్రీధర్ ఎస్ఆర్ఎస్పీ డివిజన్-8లో ఈఈగా పని చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 6, 7, 8 ప్యాకేజీల పనులను పర్యవేక్షించారు. ప్రస్తుతం ఇరిగేషన్ ఇంజినీర్ల సంఘం అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు.

# కేబినేట్ ఆమోదంతోనే.. కాళేశ్వరం నిర్మాణం

ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు- కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్లుమెంట్లను అందించారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు



చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడిరచారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లోకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్దిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ అనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. హరీశ్‌రావు ఉన్నారు.

## అందరికి న్యాయం జరిగేలా

# భూ భారతి చట్టం అమలు

**అధికారులు తప్పు చేస్తే కఠిన చర్యలు తప్పవు - రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




**ములుగు ప్రతినిధి, (నినాదం):**రాష్ట్రంలోని నిరుపేద రైతుల భూ సమస్యలను పరిష్కరిం చడానికే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని, ఈ చట్టం ద్వారా ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన భూ భారతి చట్టం రెవెన్యూ అవగాహన సదస్సులో మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. గత పాలకులు తెచ్చిన ధరణి చట్టంతో రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని, పేద రైతులకు న్యాయం జరగకుండా పెద్ద రైతులకు న్యాయం జరిగిందని అన్నారు. నూతనంగా ప్రవేశపెట్టిన ఈ చట్టంలో ప్రతి సమస్యను పరిష్కరించడానికి వీలు కల్పించడం జరిగిందని, అర్హులైన వారందరికీ అండగా ఉండేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. ప్రతి రైతుకు న్యాయం చేయడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, అధికారులు తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ వ్యవసాయం సాగు చేసుకుంటున్న ప్రతి రైతుకు పట్టాలు అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అనేక అంశాలతో భూ భారతి చట్టాన్ని పొందుపరిచారని, చట్టం అమలుపై రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టులుగా తీసుకొని విజయవంతం చేశారని అన్నారు. రాష్ట్రంలోని రైతులం దరికీ భూములపై హక్కులు పొందడానికి చట్టం ఎంతగానో దోదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ డాక్టర్ శబరీష్, జిల్లా అధ్యక్షులు పైసలుగా అశోక్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, రైతులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**అమ్మ మాట అంగన్‌వాడీ బాటను ప్రారంభించిన మంత్రి...**

ములుగు జిల్లా కేంద్రంలో పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క 'అమ్మ మాట అంగన్వాడి బాట' కార్యక్రమాన్ని చిన్నారులు, వారి తల్లిదండ్రులతో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క చిన్నారు లకు స్వయంగా అక్షరాభ్యాసం చేయించి, ఆప్యా యంగా వారితో మాట్లాడారు. ప్రారంభదినం సంద ర్భంగా చిన్నారులకు లంచ్‌లో ప్రత్యేకంగా ఎగ్ బిర్యానీ వడ్డించగా, మంత్రి సీతక్క చిన్నారులతో కలిసి భోజనం చేశారు. చిన్నారులతో సమయం వెచ్చించిన మంత్రి, వారి అవసరాలు, అభిరుచులు తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాలు చిన్నారి భవిష్యత్తుకు పునాదిగా నిలవాలన్న ఉద్దేశంతో, మెరుగైన సేవలు అందించాలంటూ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్‌తో పాటు అంగన్ వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
Chola Enter a better life
కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600 032
**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (అమ్మకము ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే)**
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల యొక్క అమ్మకం ప్రకటన
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా కాలమ్-(ఎ)లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ చార్జ్ చేయబడిన కాలమ్-(సి)లో వివరించిన స్థిరాస్తి (ఆస్తులు)లను సెక్యూర్డ్ క్రెడిటార్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, హౌసింగ్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్-(డి)లో వివరించిన విధముగా నిర్మాణాత్మకముగా స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడతాయి.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద కాలమ్-(ఎ)లో సూచించిన విధంగా సందర్భాన్నిబట్టి రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/ సంబంధిత రుణగ్రహీతలు / తనఖాదారులు (మరణించినందున) యొక్క న్యాయవారసులు, న్యాయప్రతినిధులు (తెలిసిన లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైని(లు)కు ఇందుమూలముగా పైన తెలిపిన విధంగా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.cholamandalam.com & www.auctionfocus.inలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| [A] రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(ల) పేర్లు | [B] రాబట్టుకోవలసిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | [C] స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | [D] స్వాధీనతా రకము | [E & F] రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ.లలో) | [G] వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|
| రుణ ఖాతా నెం.(లు): HL24SDD000080984 1. శ్రీ/శ్రీమతి గుండుగారి శివకుమార్ 2. శ్రీ/శ్రీమతి గుండుగారి పావని క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా: 3-39 బొమ్మాస్‌పేట్ మండలం తుంకిమెట్ల, మహబూబ్ నగర్ ఆంధ్రప్రదేశ్-509338, వాటర్ ట్యాంక్ దగ్గర, మహబూబ్ నగర్, తెలంగాణ - 509338. మరియు ఇం.నెం. 44/Mig-II(పాతది), ఇం.నం. 2-285/13 (కొత్తది) పర్గి ఫేజ్-4, పర్గి గ్రామం, పర్గి మండలం, వికారాబాద్ జిల్లా, తెలంగాణ- 501501 | 10-06-2025 నాటికి బకాయి రూ.40,45,387/- (రూపాయలు నలభై లక్షలు నలభై ఐదు వేల మూడు వందల ఎనభై ఏడు మాత్రమే) | తెలంగాణ, వికారాబాద్ జిల్లా, పర్గి మండలం, పర్గి గ్రామం మరియు మున్సిపాలిటీ, ఎ.పి.హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద ఉన్న సర్వే నెం. 19 & 20/1 (పి)లో ఆర్.సి.సి. ద్వారా కవర్ చేయబడి ఉండి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 800 చ.అ.ల విస్తీర్ణము, మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 800 చ.అ.ల విస్తీర్ణము మొత్తం 1600 చ.అ.ల విస్తీర్ణము గల ప్లింత్ ఏరియా కలిగిన 133.33 చ.గ.లు లేదా 111.46 చ.మీ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 44/MIG-II కొత్త ఇం.నెం. 2-285/13. సరిహద్దులు: ఉత్తరం: ఇంటి నెం. 43/MIG-II, దక్షిణం: ఇంటి నెం. 45/MIG-II, తూర్పు: రోడ్డు, పడమర: ఇంటి నెం. 35/MIG-II. | సాంకేతికముగా స్వాధీనం | రూ. 60,04,800/- (రూపాయలు అరవై లక్షల నాలుగు వేల ఎనిమిది వందలు మాత్రమే) / రూ. 6,00,480/- (రూపాయలు ఆరు లక్షల నాలుగు వందల ఎనభై మాత్రమే) | 17-07-2025న మ.02.00 గం.ల నుండి సా.04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమెటిక్ పొడిగింపులతో) |
| రుణ ఖాతా నెం.(లు): HL22HBD000083028 1. శ్రీ/శ్రీమతి వంగల మధుసూధన్ 2. శ్రీ/శ్రీమతి వంగల హేమలత క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా: 10-474/2, మొదటి అంతస్తు, పివిఎన్ కాలనీ, మల్కాజ్‌గిరి, పోచమ్మ దేవాలయం, తిరుమలగిరి, తెలంగాణ - 500047. మరియు ప్లాట్ నెం: 12 తూర్పు భాగమ్ము, పారిజాతం ఎన్‌క్లేవ్, గోదుమకుంట గ్రామం, కీసర మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ- 501301. | 28-05-2025 నాటికి బకాయి రూ.25,98,428/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల తొంభై ఎనిమిది వేల నాలుగు వందల ఇరవై ఎనిమిది మాత్రమే) | మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, గోదుమకుంట గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 101 & 102లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో 750 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 117 చ.గ.లు లేదా 97.81 చ.మీ.ల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 12 తూర్పు భాగములోని సగం పూర్తి అయిన ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం - ప్లాట్ నెం.13, దక్షిణం - 30' వెడల్పు రోడ్డు, తూర్పు - 30' వెడల్పు రోడ్డు, పశ్చిమం - ప్లాట్ నెం.12 పశ్చిమ భాగం. | సాంకేతికముగా స్వాధీనం | రూ. 47,75,883/- (రూపాయలు నలభై ఏడు లక్షల డెబ్బై ఐదు వేల ఎనిమిది వందల ఎనభై మూడు మాత్రమే) / రూ. 4,77,588.3 (రూపాయలు నాలుగు లక్షల డెబ్బై ఏడు వేల ఐదు వందల ఎనభై ఎనిమిది మరియు పైసలు మూడు మాత్రమే) | 17-07-2025న మ.02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమెటిక్ పొడిగింపులతో) |
| తనిఖీ తేది & సమయం: 15.07.2025న ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్య | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | | |
| పాల్గొనుటకు బిడ్/ బయానా/ అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 16.07.2025న సా. 05.00 గం॥ల వరకు | | | | | |

* చెల్లింపు తేది మరియు/లేదా అది వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥ వాటితో పాటు.
ఆస్తి తనిఖీ కొరకు లేదా బిడ్ డాక్యుమెంట్ పొందుటకొరకు లేదా ఏవైన ఇతర విచారణల కొరకు ఏదేని సహాయం కోసం శ్రీ వద్దే శ్రీనివాస్ రెడ్డి, సంప్రదించు నెం.9502143193, ఇ-మెయిల్ ఐడి: vaddesr@chola.murugappa.com, /శ్రీ మహ్మద్ అబ్దుల్ ఖ్యావి, సంప్రదించు నెం.7305990872, చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధికారిని సంప్రదించవలెను. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు లేదా సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణభారములు లేవు.
తేది: 11.06.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: వికారాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

## అంగన్వాడి కేంద్రం బడిబాట కార్యక్రమం

**మల్హర్ జూన్ 11 (నినాదం న్యూస్):**జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్ర మల్లారం ఐసిడిఎస్ మాహాదేవపూర్, తాడిచర్ల సెస్టర్ మల్లారం అంగన్వాడి కేంద్రంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుధవారం సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి , ఉపాధ్యారాలు ఆయమ్మ మరియు గ్రామ ప్రజలు వార్డు సభ్యులు, పిల్లల తల్లితండ్రులు. పాల్గొన్నారు సూపర్ వైజర్ భాగ్య లక్ష్మి మాట్లాడుతూ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించొద్దు అంటూ ఆంగన్ వాడిలో ఉన్న సౌకర్యాలను వివరిస్తూ స్కూల్ ప్రి స్కూల్ గురించి వివరించారు. గ్రామ సభ్యులు, పెద్దలు తల్లితండ్రులు కలిసి ర్యాలీ నిర్వహించారు.



అదే విధంగా బుధవారం ఆంగన్ వాడిలో రుచి కరమైన వంటలు ఆటపాటలు పిల్లలకు నచ్చినట్టు విద్య రుచికరమైన భోజనం అన్ని వసతులు కలిపిస్తామని చెప్పారు . ఈరోజు ఎగ్ బిర్యానీ వంటి పిల్లకు వడ్డించడం జరిగింది.

## బడి బయటి పిల్లలను

# పాఠశాలల్లో చేర్పించాలి

- ప్రభుత్వ పాఠశాలలను పండుగ వాతావరణంలో పునః ప్రారంభించాలి
- భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ టిఎస్ దివాకర



**భూపాలపల్లి, జూన్ 11 (నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభాన్ని పండగ వాతావరణంలో జరపాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టిఎస్‌దివాకర తెలిపారు. పాఠశాలలు పున ప్రారంభంపై ఆయన బుధవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర మాట్లాడుతూ పండగ వాతావరణంలో పాఠశాల లను పునః ప్రారంభం కావాలని తెలిపారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కలగాలని శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలు. ప్రారంభం రోజునే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్, యూనిఫామ్స్ అందజేయాలన్నారు. విద్యార్థుల హాజరు నమోదును మొదటి రోజు నుంచే కచ్చితంగా నమోదులు చేయాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని స్పష్టం చేశారు. పాఠశాలల పున ప్రారంభం అవుతున్నందున జూన్ 12 గురువారం అన్ని పాఠశాలల్లో పండగ వాతావరణం, సందడి ఉండాలని అన్నారు. పాఠశాలను పండగ వాతావరణంలో ప్రారంభించి విద్యార్థులను, తల్లిదండ్రులను ఆహ్వానించి వేడుకలా చేయా లని తెలిపారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రారంభం రోజున విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండేలా చూడాలన్నారు. బడి బాటను పకడ్బందీగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, బడి బయటి పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాల న్నారు. విద్యార్థుల నమోదును విద్యాశాఖ యాప్‌లో నమో దులు చేయాలని ఆదేశించారు.విద్యార్థుల హాజరు నమోదును మొదటి రోజు నుంచే ఖచ్చితంగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థుల నమోదు గత సంవత్సరం కంటే పెరగాలని ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, వర్క్ బుక్స్, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అలాగే శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే బోధన అంశా లను, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, సౌక ర్యాలు తెలియచేసి ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు నమోదు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ముందస్తు వర్షాకాల శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం

**డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి**

**హైదరాబాద్, (నినాదం న్యూస్) :**ముందస్తు వర్షాకాల శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్‌మోతే శ్రీలత శోభన్ రెడ్డి టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై శుభారంభం చేశారు. డిప్యూటీ మేయర్ శానిటేషన్ వాహనాలకు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, "వర్షాకాలంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి శానిటేషన్ కార్యక్రమాలు అత్యవసరం. మురికి నీరు నిలువకుండా చూడటం, దోమల నివారణ చర్యలు చేపట్టటం వంటి కీలక పనులు ఈ ప్రత్యేక డ్రైవ్ లో భాగం" అని పేర్కొన్నారు. అదేవిధంగా, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రతి పౌరుడు తన పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా సామాజిక ఆరోగ్యానికి తోడ్పడాలి. మురుగు నీరు నిలువకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జిహెచ్‌ఎంసి అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.




## నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న

# దమ్మపేట యువత

- ప్రమాద బాధితుడికి రూ. 41000 వాట్సాప్ వేదికగా సేకరణ
- గతంలో 24 గంటలో రూ.1,40,000 సేకరణ
- యువత తలచుకుంటే ఏదైనా సాధించొచ్చని మరోసారి రుజువు
- యువతను ప్రశంసిస్తున్న మండల ప్రజలు



**దమ్మపేట, జూన్11(నినాదం న్యూస్):** యువత తలచుకుంటే ఏదైనా సాధించొచ్చని మరోసారి రుజువైంది. మండల కేంద్రంలోని గొర్రెపాటి పవన్ కళ్యాణ్ (పండు) అనే యువకుడు ఇటీవల మందలపల్లి దమ్మపేట మార్గం మధ్యలో ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడగా ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో వైద్యులు రెండు లక్షల వరకు ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులకు సూచించారు. డ్రైవింగ్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్న యువకుడిది నీరుపేద కుటుంబం కావడంతో మండలానికి చెందిన కొందరు యువకులు పండును కాపాడుకునే దిశగా వాట్సాప్ వేదికగా దమ్మపేట అభివృద్ధి, దమ్మపేట వార్తలు గ్రూపులో ఆర్థిక సాయం కోరారు. వెంటనే స్పందించిన గ్రామ యువకులు, పెద్దలు, ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులు, ద్వారా నిండు ప్రాణాన్ని కాపాడాలనే లక్ష్యంతో ఎవరికీ తోచినంత వాళ్ళు 24 గంటలో 41000 రూపాయలు ఫోన్ పే ద్వారా ఆర్థిక సాయం అందించారు. ఇట్టి మొత్తాన్ని ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా బాధితుడి ఖాతాలో జమ చేశారు. యువత తలచుకుంటే ఏదైనా సాధించవచ్చు అని దమ్మపేట యువకులు మరోసారి రుజువు చేశారు.

**నెల రోజులు క్రితం వాట్సాప్ వేదికగా 1,40,000 సేకరణ...**

గత నెలలో మండలానికి చెందిన తాళ్ల దేవేందర్ అనే యువకుడు బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితి కోమాలో ఉండగా బ్రెయిన్ ఆపరేషన్ నిమ్మిత్తం ఐదు లక్షలు వరకు ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులకు వైద్యులు సూచించారు. నిరుపేద కుటుంబం కావడంతో ఈ క్రమంలో దమ్మపేట యువత మరో అడుగు ముందుకేసి వాట్సాప్ వేదికగా ఆర్థిక సహాయం కోరారు. వెంటనే స్పందించిన కొంతమంది యువకులు, పెద్దలు, రాజకీయ నాయకులు, మీడియా మిత్రులు, నిండు ప్రాణాన్ని కాపాడే దిశగా ఎవరికీ తోచినంత వారు ఫోన్ పే ద్వారా ఒక లక్ష 40 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఇట్టి మొత్తాన్ని నేరుగా బాధితుడి అకౌంట్ లో జామ చేశారు. ఇంతటి గొప్ప విజయాన్ని సాధించడమే కాకుండా మన ఐక్యతకు మన సేవా నిదర్శనం అని నిరూపించారు. ఆపదలో ఉన్న నీరుపేదలకు చేయూతనివ్వడానికి ఇంతటి గొప్ప కార్యక్రమానికి వాట్సాప్ వేదికగా శ్రీకారం చుట్టిన గ్రూప్ అడ్మిన్ పిట్టల నవీన్, లాయర్ గోళ్ళ భవాని కృష్ణ లను ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు అభినందిస్తున్నారు.

వేసవి సెలవులు పూర్తయ్యాయి.. మళ్లీ బడికి వేళవుతోంది.. ఓవైపు ప్రైవేటు పాఠశా లలు సకల సౌకర్యాలతో విద్యార్థుల తల్లిదండ్రులను రారమ్మని.. రారా రమ్మని.. స్వాగతం పలుకుతున్నాయి. మరోవైపుపలు సర్కారు బడులు ఇంకా సౌకర్యాల లేమితోనే విద్యార్థులను ఆహ్వానిస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాలతో బుధవారం నుంచి 2025-2026 విద్యా సంవత్సరం బడిగంటలు మోగనున్నాయి. విద్యార్థుల ఉరుకులు పరుగులు.. కేరింతలు.. మొదలవనున్నాయి..




# బడి గంటలు మోగే వేళ..

**నేటి నుంచి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం**

**కోదాడ, జూన్ 11 (నినాదం న్యూస్):**
ఇప్పటికే ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలు అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయగా.. సర్కారు బడులు మాత్రం అలం కరణలకు ఆదేశాల క్రమంలో నే ఉన్నాయి. మరోవైపు కార్పొరేట్ పాఠశాలలు లక్షల ఫీజులు వసూలు చేస్తున్నా.. దీనిపై విద్యా శాఖ మాత్రం కిమ్మనకుండా ఉందని తల్లిదండ్రులు వాపోతూ..తమ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

**సందడి షురూ...**గురువారం నుంచి నూతన విద్యా సంవత్సరం (2025-2026) ఆరంభం కానుంది. ప్రతి ఉదయం విద్యా ర్థులు ఓ పక్క, వారి తల్లిదండ్రులు మరో పక్క ఉరుకులు పెట్ట నున్నారు. అటెన్షన్.. సైలెన్స్ ప్లీజ్ అంటూ టీచర్ల పని ప్రారం భం కానుంది. ఇక విద్యార్థులకు స్వాగతం పలికేందుకు ఇటు సర్కారు.. అటు కార్పొరేట్ పాఠశాలలు ముస్తాబవుతున్నాయి. ఈ మేరకు ఇప్పటికే సర్కారు బడుల్లో తరగతి గదులను అందంగా అలంకరించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీచేయగా.. కార్పొరేట్ విద్యాసంస్థలు అలంకరణలు, అడ్మిషన్లు వంటి ప్రక్రి యను ఇప్పటికే పూర్తిచేశాయి. బడ్జెట్ పాఠశాలలు కొత్త విద్యా ర్థులను ఆకర్షించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. పదో తరగతిలో సాధించిన ఫలితాలతో ఆకర్షణీయ ప్రకటనలు, పాంప్లెట్లతో ప్రచారం ప్రారంభించాయి.

**కొరవడిన పర్యవేక్షణ...**
ఉమ్మడి నల్గొండ జిల్లాలో 3,210 పాఠ శాలలు ఉన్నాయి. ఇందులో ప్రాథమిక పాఠశాలలో 2, 314 ప్రాథమిక పాఠశాలలో279ఉన్నత పాఠశాలలు 617 ఉన్నాయి. వీటిలో సుమారు రెండు లక్షల 11 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.జిల్లాలలో సాధారణ మండల విద్యా ధికారులు లేక పాఠశాలలపై పర్యవేక్షణ జరిగింది. ఉపాధ్యా యులు విద్యా బోధన స్లిప్ టెస్టులు సిలబస్ రెగ్యులర్‌గా స్కూ లుకు వస్తున్నారాతదితర అంశాలను నిర్బంధించడంతో ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను తల్లిదండ్రులు పంపించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

**నోడల్ స్కూల్ విధానం అవసరం...** ఒకటి నుంచి 5వ తరగతి వరకు 18 సబ్జెక్టులు ఉంటాయి. ఒకరిద్దరు ఉపాధ్యాయులు బోధించడం కష్టతరం. గ్రామపంచా యతీని యూనిట్‌గా తీసుకొని పాఠశాలలను క్లబ్ చేసి విద్యా ర్థుల తరగతి గదికి ఉపాధ్యాయులు నియమించి నిత్య పర్య వేక్షణ చేసి నోడల్ విధానం అమలు చేస్తే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయి అని విద్యా మేధావులు చెప్తున్నారు. ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని ఆశిద్దాం.

## పాఠశాలల్లో తహసీల్దార్ ఆకస్మిక తనిఖీలు

**వెల్గటూర్,జూన్11(నినాదం న్యూస్):** మండలం లోని కుమ్మరి పల్లిలోని ఆదర్శ పాఠశా,కస్తూరిబా బాలికల పాఠశాలలు, కళాశాలల వసతి గృహాలను మండల తహసీల్దార్ ఆర్ శేఖర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని కుమ్మరిపలి మోడల్ స్కూల్, కస్తూ ర్బాగాంధీ, బాలికల పాఠశాలలను, వసతి గృహాలను సంద ర్శించారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల బస చేసే గదులు, మరుగుదొడ్లు తనిఖీ చేశారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను ఉపాధ్యాయులు, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆర్ శేఖర్ మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వసతి గృహాలను తనిఖీ చేస్తున్నామన్నారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలిస్తున్నామని, తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్,సీఆర్పీ వైద్యా వెంకటేష్, ఆయా వసతి గృహాల ప్రిన్సిపాల్,సిబ్బంది ఉన్నారు.

# మత్తు వివాదంలో సింగర్ మంగ్లీ

- సింగర్ మంగ్లీ బర్త్ డే వేడుకలో అనుమతి లేని మద్యం - రిసార్ట్ లో పెద్ద పెద్ద సౌండ్‌తో హంగామా పార్టీకి హాజరైన సెలబ్రిటీలు
- త్రిపుర రిసార్ట్ పై పోలీసుల దాడి పట్టుబడిన విదేశీ మద్యం గంజాయి - నలుగురిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు

**చేవెళ్ల జూన్ 11 (నినాదం న్యూస్):**
రెండు తెలుగు రాష్ట్రాలలో చాలా పాపులర్ అయినా ప్రముఖ ఫోక్ సింగర్ సత్యవతి అలియాస్ మంగ్లీ పుట్టినరోజు సందర్భంగా తన పుట్టినరోజు వేడుకలను చేవెళ్ల మండలంలోని ఈర్లపల్లి రెవిన్యూ పరిధిలో ఉన్న త్రిపుర రిసార్ట్‌లో పార్టీ ఏర్పాటు చేసింది. తన స్నేహితులకు ఘనంగా పార్టీ ఇచ్చింది. పార్టీలో పెద్ద పెద్ద సౌండ్‌తో హంగామా చెసిన మంగ్లీ, స్నేహితులు ఈ పుట్టినరోజు వేడుకలకు మంగ్లీ కుటుంబ సభ్యులు, సినీ ప్రముఖులు, దాదాపు 50మంది పార్టీలో పాల్గొన్నారు. పార్టీలో జోరుగా గంజాయి, విదేశీ మద్యం ఇరులై పరింది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మంగళవారం అర్ధరాత్రి 12 గంటలకు రాజేంద్ర నగర్ ఎస్ఓటి పోలీసులు, చేవెళ్ల స్థానిక పోలీసులతో కలిసి త్రిపుర రిసార్ట్ పై రైడ్ నిర్వహించగా రిసార్ట్ మేనేజర్ శివరామకృష్ణ మంగ్లీ బర్త్డే వేడుకలు జరుగుతున్నాయి అని చెప్పాడు.రైడ్ భాగంగా ముందుకు వెళ్తున్న పోలీసులకు భారీగా విదేశీ మద్యం, గంజాయి సేవిస్తున్నట్లు గుర్తించారు.పార్టీ లో పాల్గొన్న వారిలో 48 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించగా ఒకరికి పాజిటివ్ వచ్చింది. దింతో పోలీసులు అనుమతి లేనిది డిజె, విదేశీ మద్యం పార్టీ లో ఏర్పాటు చేసినందుకు రిసార్ట్ మేనేజర్ శివరామకృష్ణ, పార్టీ ఏర్పాటు చెసిన సింగర్ మంగ్లీ, డిజే ఆపరేటర్ మేఘనాథ్,గంజాయి సేవించినా దామోదర్ రెడ్డిలపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వారికి నోటీసులు అందజేసి పాటిజీవ్ వచ్చిన దామోదర్ రెడ్డిపై విచారణ కొనసాగిస్తున్నా మున్నారు. రైడ్ చేస్తున్నా క్రంలో మంగ్లీ విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారి వీడియో తీస్తున్నప్పుడు వీడియో తీయకండి అంటూ వేలు చూపిస్తూ వర్నింగ్ ఇస్తుంది. పోలీసులు మంగ్లీ పై సీరియస్ అయ్యారు. ఈ పార్టీలో ఎమ్మెల్సీ కవిత సన్నిహితుడు, మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ రాజీవ్ సాగర్ పాల్గొన్నట్లు సమాచారం.



**మంగ్లీ బర్త్ డే వేడుకల నలుగురుపై ఎఫ్ఐఆర్ నమోదు... రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్**

చేవెళ్లలోని త్రిపుర రిసార్ట్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా డీజే ,లిక్కర్ ఏర్పాటు చేశారు.రిసార్ట్ మేనేజర్ శివరామకృష్ణ, డీజే ఆపరేటర్ మేఘనాథ్, మంగ్లీ తో పాటు దామోదర్ రెడ్డిపై కేసులు నమోదు.డ్రగ్స్ సేవించిన దామోదర్ రెడ్డికి టెస్టులు నిర్వహించి విచారిస్తున్నాము అన్నారు.

మొత్తం పార్టీలో 25 మంది పాల్గొన్నారు. వారిలో వృద్ధులు మినహాయిస్తే మిగతావారందరికి టెస్టులు నిర్వహించమున్నారు. అర్ధరాత్రి 12 తర్వాత ఎస్వోటీ, లోకల్ పోలీసులు కలిసి రైడ్ చేశామున్నారు. సౌండ్ పొల్యూషన్, లిక్కర్ లైసెన్స్ లేనందున నలుగురిపై కేసులు నమోదు చేశామున్నారు.

# బడి గంటలు మోగే వేళ.. సమస్యల గుదిబండ!



సంపాదకీయం

నేటినుంచి బడగంటలు మోగనున్నాయి. పాతవాసనలే ఇంకా గుప్పుమంటున్నాయి. అనేక సమస్యలు ఉన్నా కనీస సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. కిలో రూపాయి బియ్యం, పెన్షన్ల పంపిణీల మీదున్న శ్రద్ధ.. పాఠశాలలను బాగుచేసే విషయంలో మాత్రం కానరావడం లేదు. ఈ క్రమంలో గతేడాదికి నేటికి ఏమైనా మార్పులు గోచరించాయా లేదా అన్నది స్కూళ్లకు వెళ్లే టీచర్లను, పిల్లలను అడిగితేనే తెలుస్తుంది. అయితే పాలకుల ప్రకటనల్లో ఉన్న శ్రద్ధ కార్యాచరణలో మాత్రం లేదనే చెప్పాలి. ప్రభుత్వ బడులు బాగా పడ్డాయంటే ప్రైవేట్ స్కూళ్లకు గిరాకీ తగ్గాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు ఉత్సాహంగా పంపుతున్నారా లేదా అన్నది చూడాలి. దేశ భవిష్యత్ అంతా స్కూళ్లలోనే ఉంది. అవి బాగుపడితేనే దేశం బాగుపడుతుందన్న విషయంలో పాలకులకు పట్టడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో ఏర్పడ్డ ప్రభుత్వాలు ఏడాది పూర్తి చేసుకున్నాయి. ఈ యేడాదిలో తము ఏమైనా మార్పు చేసామా లేదా అన్నది వారే చెప్పాలి. వేసవి సెలవులు తరవాత గురువారం పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో స్కూళ్లపై శ్రద్ధ పెడతారా అని తల్లిదండ్రులు ఆశగా చూస్తున్నారు. 12 నుంచి స్కూళ్లు ప్రారంభం కాబోతున్నాయి. ప్రైవేట్ స్కూళ్లను పలుచోట్ల ఇప్పటికే ప్రారంభించారు. ఫీజులను ముందే వసూలు చేసుకుంటున్నారు. కొన్ని స్కూళ్లు ఫీజులను వసూలు చేశాక మెల్లగా నెలాఖరు వరకు ఆన్‌లైన్ క్లాసులంటూ విద్యార్థుల తల్లిదండ్రుకు చెప్పారు. బడిబాట పేరుతో ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్ స్కూళ్లపై నియంత్రణ కోల్పోయాయి. బడిబాటను మొక్కుబడిగా గాకుండా పక్కాగా నిర్వహించి, పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించేలా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలి. ప్రైవేట్ యాజమాన్యాలు ఇచ్చే ఆమ్యామ్యాలే వారికి ముఖ్యం కనుక అధికారులు కార్పోరేట్లపై ఈగ వాలకుండా చూసుకుంటున్నారు. నిజానికి వారు చట్టం పరిధిలో ఉన్నారా అన్న అనుమానాలు కూడా కలగమానదు. ఇక సర్కార్ బళ్లల్లో ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు ఏటా ఉండనే ఉంటున్నాయి. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం ప్రభుత్వాలు నడుంబిగించాలి. కేంద్రం కూడా విద్యారంగానికి ఉదారంగా కేటాయింపులు పెంచాలి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం తోనే కార్పోరేట్ స్కూల్లకు కళ్లెం వేయగలం. తామంతా సర్కార్ బడుల్లోనే చదివామని, స్కూళ్లను ఆధునీ కరిస్తామని, డిఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన కొంత ఊరటనిచ్చేదిగా ఉన్నా, ఆచరణలో మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో కూడా విద్యాశాఖ మంత్రి లోకేశ్ కూడా పాఠశాలల బలోపేతానికి అనేక హామీలు ఇచ్చారు. తెలంగాణలో పాఠశాలల ఆధునీకరణకు 2వేల కోట్లు కేటాయిస్తామని సిఎం అన్నారు. గతంలో ఎపిలో ఆంగ్ల మాధ్యమం పేరుతో, నాడునేడుతో జగన్ హడావిడి చేసినా.. క్షేత్రస్థాయి లో పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాలేదు. ఈ క్రమంలో దశలవారీగా స్కూళ్లను ఆధునీకరించాలి. మౌళిక వసతులు కల్పించాలి. విద్యపై పెట్టుబడి దేశ సంపద అన్న సిఎం రేవంత్ మాటను నిలబెట్టుకుని చిత్తశుద్ధితో పని చేయాలి. పాఠశాల విద్యను ఎంతగా బలోపేతం చేస్తే సమాజం అంతగా బలోపేతం అవుతుంది. మంచి సమాజాం ఏర్పడడానికి పునాది పడుతుంది. విద్యకు ఎన్నివేల కోట్లు ఖర్చు చేసినా.. అది భవిష్యత్ పెట్టుబడిగానే చూడాలి. అనవసర పథకాలకు దుబారా చేసేకన్నా విద్య,వైద్యంపై శ్రద్ధ పెట్టి నిధులు కేటయిస్తే మంచిది. ఇలా చేయడం కోసం ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కృషి చేయాలి. ఆరోగ్యశ్రీ పేరుతో కార్పోరేట్ స్కూళ్లకు వందలకోట్లు తగలెయ్యడం మానకుకో వచ్చు ప్రాథమికి ఆరోగ్య కేంద్రాలను, స్కూళ్లను బలోపేతం చేసేందుకు అడుగులు వేస్తేనే మంచిది. దీంతో కార్పోరేట్ స్కూళ్ల దోపిడీ నుంచి తల్లిదండ్రులు బయటపడగలరు. కార్పోరేట్ స్కూళు ముక్కుపిండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా నియంత్రణ లేకుండా పోయింది. ఏ అధికారి కూడా వారివైపు కన్నెత్తి చూడడం లేదు. లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తున్నా.. అడపాదడపా తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వాలు కిమ్మనకుండా ఉన్నాయి. కెజి టూ పిజి ఉచిత విద్యను అందించడానికి ప్రయత్నాలు సాగాలి. అలాగే పుస్తకాల ముద్రణ ఇంకా కొలిక్కి రాలేదు. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. తెలంగాణలో గత కెసిఆర్ ప్రభుత్వ నిర్వాకం వల్ల వేలాది స్కూళ్లుమూత పడ్డాయి. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతికశాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. కొన్నివేల స్కూళ్లు5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగానే చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవు తోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట లేకుండా చేయాలి. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణ లోకి తీసుకోవాలి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. మాతృభాషలో బోధనచేస్తూనే ఇంగ్లీష్, హిందీ భాషలు నేర్పితే సరిపోతుంది. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా.. దేశంలో జాతీయో ద్యమంగా సాగాలి. అలాగే ప్రైవేట్ స్కూళ్లపై అజమాయిషీ చేయాలి. డబ్బులు గుంజే విధానాన్ని అరికట్టాలి. వారు చట్టానికి లోబడి ఉండేలా చూడాలి. అంతేగాని వారిని పట్టించుకో కుండా.. వసూళ్లు చేసుకునేలా ప్రోత్సహించడం అరాచకం తప్ప మరోటికాదు. ఫీజుల నియంత్రణపై వేసిన కమిటీలు ఇచ్చిన సూచనలు బుట్టదాఖలు చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. సర్కార్ బడులను నిజగానే బలోపేతం చేసి, బోధానా సిబ్బందిని నియమించి, మౌళిక వసతులు కల్పిస్తే ప్రజలు తప్పకుండా సర్కార్ బడులనే ఆశ్రయిస్తారు. విద్యారంగానికి పూర్వ వైభవం కూడా వస్తుంది.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల మోత

### ఆందోళనలో తల్లిదండ్రులు

**నిజామాబాద్, జూన్ 11 (నినాదం):** జూన్ అంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ నెలలోనే విద్యాసంస్థలు ప్రారంభమవుతాయి. ఈ నెల 12 నుంచి కొత్తవిద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో పిల్లల చదువుకు పెట్టే ఖర్చులపై తల్లిదండ్రులు బేరీజు వేసుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పటికే ఫీజుల వసూల్లు, పుస్తకాల కొనుగోళ్లు పూర్తయ్యాయి. డ్రెస్సులు, షూస్ వంటి కొనుగోళ్లు కూడా ముందే కానిచ్చేశారు. ప్రైవేట్ స్కూళ్లకు పిల్లలను పంపే తల్లిదండ్రులు ఇప్పటికే పిల్లలకు బడ్జెట్ కేటాయించుకోవాల్సి వచ్చింది. కొత్తగా అడ్మిషన్ తీసుకునే వారు ప్రైవేటు విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అడ్మిషన్, డొనేషన్ ఫీజులు చూసి జంకుతున్నారు. ఇదివరకే చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం తదితర వస్తువుల కొనుగోలుతో తల్లిదండ్రులకు జేబులకు చిల్లుపడనుంది. దీంతో 'వామ్మో జూన్' అంటూ తలపట్టు కుంటున్నారు. ఒక వైపు తమ పిల్లలను ఏ పాఠశాలలో చేర్పించాలి, ఏయే స్కూల్‌లో ఏ స్థాయి ఫలితాలు వచ్చాయి, తదితర అంశాలపై తల్లిదండ్రులు విశ్లేషించుకోవడం కూడా పూర్తయ్యింది. జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఫీజులు చుక్కలనంటుతున్నాయి. బుక్స్, యూనిఫాం, పెన్నులు, పెన్సిల్ ఇతరాత్ర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. పేద, మధ్య తరగతి కుటంబీకుల జేబులకు చిల్లుపడే మాసం వచ్చేసింది. జిల్లావ్యాప్తంగా సుమారు 600 పైగా ప్రైవేట్ పాఠశాలల్లో వాటి విద్యాప్రమాణాలు, ఇతర అంశాలతో కూడిన స్థాయిని బట్టి ఏడాదికి రూ.10 వేల నుంచి మొదలు కొని రూ.లక్షకు పైగా ఫీజులున్నాయి. అందులోనూ ఐఐటీ, ట్యూషన్, సాంస్కృతిక, కరాటే తదితర అంశాలు నేర్పించేందుకు అదనంగా రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు ప్రైవేట్ స్కూళ్లు వసూలు చేస్తున్నాయి. వీటిలో కొన్ని తోకల పేరుతో 1వ తరగతికే రూ.లక్షల్లో వసూలు చేయడం విశేషం. కొన్ని పాఠశాలలైతే నిబంధనలకు విరుద్ధంగా అధికఫీజులు వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. అప్పు చేసైనా ప్రైవేట్ స్కూల్ అనేది వేళ్లూనుకోవడంతో దిగువ, మధ్య తరగతి జనం కూడబెట్టుకున్న దానికి మరికొంత అప్పు చేసి పిల్లలను కార్పోరేట్ స్కూళ్లలో చేర్పిస్తున్నారు. మరోవైపు వానాకాలం సీజన్ మొదలవ్వడంతో రైతులు పెట్టుబడుల కోసం తిప్పలు పడుతున్నారు. విత్తనాలు, ఇతర ఖర్చులకు డబ్బుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూనే బ్యాంకర్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. దీంతో ఈనెల ఎలా గట్టెక్కుతుందా అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ యాసంగి పంటలు పండినా ధాన్యం డబ్బు చేతికి రాని దైన్యస్థితిలో రైతులు ఉన్నారు. వ్యవసాయ పనులూ అంతంతే. ఇతరత్రా కూలీ పనులు దొరక్క గ్రామీణుల్లు ఉపాధి పనులకు వెళ్లినాకొద్ది రోజులుగా డబ్బులు అందక వారి పరిస్థితి గందరగోళంగా ఉంది. మండుతున్న ఎండల్లో ఉపాధి పనులకు వెళ్తే రూ.200 నుంచి రూ.250వరకు దక్కడం లేదు. ఈ పరిస్థితుల్లో ఖరీఫ్‌నకు సంబంధించి ఎరువులు, విత్తనాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుల్లో సరిపడా రుణాలు లభించక అప్పుచేయక తప్పని పరిస్థితి నెలకొంది. పిల్లల చదువు, వ్యవసాయ ఖర్చులు అంచనా వేయలేని స్థితి ఏర్పడడంతో పేద, మధ్య తరగతి ప్రజల్లో ఆందోళన నెలకొంది.

# తగ్గుతున్న గ్రంథాలయాల ప్రాధాన్యత

**అందుబాటులో కానరాని పుస్తకాలు**

**ఇంటర్నెట్ సౌకర్యం పెంచాల్సిందే**



**విజయవాడ, జూన్ 11 (నినాదం) :** రానురాను గ్రంథాలయాల ప్రాధాన్యం తగ్గుతోంది. ఇంటర్‌నెట్ అందుబాటులోకి వచ్చాక గ్రామాల్లో వీటిపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో కూడా అంతా సెల్‌ఫోన్‌పైనే ఆధారపడుతున్నారు. గూగుల్ ఓపెన్‌చేసి చూస్తున్నారు. దీంతో గ్రంథాలయాలను పట్టించుకునే వారు కరువయ్యారు. పుస్తకాల పఠనంపై ఆసక్తి తగ్గడంతో ఊరూరా గ్రంథాలయాలు నెలకొల్పాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. పోటీ పరీక్షలకు ఎల్లవేళలా పుస్తకాలు అందుబాటులో ఉంచాలి. అయితే గ్రంథాలయాలను పటిష్టం చేసుకుంటూ, ఇంటర్‌నెట్‌ను కూడా అందుబాటులోకి చేసుకునే విధంగా చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. గ్రంథాల పఠనంతోనే మేధస్సు పెరుగుతందని అంటున్నారు. విదేశాల్లో గ్రంథాలయాలకు ప్రాధాన్యం ఇస్తారు. అన్నిరకాలుగా వాటిని తీర్చి దిద్దుతారు. పిల్లలకు కనీసం చదవడం, రాయడం వంటి విష యాలపై అవగాహన కల్పించాలని ఎస్.సి.ఇ.ఆర్.టి ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇటువంటి కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలి. అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా చిన్న, చిన్న పుస్తక మహోత్సవాలను నిర్వహించి స్థానిక రచయితలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సాహిత్యాన్ని పరిపుష్టం చేయవచ్చు.అంతెందుకు స్కూళ్లలో కూడా గ్రంథాలయాలు అతంతగానే ఉంటున్నారు. పాఠ్య పుస్తకాలు తప్ప ఇతర గ్రంథాలు అందుబాటులో ఉండడంలేదు. రెఫరెన్స్ పుస్తకాలు కూడా దొరకడం లేదు. డబ్బుండి కొనుక్కునే వారికి తప్ప పుస్తకాలు లేక లైబ్రరీలు నిరసించి పోతున్నాయి. అంతకుమించి నేటి విద్యార్థుల్లో పఠనాసక్తి తగ్గుతోంది. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వ కళాశాలలు తగ్గడం, సామాజిక శాస్త్రాలు చదివిన వారికి తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల ఆయా శాస్త్రాల అధ్యయనంపై నేటి యువత మొగ్గుచూపటం లేదు. తద్వారా సమాజంతో బంధానికి దూరమవుతున్నారు. పాఠశాలల్లో ఒకప్పుడు లైబ్రేరియన్లు వుండే వారు. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ కావడం లేదు. ఫలితంగా విద్యాలయాల్లో విద్యార్థులకు పాఠశాలల్లో లభిస్తున్న పుస్తకాలపై అవగాహనకలగడం లేదు. ఇటువంటి పరిస్థితులలో సాహితీవేత్తలు, భాషాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు గ్రంథాలయ ఉద్యమాలు వంటివి మరోసారి ప్రారంభించాల్సిన అవసరం వుంది. ఈరోజుల్లో పుస్తక ప్రచురణ కష్టసాధ్యంగా మారింది. పాలకుల నుండి కూడా పెద్దగా ప్రోత్సాహం లభించడంలేదు. కేవలం పోటీపరీక్షల కోసం ముద్రించే పుస్తకాలకు మాత్రమే డిమాండ్ ఉంటోంది. యువతలో ఎక్కువ మంది సినీ సాహిత్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'యునెస్కో' అంచనా ప్రకారం ప్రతి ఐదు వేల మందికి ఒక గ్రంథాలయం ఉండాలి. మన దేశంలో కేవలం 75 వేల గ్రంథాలయాలు ఉన్నాయనేది ఒక అనధికార అంచనా. గ్రంథాలయాల్లో పోస్టుల భర్తీ కూడా సక్రమంగా జరగడం లేదు. చాలా గ్రంథా లయాలను ఆధునీకరించడం లేదు. లైబ్రరీలలో పాత పుస్తకాలే దర్శనమిస్తున్నాయి. గ్రంథాలయ వారోత్సవాలని కూడా మొక్కుబడిగానే నిర్వహిస్తు న్నారు. ఆ రోజుల్లోనే అయ్యంకి రమణయ్య గ్రంథాలయాల అభివృద్ధికి పది ఎకరాల స్థలాన్ని దానం చేసి' గ్రంథాలయ ఉద్యమ పిత'గా పేరు పొందారు. గ్రంథాలయోద్యమం ఎపిలో బాగానే జరిగింది. అనేక ఉద్యమాలకు ఇక్కడ పునాది పడింది.

# బడి బాటకు వేళాయే...



రాష్ట్ర వ్యాప్తంగా పల్లె,పట్నం తేడా లేకుండా జోరుగా బడి బాట.బస్తీ బాట సాగుతోంది తెలంగాణ రాష్ట్రంలోమన ఊరు-మన బడికి ఆదరణ పెరిగింది. ఆంగ్లమాధ్యమ బోధనపై విద్యార్థులు,తల్లి దండ్రులు ఆసక్తి కనబుస్తున్నారు. సర్కారు బడుల రూపురేఖలు మారనున్నాయి. ఈ సారి భారీగా ఎన్‌రోల్‌మెంట్ పెరగనుంది.సర్కారు బడుల్లో పిల్లల నమోదు సంఖ్య పెంచడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం సత్ఫలితాలనిస్తోంది. ముఖ్యంగా 'మన ఊరు-మన బడి' కార్యక్రమం ద్వారా కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే కార్యక్రమానికి సర్కారు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. మరో వైపు నూతన విద్యాసంవత్సరం జూన్ 12 నుండి ప్రారంభమవుతుండటంతో పాఠశాలల్లో కొత్తగా విద్యార్థుల ప్రవేశాలు పెంచడంపై విద్యాశాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. అందులో భాగంగా ఈ నెల 6నుంచి ప్రొఫెసర్ జయశంకర్ పేరిట బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. ఈ నెల 19 వరకు కొనసాగనున్నది. ఆ తర్వాత 12 నుంచి 17 వరకు రోజు వారీగా పాఠశాల స్థాయిలో వివిధ కార్యక్రమాలను చేపట్టనున్నారు.ప్రతీ రోజు బడి బాట లో నూతన ప్రవేశాలు భారీగా జరుగుతూ వున్నాయి. అనేక జిల్లాలలో. చాల మంది పిల్లలు సర్కారు బడుల్లో చేరేందుకు పేర్లు నమోదు చేసుకున్నారు.. అయితే ఇందులో ప్రైవేటు పాఠశాలల నుంచి సర్కారు బడుల్లో చేరే వారి పిల్లల సంఖ్య ఎక్కువగా ఉండటం విశేషం.ఎండను లెక్క చేయకుండా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయబృందాలు,విడిగా ప్రతీ విద్యార్థి,వారి తల్లి దండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రచారం చేస్తున్నారు .అంగన్‌వాడీ కేంద్రాల నుంచి కూడా పిల్లలు భారీగానే చేరుతున్నారు. బడి బాట కార్యక్రమం అమలులో భాగంగా తొలి రోజు పాఠశాల పరిధిలోని ఆవాస ప్రాంతాల్లో పిల్లల వివరాలను ఆయా పాఠశాలల టీచర్లు ఇంటింటికి తిరిగి నమోదు చేశారు. ప్రధానంగా బడిబాట ప్రాధాన్యంపై ర్యాలీలు, కరపత్రాల పంపిణీ, తల్లిదండ్రులతో సమావేశం, మన ఊరు-మన బడి పథకం ద్వారా సమకూరే మౌలిక సదుపాయాలు, ఆంగ్ల మాధ్యమం గురించి వివరిస్తున్నారు. సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచే దిశగా బడిబాట కార్యాచరణ అమలు చేస్తున్నారు. సర్కారు బడుల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఏటా బడిబాట కార్యక్రమాన్ని జూన్‌లో నిర్వహిస్తుంటారు. బడిబాట కార్యక్రమం ద్వారా బడుల్లో ఎన్‌రోల్‌మెంట్ పెరగడంపై దృష్టి సారించింది. గత విద్యాసంవత్సరం నుంచి 'మన ఊరు-మన బడి' కార్యక్రమాన్ని అమల చేస్తుండటంతో పాఠశాలలకు మహర్దశ పట్టింది..అన్ని జిల్లాలలో తొలి విడతగా గుర్తించ బడిన సర్కారు పాఠశాలలను 'మన ఊరు-మన బడి' కింద ఎంపిక చేశారు. ఇప్పటికే ఆయా పాఠశాలల్లో అభివృద్ధి పనులు కూడా దాదాపు పూర్తి అయినాయి. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతులు పెరిగాయి తాంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరిగింది. ఆంగ్ల మాధ్యమం లో పిల్లలు ఇబ్బందులు పడతారనే ఉద్దేశంతో పాఠ్యపుస్తకాల్లో కూడా ఓ వైపు తెలుగు, మరోవైపు ఆంగ్లంలో పాఠ్యపుస్తకాలను ముద్రించి పంపిణీ చేయనున్నారు. పిల్లల విద్యాభ్యున్నతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించి వారిని చేర్పించేలా కార్యాచరణ సిద్ధం చేశారు. అన్ని జిల్లాల్లో లో బడిబాట కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ సారి ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ పెంపుపై ప్రత్యేక దృష్టి సారించారు. బడిబాటలో భాగంగా ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి బడీడు పిల్లలను బడిలో చేర్చుకుంటు న్నారు.. మన ఊరు - మన బడి కార్యక్రమంలో మొదటి విడత నిధులు విడుదల అయ్యాయని, వాటితో నీటి వసతి, విద్యుదీకరణ, శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టారు.ప్రతీ రోజు ఆయా పాటశాలలో విధులు నిర్వహిస్తూ వున్న ఉపాధ్యాయులు ఉదయం 7 నుండి 11 గంటల వరకు గ్రామాలలో తిరుగుతూ ఎండ వేడమి నీ సైతం లెక్క చేయకుండా బడి బాట కార్యక్రమం లో పాల్గొంటూ ప్రభుత్వ పాఠశాలల్లో వున్న సౌకర్యాలు తల్లి దండ్రుల కి చెపుతూ వున్నారు.ఇంటి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ వున్నారు. జిల్లా అధికారులు కూడా ఎప్పటి కప్పుడు బడి బాట కార్యక్రమం మీద సమీక్ష సమావేశం నిర్వహించి సలహాలు సూచనలు ఇస్తూ వున్నారు బడి బాట కార్యక్రమం విజయవంతం లో ప్రజా ప్రతినిధులు,స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీలు,యువత,పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, మహిళా సంఘాలు, అగన్వాఢీ టీచర్లు భాగస్వామయం అవుతూ వున్నారు. సర్కారు బడి..కొలువులకు నిధి. ప్రభుత్వ బడుల రక్షణ మనందరి కర్తవ్యం. ఈ బడి బాటలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం అవుదాం. జూన్ 12 నుండి పాఠశాలలు ప్రారంభం అవుతాయి ఉపాధ్యాయులు కూడా బడికి వెళ్ళేందుకు సిద్ధం అవుతున్నారు.

**- కామిడి సతీష్‌రెడ్డి, ములుగుపల్లి ఉన్నత పాఠశాల, జయశంకర్ భూపాలపల్లి జిల్లా. తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, 9848445134**


## నేర్పరితనం ఉంటేనే రాణింపు !

**తిరుమల, జూన్ 11 (నినాదం) :** జీవితంలో నేర్పరితనం అవసరం. నేర్పు లేకుంటే మనుగడ సాగించడం కష్టం. ఔషధ సేవనంతో రోగవిముక్తి పొంద వచ్చు. కాని, శత్రు విముక్తికి ఎలాంటి ఉపాయమూ లేదు.'అపకారికి ఉపకారము నెపమెన్నక సేయువాడు నేర్పరి' అన్నాడు సుమతీ శతకకారుడు. అంతటితో శత్రుత్వ నశిస్తుందనలేదు. నేర్పుగా ఎలా జీవించాలో చెప్పాడంతే. నేర్పు అంటే దుష్పరిణామాల నుంచి ఉపాయంగా తప్పించుకోవడం. పాము పడగవిప్పి కాటు వెయ్యాలని మీదకు దూకుతుంటే పాములు పట్టేవాడు ఎలా తప్పించుకుంటాడు? చివరకు పాము తలను దొరకబుచ్చుకుంటాడు... అదీ నేర్పు అంటే ఇలాంటి నేర్పు పొందాల్సిన అవసరం కల్పించే వాడే శత్రువు. మనకు కలిసివచ్చే కాలంలో సిరిసంపదలు, పేరు ప్రఖ్యాతులు వస్తే అకారణ శత్రువులు ఏర్పడతారు. డబ్బుతో పాటే మనలను వ్యతిరేకించే వారు పెరుగుతారు. అసూయాపరులు మనవైపే చూస్తుంటారు. వీరు ఎంత లౌక్యులంటే వారి చూపుల్లో గాని, ప్రవర్తనలోగానీ ఎక్కడా వారి క్షుద్రభావాలు వెల్లడి కావు. పంచదార పలుకులతో మనల్ని ప్రలోభ పెడతారు. పైకి మిత్రులు, ఆత్మీయులు. లోపల అసూయ లావా కుతకుతలాడుతున్న అగ్నిపర్వతాలు. అవకాశం లభిస్తే మొదటి అపకారం వీళ్లే చేస్తారు. చాటున మన గురించి తీవ్రమైన దుష్ప్రచారం చేస్తారు. మనల్ని ఏకాకుల్ని చేయడానికి మిత్ర, బంధువర్గాల్లో మనకున్న మంచి పేరు చెడగొట్టడానికి శతథా యత్నిస్తారు. సోమరిపోతు, నిద్రాప్రియుడు కూడా ఇంట్లోకి పాము ప్రవేశించిందనగానే అప్రమత్తమై వేయికళ్లతో పాము జాడల కోసం వెతుకుతాడు. కనిపించగానే వెర్రి ఆవేశంతో కర్రదెబ్బలు కొడతాడు. ఇక్కడ పామే శత్రువు. దాన్ని చంపకపోతే అది మనల్ని చంపేస్తుంది. అలాగని దానికి నేర్పరితనం కూడా అవసరమే. ఇది ఒంటబట్టిన వారు జీవితంలో నెగ్గుకు రాగలరు.

# "విశ్వ మానవుడు సి.నా.రె"

**జూన్ 12.. జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సినారె వర్ధంతి**

**సి.నా.రె అనే మూడక్షరాలు తెలుగు, ఉర్దూ, సంస్కృతం మూడు భాషల సంగమం. సాహిత్య లోకం, సినీ లోకం, అధ్యాపక లోకం అనే మూడు లోకాల మిశ్రమం.**



డా. సి. నారాయణరెడ్డి అవిభక్త కరీంనగర్ జిల్లా, వేములవాడ మండలం, హనుమాజిపేట గ్రామంలో కర్షక కుటుంబంలో (గురుపూర్ణిమ)నాడు 29.7.1931 నాడు జన్మించారు. తల్లి బుచ్చమ్మ, తండ్రి మల్లారెడ్డి. నారాయణరెడ్డి ఇంటిపేరు సింగిరెడ్డి. దేవుని మొక్కు వల్ల కొడుకు పుట్టాడని, సత్యనారాయణరెడ్డి అని పేరు పెట్టుకున్నారు. అయితే సిరిసిల్ల మాధ్యమిక పాఠశాలలో కొడుకును చేర్పించే సమయాన 'సి.నారాయణరెడ్డి' అని నమోదు చేయించడం చేత, అదే పేరు స్థిరపడింది. హనుమాజి పేటలో ఆనాడు ప్రభుత్వ పాఠశాల లేనందువల్ల, వ్యక్తిగతంగా ఒక ఉపాధ్యాయుడు నడిపిన వీధి బడిలో ఆయన చదువుకు శ్రీకారం చుట్టి, ప్రాథమిక పాఠశాల విద్యను పూర్తి చేశారు. తరువాత సిరిసిల్లలో ఉర్దూ మాధ్యమంలో తెలుగును ఒక ఐచ్ఛిక విషయంగా గ్రహించి, మాధ్యమిక స్థాయి విద్యను అభ్యసించారు. 1948లో కరీంనగర్ లోని ప్రభుత్వోన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాల విద్యను పూర్తిచేశారు. సినారెలో సహజంగా సృజనాత్మకశక్తి, లయాత్మకత, చిన్ననాటి నుండే ఉన్నాయి. చిన్నప్పటినుండి మట్టిలో పుట్టిన జానపదగీతాలను ఆలపించే వారు. హరికథలు, బుర్రకథలంటే చెవి కోసుకునే వారు. హరికథా కథనాన్ని ఆశువుగా, సంగీతాత్మకంగా అనుకరించే వారు. వేములవాడ వాస్తవ్యులు చౌటి నరసయ్య హరికథా గానం ఆ యనకు ఛందస్సు పట్ల మక్కువ, అభి రుచి కలగడానికి ప్రేరకమైంది. ఆరే డు తరగతుల నుండే కవితలు వ్రా యడం మొదలు పెట్టారు. ఛందస్సం టే తెలియని దశ అది. ఏడవ తరగ తిలో సీస పద్యమని తెలియని దశలో "ఒకనాడు ఒక నక్క ఒక అడవిలో పొట్ట కోసర మెటో పోవుచుండె' అనే పంక్తితో ప్రారంభించి పద్యం వ్రాస్తే అది సీసపద్యమని తెలిసి ఛందస్సుకు సంబంధిం చిన కొన్ని మెలకువలను తెలిపారు దూపాటి వేం కట రమణాచార్యులు. తొమ్మిదవ తరగతి చదువుతున్నప్పుడు వ్రాసిన" మారుటెన్నడో విషంపు గుండెలే జగాన మారుటెన్నడో" అనేది సినారె తొలి గేయం. పదవ తరగతిలో ఉన్నప్పుడు "వెన్న వంటి మనసున్నవానికి, అన్నమేమొ కరువాయె ఉన్నవాని కింతన్న వీడుదామన్న గుండె లేదాయె" వంటి పాటలు రాశారు. కరీంనగర్ విద్యార్థి మహా సభలో విజయంబు సాధించి నావా విద్యార్థి, నీ వీర భావాలు నింగి వ్యాపించగాబీ నీ వైరి చిత్తాల నేల కంపించగా" వంటి గేయాలు రచించి పాడా రు. ఉన్నత పాఠశాల విద్యాభ్యాస కాలంలోనే, నైజాం రాష్ట్రానికి స్వాతంత్ర్యం రావాలని జరిపిన విద్యార్థుల సత్యాగ్రహంలో పాల్గొన్నారు. హైదరాబాదు ఛాదర్ఘాట్ కళాశాలలో ఉర్దూ మాధ్యమంలో ఇంటర్ మీడియట్ (1948-49) ముగించారు. ఇంట ర్ చదువుతున్న సమయంలో జు వ్వాడి గౌతమరావు సంపాదకత్వం లో వెలువడే 'జనశక్తి' పత్రికలో ఆ యన కవిత తొలిసారిగా ప్రచురి తమైంది. ప్రహ్లాద చరిత్ర, సీతాప హరణం అనే పద్య నాటికలను వ్రాశారు. 'భలే శిష్యులు' వంటి సాంఘిక నాటికలను రచించారు, ప్రదర్శించి, నటులుగా తాము పాత్రధారణ చే శారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఉర్దూ మాధ్యమం లోనే 'బి.ఏ.' (1952) చదివారు. బి.ఏ. ద్వితీయ సంవత్సరంలో ఉన్నప్పుడు, ఉస్మా నియా విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాల విద్యార్థు ల సాహితీ సంచిక - 'శోభ'కు సంపాదకత్వం ని ర్వహించారు. 1954లో ఎం.ఏ. పట్టా పొందారు. ఎం.ఏ. విద్యార్థిగా 'సినీకవి' అనే నాటికను వ్రాసి, 'మకరంద మూర్తి' అనే పాత్రను ధరించి, దర్శకత్వం వహించి, ఉత్తమ బహుమతిని అందుకున్నారు. 'ఆచార్య కె.గోపాలకృష్ణారావు, ఆచార్య పల్లా దుర్గయ్య, ఆచార్య దివాకర్ల వేంకటావధాని తదితరులు ఆయన గురువులు. ఎం.ఏ. పూర్తి చేసి, 1954-55లో కొంతకాలం, సికింద్రాబాద్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పార్ట్‌టైం లెక్చరరుగా పనిచేసి, అదే కాలేజీలో 1955లో ఆంధ్రోపన్యాసకులుగా ఉద్యోగం ఆరంభించారు. 1958-59లో నిజాం కళాశాలలో ఉపన్యాసకులుగా పని చేస్తునే 1957 నుండి 1962 వరకు, దేవులపల్లి కృష్ణశాస్త్రి సూచనను అనుసరించి, ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం పర్యవేక్షణలో 'ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు, ప్రయోగములు' అనే విషయంపై పరిశోధన సాగించి, 1962లో పిహెచ్.డి. పట్టాను పొందారు. 1963లో ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో 'రీడర్' అయ్యారు. 1976లో ఆచార్యులై, 1981 వరకు బోధన సాగించారు. నారాయణరెడ్డి భార్య సుశీల కాగా, నలుగురు కూతుళ్ళకు గంగ, యమున, సరస్వతి, కృష్ణవేణి అని పేర్లు పెట్టుకున్నారు. ఆయన 50వ జన్మదినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అధికార భాషా సంఘాధ్యక్ష పదవిని అందించింది. ఆ జన్మదినోత్సవ సన్మాన సభలో నారాయణరెడ్డి" ఎవరికి ఈ సన్మానం, ఎందుకు ఈ సన్మానం, చెట్టంతటి పేరొందిన చిగురుకు ఈ సన్మానం" అని ప్రారంభించి..." పేరేమో సింగిరెడ్డి నారాయణరెడ్డి కాని, కులం కీళ్ళు విరిచే నాకలానికి సన్మానం" అంటూ ఒక గేయ కవిత చదవగాబీ సభంతా హర్షధ్వానాలతో మారుమ్రోగింది. అధికార భాషా సంఘం అధ్యక్షులుగా 4-9-1981 నుండి 7-8-1985 వరకు, సార్వత్రిక విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులుగా, తర్వాత దేశంలో ప్రథమ సార్వత్రిక విశ్వ విద్యాల యమైన ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులుగా నియమితులై, 8.8.1985 నుండి 20.6.1989 వరకు, విధులను నిర్వహించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్ష పదవిని 21.6.1989 నుండి 4.11.1992 వరకు నిర్వహించారు. విశ్వ విద్యాలయంలో ప్రథమ స్నాతకోత్సవం తెలుగులో నిర్వహింప బడిన సందర్భంలో, అప్పటి ఛాన్సలర్, ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పాల్గొనగా, ఉప రాష్ట్రపతి డా. శంకర్ దయాళ్ శర్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. 7.7.1991నాడు జరిగిన రెండవ స్నాతకోత్సవం లో, నాటి ప్రధాని పి.వి.నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. 1990 మార్చి 10, 11, 12 తేదీలలో బెంగుళూరులో 'మూడవ అఖిల భారత తెలుగు మహాసభలు' నిర్వహింప బడ్డాయి. అంతేకాక, మారిషస్‌లో 1990 డిసెంబర్‌లో "మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు" నిర్వహించింది ఈ తెలుగు విశ్వవిద్యాలయమే. సినారె ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హోదాలో భాషా సాంస్కృతిక సలహాదారుగా, సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా, ఆ తరువాత 1997 జులై నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా పని చేశారు. ఆ సమయం లోనే భారత రాష్ట్రపతి రాజ్యసభ సభ్యునిగా నామ నిర్దేశం చేయగా, 27.8.1997 నుండి 26.8.2003 వరకు కొనసాగారు. దక్షిణ భారతం నుండి రాజ్యసభ సభ్యులుగా నియమింప బడిన ప్రథమకవి ఆయనే కావడం విశేషం. నవ్వని పువ్వు" (1953) మొదలుకొని, 'అలలెత్తే అడుగులు' (2013), నింగికెగిరే చెట్లు (2014) వరకు 18 ప్రక్రియలలో సుమారు 90 గ్రంథాలు రచించారు. మాకందా'లను అందించడంలో, వచన కవిత్వంలో వైవిధ్యాన్ని ప్రదర్శించడంలో 'ప్ర'పంచ పదులను నిర్మించడంలో తెలుగు గజళ్ళకు మానవీయ దృక్పథాన్ని అనుసంధించడంలో, ప్రతీకాత్మకంగా వచన కవితలో 'ఇతిహాస కావ్యాన్ని' 'విశ్వంభర'ను నిర్మించడంలో, 'మట్టీ మనిషి ఆకాశం' వంటి వచన కవితా 'కావ్యేతిహాసాన్ని' సంవిధాన సంపన్నంగా సృజించడంలో, 'పాటలో ఏముంది నా మాటలో ఏముంది' వంటి స్వీయ చలన చిత్ర గీతికా వ్యాఖ్యా రచనలో, ఋతు వర్ణనలను జీవితానికి సమన్వయిస్తూ 'ఋతుచక్రం' వంటి కావ్య రచనలో, గేయ కావ్యాలకు పద్య కావ్య ప్రౌఢిని, ప్రామాణికతనూ సంతరించడంలో, శతశతాధిక నూతన పదబంధ కల్పనంలో మహాకవి సినారె ప్రయోగశీలం ప్రస్ఫుట మవుతుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపన్యాసకులుగా ఉంటూనే, 1962లో ఎన్టీ రామారావు ఆహ్వానంపై చలనచిత్ర రంగంలో ప్రవేశించారు. తొలి సినీ గీతం "నన్ను దోచుకొందువటే". 'గులేబకావళి కథ' చిత్రంలోని పాటలన్నీ ఆయన వ్రాసినవే. ఆనాటి 'గులేబకావళి కథ' చిత్రం నుండి ఇటీవలి 'అరుంధతి', 'మేస్త్రీ' సినిమాల వరకు, మూడున్నర వేలకు పైగా సినిమా పాటలు రచించి, చలన చిత్ర జగత్తులో తమ ప్రత్యేక స్థానాన్ని భద్రపరచుకున్నారు. 'ఏకవీర', 'అక్బర్ సలీమ్ అనార్కలీ' అనే రెండు చిత్రాలకు సంభాషణలు కూడా రచించారు. తెలుగువారే కాక శంకర్ జైకిషన్, సి.రామచంద్ర, ఓ.పి. నయ్యర్, రవీంద్ర జైన్, ఉషా ఖన్నా, బప్పీ లహరి వంటి ప్రముఖ హిందీ సంగీత దర్శకులు 50 మందికి పైగా కలిసి పనిచేశారు. ఘంటసాల గళం నుండి సినారె గీతాలధికంగా జాలు వారాయి. మూగజీవులు, శభాష్ పాపన్న, మొగుడా పెళ్ళామా, తూర్పు పడమర చిత్రాలలో కావ్య సంబంధమైన పాత్రలలో ఆయన కనిపించారు. నారాయణ రెడ్డి, హైదరాబాద్‌లోని కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 2017, జూన్ 12 సోమవారం రోజున ఉదయం ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

**- రామ కిష్టయ్య సంగనభట్ల, 9440595494**

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతుల ఆత్మహత్యలు

- గిట్టుబాటు ధరలు లేక రైతన్నల ఆందోళన
- మా హయాంలో రైతులకు స్వర్ణయుగం
- రైతన్నలకు రైతుభరోసా ఇచ్చి ఆదుకున్నాం
- పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించిన జగన్
- కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై ఆగ్రహం





**ఒంగోలు, జూన్11(నినాదం న్యూస్):** రాష్ట్రంలో ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేక రైతులను ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. ఈ జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.. కొండపి, పర్చూరులో గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.. రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాం.. ఏ రైతు చూసినా తక్కువ ధరలకు తమ పంటలను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిరదని వైఎస్ జగన్ మండిపడ్డారు. ప్రకాశం జిల్లాలోని పొదిలిలోని పొగాకు బోర్డు దగ్గరకు వెళ్లిన మాజీ సీఎం వైఎస్ జగన్.. పొగాకు రైతులను పరామర్శించి వారితో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. రైతులను అడిగి పొగాకు కొనుగోలు రేట్ల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ మాట్లాడుతూ.. ఇక, వరి, మిర్చి, పొగా పంట చూసినా గిట్టుబాటు ధర లేదు అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గత ఏడాది వైసీపీ పాలనలో రైతులకు గిట్టుబాటు- ధరలు ఇచ్చాం.. పంట వేసే సమయంలోనే రైతన్నలకు రైతు భరోసా అందించాం అని సూచించారు. గత ఏడాది రైతు భరోసా కింద ఇస్తున్న సొమ్ము ఆగిపోయింది.. మోడీ ఇచ్చే ఆరు వేలు కాక.. మరో 20 వేలు ఇస్తామని చెప్పారు.. జూన్ వచ్చినా ఇంత వరకు రైతులకు పెట్టు-బడి సాయం అందలేదని ఆరోపించారు. ఇక, మేము అధికారంలో ఉన్నప్పుడు ఇన్ పుట్ సబ్సిడీ అందించే వాళ్ళం..ఆర్బీకేలతో ఉచిత పంటల బీమా అందించాం.. ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుల నాణ్యతకు ప్రభుత్వమే గ్యారంటీ ఇచ్చింది.. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం రైతులను పూర్తిగా గాలికి వదిలేసిందని జగన్ ఆరోపణలు చేశారు. అయితే, వైసీపీ ప్రభుత్వ హయాంలో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేశామని వైఎస్ జగన్ తెలిపారు. ప్రతీ రైతుకు ఎకరాకు అదనంగా 10 వేలు ఇచ్చే వాళ్ళం.. మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేసి రైతులను ఆదుకున్నాం.. కేంద్రం ప్రకటించిన పంటక్కే కాకుండా పలు పంటలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయించాం.. ఏ పంటకైన గిట్టుబాటు ధర రాని పరిస్థితి ఉంటే ప్రభుత్వం పట్టించుకుని కొనుగోలు చేసే పరిస్థితి ఉండేది.. పొగాకు పంటకు గత ఏడాది కేజీ 360 రూపాయలకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నాం.. కానీ, ప్రస్తుత ప్రభుత్వం పొగా రైతులను పట్టించుకుందని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెల్లడిరచారు. మా హయాంలో రైతు రాజ్యం నడిచింది. కానీ, కూటమి ప్రభుత్వంలో రైతు నష్టపోతున్నాడు. మా హయాంలో ఖరీఫ్ సీజన్‌లోనే పెట్టుబడి సాయం అందించాం. చంద్రబాబు వచ్చాక రైతు భరోసా సాయం లేదు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కాకుండా మరో రూ.20 వేలు ఇస్తామని చంద్రబాబు అన్నారు. గతేదాది రైతు భరోసా రూ.20 ఎగ్గొట్టారు. మా ప్రభుత్వంలో రైతుకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ప్రతీ రైతుకు అదనంగా రూ.10 వేలు ఇచ్చేవాళ్లం. పారదర్శకంగా ఉచిత బీమా అందించాం. మా హయాంలో రైతుకు వెన్నెముకగా ఆర్బీకేలు నిలిచాయి. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేశాం. మార్కెట్‌లో పోటీ- పెరిగి రైతుకు గిట్టు-బాటు- ధర వచ్చేది. కేంద్రం ప్రకటించిన పంటలకే కాకుండా.. రాష్ట్రం నుంచి అనేక పంటలకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ఏ పంట-కై-నా గిట్టు-బాటు- ధర లేకుంటే ఆర్బీకే ద్వారా ఇచ్చేవాళ్లం. ఐదెకరాల మిర్చి రైతులకు రూ.4లక్షల పరిహారం ఇచ్చిన ఘనత మాది. మా హయాంలో రైతులకు సువర్ణ యుగం. ఏ రకంగానూ రైతును నష్టపోనివ్వలేదని జగన్ అన్నారు. కూటమి వచ్చాక ఉచిత బీమా ఎత్తేశారు. దళారీలు లేకుండా ఇప్పుడు పంట కొనే పరిస్థితి లేదు. ఈ క్రాప్ వ్యవస్థను నీరుగార్చారు. కూటమి వచ్చాక ఇన్‌పుట్ సబ్సిడీని గాలికొదిలేశారు. కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలతో నష్టపోతున్నారు. 2023-24లో కేజీ పొగాకు రూ.366కి అమ్ముడుపోయేది. ఇప్పుడు రూ.240 కూడా అమ్ముడుపోవడం లేదు. క్వింటా పొగాకు రూ.24 వేలు తగ్గకుండా రైతు అమ్ముకున్నాడు. 220 మిలియన్ టన్నులు ప్రొక్యూర్ చేయాల్సి ఉంటే.. కేవలం 40 మిలియన్ టన్నులే ప్రొక్యూర్ చేశారు. హైగ్రేడ్ పొగాకుకు కూడా ఈరోజు గిట్టు-బాటు- ధర దక్కడం లేదు. పొగాకు బ్లాక్ బర్లీ రైతు ఎకరాకు రూ.80వేలు నష్టపోతున్నాడు. చంద్రబాబు సీఎం కావడం రైతులకు శాపం. మా హయాంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించాం.

మార్క్‌ఫెడ్ రావడంతో మార్కెట్‌లో పోటీ పెరిగింది. వీరిరెండుకు ఆ పని చేయలేదు?. అసలు ప్రభుత్వం ఎందుకు మార్క్‌ఫెడ్ వేలంలో పాల్గొనలేదు. బాబు, దళారుల మధ్య సంబంధాలతో రైతులు నష్టపోతున్నారు. వ్యవసాయం దండగ అనే రీతిలో చంద్రబాబు పాలన కొనసాగుతోంది. పొగాకు వేసుకోమని చెప్పి రైతులను నట్టేట ముంచుతున్నారు. రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం జగన్ హెచ్చరికలు జారీ చేశారు. జగన్ వెంట చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,వైవి సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

## రైతులకు అండగా కూటమి సర్కార్

- ఏరువాక సందర్భంగా నాగలి పట్టిన అనిత



**అనకాపల్లి, జూన్11(నినాదం న్యూస్):** రైతు దేశానికి వెన్నుముక.. రైతులకు ఎన్డీయే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది.. టెక్నాలజీకి అనుగుణంగా ఆధునీకరణ పరికరాలు కూడా రైతులకు అందజేస్తున్నామని హోంమంత్రి అనిత వెల్లడించారు. జిల్లాలోని పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్.రాయవరం మండలం గెడ్డపాలెం గ్రామంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏరువాక కార్యక్రమంలో భాగంగా భూమి పూజ చేసింది. కాడెడ్లతో నాగలి పట్టుకొని మంత్రి అనిత పొలం దున్నారు.. అలాగే, రైతులకు రాయితీపై విత్తనాలు పంపిణి చేసింది. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 80 శాతం రాయితీపై డ్రోన్ ప్రారంభించింది. ఇక, హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. నేడు డ్రోన్లు ఉపయోగించి, రైతులు వ్యవసాయం చేస్తున్నారు.. 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు ఇస్తున్నాం.. పాడి పంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుతున్నాను అని మంత్రి అనిత చెప్పుకొచ్చారు. నేడు డ్రోన్లను ఉపయోగించి, రైతులు వ్యవసాయం చేస్తున్నారని చెప్పారు. 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు ఇస్తున్నామని ప్రకటించారు. పాడిపంటలతో ఏపీ సుభిక్షంగా ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనిత కోరుకున్నారు.

## రైతులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి



- నేల సారం కోసం పంటల మార్పిడి అలవర్చుకోవాలి
- వ్యవసాయంతో పాటు పశుపోషకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలి
- జూపూడి ఏరువాకలో కలెక్టర్ లక్ష్మీశ సూచనలు



**విజయవాడ, జూన్11(నినాదం న్యూస్):** వ్యవసాయ ప్రధానమైన ఎన్ టి ఆర్ జిల్లాలో ఏరువాక పౌర్ణమి పండుగను బుధవారం జిల్లా కలెక్టరు డాక్టర్ జి. లక్ష్మీశా ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామంలో అన్నదాతల మధ్య ఎంతో ఉత్సాహంగా, ఘనంగా, సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ సౌభాగ్యానికి, ఆరోగ్య భాగ్యానికి పునాదిరాళ్ళు ఆరుగాలం శ్రమించే రైతన్నలు. అలాంటి రైతు కష్టమే మన కడుపులు నింపుతోంది. రైతులు ఎప్పటి కప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకుంటూ, పశువుల ఎరువు లేదా పచ్చిరొట్ట ఎరువుల వాడకం ద్వారా నేల తల్లియొక్క ఉత్పత్తి సామర్థ్యాన్ని పదిల పరచుకుంటూ, భూసార పరీక్షానుసారం అవసరం మేరకు మాత్రమే ఎరువులు వాడుకుంటూ మరియు పురుగు మందులు వాడకంలో విచక్షణ పాటిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ , ఆరోగ్యకరమైన ఉత్పత్తులను పొందటంతో పాటు- వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని సూచించారు. అదే విధంగా వైవిధ్యమైన పంటలతో పాటు-, కూరగాయలు మరియు పండ్లకు ప్రాముఖ్యత ఇచ్చిన-ల్గ÷టెతే వ్యవసాయం మరింత లాభసాటిగా ఉంటుంది అని తెలియజేశారు. వ్యవసాయంతో పాటు పశు పోషణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవశ్యకతను తెలియజేశారు. ప్రధాన పంట వేసుకొనే ముందు నేలలో నవ ధాన్యాలు లేదా వైవిధ్యమైన అంతకన్నా ఎక్కువ రకాలు చల్లుకొంటే నేల ఆరోగ్యంతో పాటు- రైతుకు కొంత లాభసాటిగా ఉంటు-ందని సూచించారు. వ్యవసాయకూలీల కొరతను ఎదుర్కొంటు-న్న ప్రస్తుత తరుణంలో వ్యవసాయంలో డ్రోన్ల యొక్క అవసరాన్ని మరియు ఉపయోగాలను సవివరంగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మైసమ్మతల్లి ఆగ్రోఫామ్ , జక్కంపూడి మరియు అమరావతి కిసాన్ డ్రోన్ గ్రూపు, రాయనపాడు సభ్యులకు కలెక్టరు గారి చేతుల మీదుగా 80??? రాయితీపై డ్రోన్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి. యమ్. ఎఫ్ విజయకుమారి, జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రాబోవు ఖరీఫ్ సీజనుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలియజేశారు. శ్రీ రామినేని రాజా, మండల పార్టీ ప్రెసిడెంట్ ,కాకి దేవమాత, జూపూడి గ్రామ సర్పంచ్ మరియు తదితర ప్రజాపతినిధులు పాల్గొన్నారు. పి. యమ్. సుబానీ, డిస్ట్రిక్ట్ మైక్రో ఇరిగేషన్ ఆఫీసరు, ఎమ్. శ్రీనివాసరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, మైలవరం, బొడ్డపాటి వెంకటేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, విజయవాడ, డి. శైలజ, మండల వ్యవసాయ అధికారి , ఇబ్రహీంపట్నం మరియు ఇతర వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న వాటర్ క్రాఫ్ట్ ఫ్లోటింగ్ యోగా


- కృష్ణా తీరంలో ఉత్సాహంగా సాగిన ప్రదర్శనలు
- వాటర్ క్రాఫ్టులపై వేయిమంది యోగాసనాలు
- కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి కేశినేని చిన్ని



**విజయవాడ, జూన్11(నినాదం న్యూస్):** తొలి జాము నుంచి చిరు జల్లులు సవ్వడి చేస్తూ కృష్ణా తీరం ఆహ్లాదకర వాతావరణం సంతరించుకుంది. నగరంలోని బెరం పార్కు వద్ద కృష్ణమ్మ తీరం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నేతృత్వంలో నిర్వహించిన వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగా మెగా ఈవెంట్‌లో పాల్గొనేందుకు యోగా ప్రియులు విశేషంగా తరలిరావడంతో పులకించింది. బుధవారం ఉదయాన్నే బెరం పార్కుకు చేరుకున్న పార్లమెంటు- సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఏడీ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్రలకు యోగా ప్రియులు హర్షధ్వానాలతో స్వాగతంపలికారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన యోగా ఔత్సాహికులు పంట్లు, బోట్లు, స్పీడ్ బోట్లు, కయాక్స్ బోట్లు, శాండ్ బోట్లు, జెట్ స్కీ, లైఫ్ బోట్లు- వంటి 201 వాటర్ క్రాఫ్టులపై వెయ్యిమంది, నదీ తీర ప్రాంతంలో ఏర్పాటు-చేసిన పచ్చని తివాచీలపై మరో వెయ్యి మంది యోగాసనాలు ఆచరించడంతో కృష్ణమ్మ ఒడి పులకించింది. ప్రపంచ రికార్డు సాధించాలన్న జిల్లా యంత్రాంగం ఆశయం నెరవేరింది. యోగాసనాలను ఆద్యంతం నిశితంగా పరిశీలించిన వరల్డ్ రికార్డ్స్ యూనియన్ (డబ్ల్యూఆర్‌యూ) న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్.. యోగా కార్యక్రమాన్ని నిర్వహించిన తీరు, యోగాసనాలను ఆచరించిన విధానం, తరలివచ్చిన ఔత్సాహికులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రపంచ రికార్డు సాధించినట్లు వేలాది మంది హర్షధ్వానాల మధ్య రికార్డు సాధించినట్లు- ప్రకటించారు. ఓ నదిలో అత్యధిక మందితో వివిధ రకాల అత్యధిక బోట్లపై యోగాసనాలు చేసి ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నట్లు ధ్రువీకరిస్తూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఏడీ-పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, ఎన్‌టీ-ఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎంలకు సర్టిఫికెట్ అందించారు. ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ నేతృత్వం, ఆయన బృందం అపూర్వ కృషికి ఫలితం ప్రపంచ రికార్డు అని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ (డబ్ల్యూఆర్‌యూ) న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్ పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమష్టి కృషి, నిబద్ధత ఫలితంగా పవిత్ర కృష్ణా నదీ తీరం సరికొత్త ప్రపంచ రికార్డుకు వేదికయిందన్నారు. ఇన్నొవేషన్, హెల్త్, ఫిట్‌నెస్‌తో పాటు- పర్యావరణ పరిరక్షణపట్ల జిల్లా అధికార యంత్రాంగం, ప్రజల చిత్తశుద్ధికి ఇది గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐక్యత, శ్రేయస్సు, సంస్కృతీ సంప్రదాయాల పట్ల నిబద్ధతను చాటిచెప్పేలా ఈ రికార్డుతో విజయవాడ ప్రజలు ప్రపంచానికి గొప్ప సందేశాన్ని ఇచ్చారని.. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ వరల్డ్ రికార్డ్స్ యూనియన్ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు- షరీఫ్ హానిఫ్ తెలిపారు. విజయవాడ నగర ప్రజలు ఎంతో చైతన్యవంతులని.. అందరికీ ఆదర్శంగా నిలవాలనే తపన వారిలో కనిపిస్తుందని.. ఆ నిబద్ధత ఫలితమే నేటి ప్రపంచ రికార్డు అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం, వీఎంసీ, ప్రజల సమష్టి కృషితో రికార్డు సొంతమైందని.. బెరం పార్కు, పున్నమి ఘాట్ వద్ద నదీతీరం గతంలోనూ వివిధ ప్రపంచ రికార్డులకు వేదికగా నిలిచిందని.. గౌరవ ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా 5000 డ్రోన్లతో మెగా డ్రోన్ షోతో ప్రపంచ రికార్డులు సాధించినట్లు- తెలిపారు. ఇదేవిధంగా గౌరవ ప్రధాని సమక్షంలో ఈ నెల 21న విశాఖలోనూ అయిదు లక్షల మందితో యోగాసనాలు ఆచరించి ప్రపంచ రికార్డు సాధించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. యోగా ప్రతిఒక్కరి జీవితాల్లో భాగం కావాలని ఎంపీ శివనాథ్ పిలుపునిచ్చారు. ఆహ్లాదకర వాతావరణంలో ఎన్‌టీ-ఆర్ జిల్లా యంత్రాంగం ఏర్పాటు- చేసిన మెగా యోగా ఈవెంట్‌లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని.. యోగాంధ్ర-2025లో ప్రపంచ రికార్డు సాధించినందుకు ఆనందంగా ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా దాదాపు రెండు కోట్ల మంది యోగాలో పాల్గొంటు-న్నారన్నారు. యోగాచరణను ఒక్క రోజుకే పరిమితం చేయకుండా జీవితాంతం యోగాను అనుసరించడం వల్ల ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటామన్నారు. ఆంధ్రాను యోగాంధ్రగా మార్చడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని అజయ్ జైన్ పిలుపునిచ్చారు. యోగాంధ్రలో భాగంగా ఎన్‌టీ-ఆర్ జిల్లా వివిధ వర్గాల ప్రజలకు యోగాపై అవగాహన కల్పించి, చైతన్యవంతులు చేయడంలో ఎన్‌టీ-ఆర్ జిల్లా ముందుంటోందని, ప్రభుత్వం నుంచి ప్రశంసలు అందుకుంటోందని జీఏడీ-పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా అన్నారు. వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగా థీమ్‌ను ఎంపిక చేసుకొని కృష్ణా తీరంలో నిర్వహించిన యోగాసనాల కార్యక్రమం ప్రపంచ రికార్డు సాధించినందుకు గర్వపడుతున్నట్లు-, ఇందుకు కారణమైన జిల్లా యంత్రాంగాన్ని, పాల్గొన్న ఔత్సాహికులకు అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. మే 21 నుంచి నిర్వహిస్తున్న యోగాంధ్రలో భాగంగా వినూత్న కార్యక్రమాల నిర్వహణలో ముందున్న ఎన్‌టీఆర్ జిల్లా ఇప్పుడు సాధించిన ప్రపంచ రికార్డు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామ, మండల, జిల్లాస్థాయిలో నిత్యం వివిధ వర్గాల ప్రజలతో యోగాసనాల అభ్యసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. యోగాసనాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని.. టీ-మ్ ఎన్‌టీ-ఆర్ స్ఫూర్తితో ప్రపంచ రికార్డు సాధించడం సంతోషాన్నిచ్చిందని, ఈ ప్రపంచ రికార్డు జిల్లా అధికారులు, సిబ్బంది, యోగా ఔత్సాహికులు, ప్రజలు ప్రతిఒక్కరికీ దక్కినట్లు- తాను భావిస్తున్నాన్నారు. ఇదే స్ఫూర్తితో యోగాచరణలో జిల్లాను అగ్రగామిగా నిలపడంలో లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తామన్నారు. రాత్రి నుంచి ఎడతెరిపిలేని వర్షం కురుస్తున్నా ఔత్సాహికులు పెద్దఎత్తున తరలిరావడం ఆనందం కలిగిస్తోందన్నారు. కృష్ణమ్మ ఒడిలో దుర్గమ్మ పాదాల చెంత భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన యోగాసనాలకు పట్టం కట్టడం జీవితంలో మరచిపోలేని సంఘటనగా భావిస్తున్నట్లు- కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. అమరావతి బోటింగ్ క్లబ్, ఏపీటీడీసీ, అమరావతి యోగా అండ్ ఏరోబిక్ అసోసియేషన్, ఈషా ఫౌండేషన్, టూరిజం తదితర విభాగాలు ఏర్పాట్లను సమన్వయపరిచాయి. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, అమరావతి బోటింగ్ క్లబ్ (ఏబీసీ) సీఈవో తరుణ్ కాకాని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామత్లేహి, డా. రత్నప్రియదర్శిని, జిల్లా అధికారులు డా. ఎం.సుహాసిని, ఎ.శిల్ప, జి.జ్యోతి, డా. జె.సుమన్, పి.లావణ్య కుమారి, ఏఎన్‌వీ నాంచారరావు, ఎ.రాము, వి.పెద్దిబాబు, తహసీల్దార్లు ఇంతియాజ్ పాషా, రోహిణి దేవి, సుగుణ కుమారి, సూర్యారావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, యోగా ఔత్సాహికులు పాల్గొన్నారు.

## అమరావతిని స్మశానంగా మార్చాలని చూశారు

- మంత్రి సత్యకుమార్



**అమరావతి,జూన్11(నినాదం న్యూస్):** గత ప్రభుత్వం అమరావతిని స్మశానం అని చెబుతూ దానిని నిర్వీర్యం చేశారని మంత్రి సత్యకుమార్ అన్నారు. అమరావతిని పూర్తిగా స్మశానంగా మార్చే ప్రయత్నం చేశారని తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అద్భుతంగా నిర్మాణం జరుగుతోందని చెప్పారు. దానికి అనుగుణంగా కేంద్రం కూడా నిధులు ఇచ్చి రాజధాని అభివృద్ధికి సహకరిస్తోందని అన్నారు. గతంలో కూడా కేంద్రం నిధులు ఇచ్చింది కానీ పట్టించుకోలేదని అన్నారు. జీవనాడి అయిన పోలవరాన్ని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. పోలవరాన్ని పూర్తిగా విస్మరించారని అన్నారు. గతంలో పోలవరంపై సమీక్షలు నిర్వహించిన దాఖలాలు కూడా లేవని అన్నారు. 2 లక్షల 10వేల కోట్లతో రాష్ట్రంలో మోడీ అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారని చెప్పారు. నేడు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిరంతరం సమీక్షలు చేస్తూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు.

## టీడీపీ ఖాతాలోకి మరో మున్సిపాలిటీ

**అమరావతి,జూన్11(నినాదం న్యూస్):** తెలుగుదేశం పార్టీ ఖాతాలో మరో మున్సిపాలిటీ చేరింది. 2024 ఎన్నికలకు ముందు ఎన్నికల్లో చాలా కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో వైసీపీ విజయం కేతనం ఎగురవేసింది. అయితే ఎన్నికల తర్వాత వైసీపీ నుంచి ఒక్కొక్కటిగా చేజారిపోతున్నాయి. ఇప్పటి వరకూ చాలా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు కూటమి ఖాతాల్లోకి చేరిపోయాయి. తాజాగా మార్కాపురం మున్సిపాలిటీ టీడీపీ ఖాతాలో చేరిపోయింది. ఇటీవల పలువురు వైసీపీ కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలో చేరారు. దీంతో చైర్మన్ బాలమురళీకృష్ణపై అవిశ్వాసం పెట్టారు. ఈ పరీక్షలో ఆయన ఓడిపోయారు. మెజార్టీ సభ్యులు తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపారు. దీంతో చైర్మన్ పదవిని బాలమురళీకృష్ణ కోల్పోయారు. ఈ మున్సిపాలిటీలోనూ తెలుగుదేశం పార్టీ పట్టును పెంచుకుంది. ఈ మేరకు చైర్మన్‌ను త్వరలో ప్రకటించనుంది.


## పీఎస్ఆర్ ఆంజనేయులకు బిగ్ రిలీఫ్..

- మధ్యంతర బెయిల్ మంజూరు



**అమరావతి, జూన్11 (నినాదం న్యూస్):** ఏపీపీఎస్సీ కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులుకు భారీ ఊరట లభించింది. ఆయనకు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. హైబీపీ, గుండె సంబంధిత సమస్యలతో ఆయన బాధపడుతున్నారు. ఇందుకు సంబంధించిన మెడికల్ రిపోర్టులను కోర్టు సమర్పించారు. ఈ కారణాలతో పీఆర్ఎస్ ఆంజనేయులకు 14 రోజుల పాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు ఆదేశాలిచ్చింది. ప్రస్తుతం పీఎస్ఆర్ ఆంజనేయులు విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్ తరలించనున్నారు. కాగా జగన్ ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీకి జరిగిన పరీక్ష మూల్యాంకనంలో అవకతవకలు జరిగినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయన్ను కొద్దిరోజులక్రితం పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో ప్రవేశపెట్టడంతో రిమాండ్ విధించింది. దీంతో ఆయన్ను జైలుకు తరలించారు. రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయన జైలులో అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ మధ్యన అస్వస్థతకు గురయ్యారు. దీంతో జైలు సిబ్బంది విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. వైద్యులు ఇచ్చిన రిపోర్టులతో పీఆఎస్ఆర్ ఆంజనేయులుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఆయన తరపున హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు..పీఎస్ఆర్ ఆంజనేయులకు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు ఇచ్చింది.

## ఏపీలో మరో 5రోజులు వర్షాలు...



**అమరావతి,జూన్11(నినాదం న్యూస్):** ఏపీలో వాతావరణం పూర్తిగా మారిపోయింది. గత కొద్దిరోజులుగా ఎండలతో మండిపోగా ప్రస్తుతం వాతావరణం చల్లబడింది. చాలా ప్రాంతాల్లో వర్షాలు మొదలయ్యాయి. ఇక రాష్ట్రంలో మరో ఐదు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరిత ఆవర్తనం ఏర్పడింది. దీని కారణంగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నట్టు పేర్కొంది. బాపట్ల, కృష్ణా జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ప్రకటించింది.

## కూటమి సర్కార్ ఏడాది పాలన

- ఏడాది పాలనపై నేడు బాబు సందేశం

**అమరావతి,జూన్11(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి సర్కార్ ఏర్పాట్కై నేటికి ఏడాది పూర్తి అవుతుంది. స్వపరిపాలన - స్వర్ణాంధ్ర ప్రదేశ్ పేరుతో అమరావతిలో రాష్ట్ర స్థాయి సభ ఏర్పాటుకు సన్నాహాలు కొనసాగుతున్నాయి. అమరావతిలో నేటి సాయంత్రం 5 గంటలకు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఏడాది పాలనలో ప్రభుత్వం సాధించిన ప్రగతిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ ప్రసంగాలు చేయనున్నారు. మరోవైపు, సభ జరిగే ప్రాంతంలో రాత్రి భారీ వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో సభా ప్రాంగణం పూర్తిగా తడిసి పోయింది. దీంతో వేదిక మార్చాలా.. సచివాలయం వెనక ప్రాంతంలోనే సభా ఏర్పాట్లు- చేయ్యాలా అనే ఆలోచనలో అధికారులు ఉన్నారు.ఏపీ సచివాలయం వెనక సభ ఏర్పాట్లు- చేస్తున్నారు అధికారులు.. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరుకానున్నారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు తప్పకుండా హాజరు కావాలని రాష్ట్ర సర్కార్ ఆదేశాలు జారీ చేసింది.

## జగన్ పర్యటనపై మహిళల నిరసన

- మహిళలపై చెప్పులు ,రాళ్లు విసిరిన వైకాపా కార్యకర్తలు

**ఒంగోలు, జూన్11(నినాదం న్యూస్):** ప్రకాశం జిల్లా పొదిలిలో మాజీ సీఎం జగన్ పర్యటన సందర్భంగా మహిళలు నిరసనకు దిగారు. అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు జగన్ కార్యక్రమాన్ని అడ్డుకునే యత్నం చేశారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న మహిళలపై వైకాపా కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో కొంతమంది మహిళలతో పాటు ముగ్గురు కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. పోలీసులు రంగప్రవేశం చేసి వైకాపా కార్యకర్తలను చెదరగొట్టారు. పొదిలిలో పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించేందుకు జగన్ వస్తుండటంతో రథం రోడ్డులోని పీఎస్ఆర్ కాలనీ సమీపంలో నల్లబెలూన్లు, ప్లకార్డులతో మహిళలు ఆందోళన చేపట్టారు. అమరావతి మహిళలపై సాక్షి ఛానల్‌లో, వైకాపా నేతలు చేసిన అసభ్య వ్యాఖ్యలను జగన్ ఖండించక పోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షమాపణ చెప్పాకే ఆయన పొదిలిలో అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు. 'షేమ్..షేమ్ జగన్', 'భారతిరెడ్డి మౌనం వీడాలి' తదితర నినాదాలు చేశారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న మహిళలపై వైకాపా కార్యకర్తలు రాళ్లదాడి చేశారు.

# లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన

## గోడప్రతిని ఆవిష్కరించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, జూన్11(నినాదం న్యూస్):** మహిళా సాధికారత కేంద్రం ఖమ్మం జిల్లా అధ్వా పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేదింపుల నిరోధక చట్టం పై అవగాహనకు రూపొందించిన గోడ ప్రతులు, కరపత్రాలను బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఆదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి అవిష్కరించారు. కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాలలో మహిళా రక్షణ కోసం ఏర్పాటు చేసే ఫిర్యాదుల స్వీకరణ పెట్టెలను కలెక్టర్ పరిశీలించారు. మహిళాల భద్రత కోసం లైంగిక వేదింపుల చట్టం POSH(Prevention Of Sexual Harassment) యాక్ట్ మహిళలు పనిచేసే ప్రదేశంలో మగవారు అనుచితంగా ప్రవర్తించడం, లైంగిక దాడులు, అవాంచనీయ, అసాంఘిక ప్రవర్తన ద్వారా వేధించిన వారి పట్ల ఈ చట్టం వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. మహిళల ఫిర్యాదుల కోసం కలెక్టరేట్ గ్రౌండ్, ఫస్ట్, సెకండ్ ఫ్లోర్లలోని టాయిలెట్ల వద్ద ఫిర్యాదు స్వీకరణ పెట్టెలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. హెల్ప్ లైన్ 181 నెంబర్ ఉపయోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ కమిటీ చైర్ పర్సన్ భారత రాణి, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి విష్ణు చందన, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# భూభారతి చట్టం రైతులకు వరం

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు జూన్ 11 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో రైతులకు మేలైన భూ బదలాయింపు చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. బుధవారం మణుగూరు లో జరిగిన భూభారతి చట్టం గ్రామసభల్లో పాల్గొని ఆయన ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి భూ యాప్ ను ప్రవేశపెట్టిందని దీంతో రైతుల అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని ఆయన అన్నారు. రైతుల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ధరణి యాప్ ని రద్దుచేసి భూభారతి యాప్ ను ప్రవేశ పెట్టడం జరిగిందని ఆయన అన్నారు. ధరణి యాప్ తో రైతులు వారసత్వం పట్టాలు భూమార్పిడు ఎసేండ్ భూములు మార్పులు లేకుండా ధరణిలో పొందుపర చడం జరిగిందని ఆయన అన్నారు. దీంతో రైతులు వారసత్వంగా వచ్చే భూములు జాగలు, ఇల్లులు ఆస్తులు మార్పులు చేర్పుల్లోతీవ్ర సమస్యలు ఎదుర్కోవడం జరిగిందని ఆయన అన్నారు. ఇప్పుడు ప్రవేశపెట్టిన భూభారతి చట్టంలో రైతులకు వ్యవసాయ భూములు గానీ మాగాని భూములు గాని పేరు మార్పులు గాని చాలా సులభతరంగా మార్పులు చెందే అవకాశం ఉందని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ధరణి యాప్ తో రియల్ ఎస్టేట్లో వ్యాపారులు వందల ఎకరాలు స్వాధీన పరుచుకుని కోట్లరూపాయలు కుంభకోణం చేశారని ఆయన ఆరోపించారు. ధరణి యాప్ కేవలం ఉన్నత వర్గాల కోసమే గత ప్రభుత్వం ప్రవేశపెట్టిందని దీంతో పేద మధ్యతరగతి వర్గాలు భారీగా నష్టపోవడం జరిగిందని ఆయన అన్నారు. భూభారతి చట్టంలో భూ బదలాయింపు వారసత్వ పట్టాలు సాదా బైనామాలు చాలా సులభతరంగా చేసుకునే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేసి తీరుతుందని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు కల్లబొల్లి మాటలు చెబుతూ వాళ్ళ చేసిన నేరాలను కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎదురుదాడి చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఇప్పటికీ కాలేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై సుప్రీంకోర్టు రిటైర్ జడ్జితో విచారణ కొనసాగుతుందని దీని ఎదుర్కోలేక సీఎం రేవంత్ రెడ్డిపై దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. తప్పు చేయనప్పుడు విచారణకు భయపడాల్సిన అవసరం ఏముందని వచ్చిన ఆరోపణలు నివృత్తి చేసుకుంటేనే ప్రజాస్వామ్యంలో విలువలు కాపాడే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులైన స్థానిక తాసిల్దార్ అద్దంకి నరేష్ ఎండిఓ శ్రీనివాసరావు ఎంపీఓ వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంటలపై రైతులకు అవగాహన



**ఖమ్మం,జూన్ 11(నినాదం న్యూస్):** ఆయిల్ ఫామ్ పంటలపై రైతులు అవగాహన పెంచుకొని వాటిని సాగు చేయాలని ఖమ్మం డివిజన్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో సదస్సు నిర్వహించారు. బుధవారం రఘునాథపాలెం మండలం ఎన్ వి బంజర గ్రామంలో సహాయసహాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు కల్తీ విత్తనాలపై అదేవిధంఆయిల్పామ్ పంట పంటల సాగుపై అవగాహన కల్పించడం జరిగింది. రైతులు నానో యూరియా నానో డీఏపీని వాడటం అలవాటు చేసుకోవాలని, 45 కేజీల యూరియా బ్యాగులు వాడకం తక్కువ చేయాలని రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయబద్ధంగా వ్యాపారం నిర్వహించాలి

- కల్తీలేని, నాణ్యమైన ఉత్పత్తులకు కేరాఫ్ గా మహిళా మార్ట్ నిలవాలి.
- మహిళా మార్ట్‌ను సందర్శించి పిండి వంటలను కొనుగోలు చేసిన కలెక్టర్





**ఖమ్మం, జూన్11(నినాదం న్యూస్,):** ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా న్యాయబద్ధంగా మహిళా సంఘాలు వ్యాపారం నిర్వహించాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. బుధవారం ఖమ్మం నగరంలో ఉన్న మహిళా మార్ట్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. మహిళా మార్ట్ నిర్వహణలో మహిళలు ఎదుర్కొన్న అనుభవాలను, ప్రభుత్వ పరంగా ఏమైనా సౌకర్యాలు కావాలని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వ్యాపారం విస్తరించేందుకు కొత్త, కొత్త ఆలోచనలు, కొనుగోలుదారులకు అవసరమైన ఉత్పత్తులను ఉంచే విధంగా ఏర్పాటు చేస్తూ వారి యొక్క సలహాలను తీసుకోవాలని మహిళా సభ్యులకు కలెక్టర్ సూచించారు. కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ కల్తీలేని నాణ్యమైన పదార్థాలు సరసమైన ధరలకు ఖమ్మం మహిళా మార్ట్‌లో లభిస్తాయనే నమ్మకం ప్రజలలో ఏర్పడుతున్నదని, దానిని నిలబెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. మన దగ్గర ప్యాకింగ్ కూడా అద్భుతంగా జరుగుతుందని, ఇదే విధానం కొనసాగించాలన్నారు. ఖమ్మం మహిళా మార్ట్‌లో ఎటువంటి పదార్థాలు విక్రయించాలో జిల్లా మహిళా సమాఖ్యలో చర్చించుకొని మీరు మాత్రమే నిర్ణయించాలని అన్నారు. ఒక ర్యాక్‌లో మహిళా సంఘాలు తయారు చేసే పదార్థాలను ప్రత్యేకంగా పెట్టాలన్నారు. ఖమ్మం మహిళా మార్ట్ నుంచి వచ్చే లాభాలతో వ్యాపార విస్తరణకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనారోగ్యం కలిగించే పదార్థాలు మన మహిళామార్ట్‌లో అమ్మడానికి వీలు లేదని, విస్తరాకులు సన్నరకమైన ప్లాస్టిక్ లేనివి విక్రయించాలని అన్నారు. మహిళలపై అపార మైన నమ్మకంతో అవకాశం కల్పించామని అన్నారు. ఖమ్మం మహిళా మార్ట్‌లో స్టాక్ ఎంట్రీ, ఇతర పనులు చేసేందుకు రెండు కంప్యూటర్, ప్రింటర్ లతో ఏర్పాటు చేయాలని, అవసరమైన సామాగ్రిని కలెక్టరేట్ నుంచి అందిస్తామని అన్నారు. బ్యాగ్ డిపాజిట్, పాదరక్షలు కోసం మహిళా ప్రాంగణం బయట ఒక ర్యాక్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఖమ్మం మహిళా మార్ట్ ద్వారా ఇతర అన్నారు. ఖమ్మం మహిళా మార్ట్ కు మరింత మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. ఖమ్మం మహిళామార్ట్‌లో ప్లాస్టిక్ కవర్లు కాకుండా క్లాత్ బ్యాగ్స్ వాడాలని అన్నారు. అనంతరం ఖమ్మం మహిళా మార్ట్ లో కొన్ని పదార్థాలు, పిండి వంటలను కొనుగోలు చేసి కలెక్టర్ ఫోన్ పే ద్వారా బిల్ చెల్లించారు. కార్యక్రమంలో ఏపీఎం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న యువకుడి అరెస్టు

## గంజాయి,కత్తుల స్వాధీనం.. వివరాలు వెల్లడించిన ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి



**నిజామాబాద్ (ప్రతినిధి, జూన్ 11 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలో గంజాయిని అమ్మకాలు జరుపుతూ అడ్డుకునే వారిపై కత్తులతో దాడి చేస్తున్న యువకుడిని అరెస్టు చేసినట్లు నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం నిజామాబాద్ ఏసీపీ కార్యాలయంలో సిసిఎస్ ఏసిపి నాగేంద్రచారితో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నగరంలో ఫ్రూట్ మార్కెట్ గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని స్థానిక ఒకటోటౌన్ పోలీసులకు సమాచారం అందింది.వారు సిసిఎస్, టాస్క్ ఫోర్స్ పోలీసుల సహాయంతో నగరంలో అసద్‌బాబానగర్‌కు చెందిన షేక్ ఇర్ఫాన్ అనే యువకుడిని పట్టుకున్నారు. అతని వద్ద గంజాయితో పాటు కత్తిని స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా తన పనికి అడ్డు వస్తే కత్తితో బెదిరించడంతో ఇర్ఫాన్ కు అలవాటు అని తెలిపారు. ఈనెల 7న రాత్రి సవేరా హోటల్ వద్ద బర్కాత్ అమీర్ అనే రౌడీ షీటర్‌తో కలిసి ఇర్ఫాన్, కాలు దాదా, జసీన్, ముదస్సిర్, షెహబాజ్, జునైద్, సర్ఫరాజ్, లాలా, యాసీన్, సల్మాన్, పర్వాన్, డానిష్ లతో కలిసి ఆటోలో వెళ్తున్న వ్యక్తిని కత్తులు చూపించి, పంచ్ లతో కొట్టి అతని వద్ద రూ.400 లాక్కున్నారన్నారు. పోన్ లాక్కునేందుకు యత్నించగా అతను ఎదురు తిరగడంతో అతనిపై దాడి చేసి గాయపరిచి పరారీ అయ్యారు. అదే రోజు సాయంత్రం 7.30 ప్రాంతంలో అసద్ బాబా నగర్ వద్ద ఇర్ఫాన్ అటో నగర్ వైపు బైక్ వెళుతుండగా స్థానిక పోలీసులు అతన్ని ఆపేందుకు యత్నించారు. కత్తితో వారిపై దాడి చేసి పారిపోయిన ఇర్ఫాన్ ను పట్టుకోవడంలో స్థానిక పోలీసులతో పాటు నిజామాబాద్ టాస్క్ ఫోర్స్ ఎసిపి నాగేంద్ర చారి, వారి సిబ్బంది సహకరించడం పట్ల సిపి సాయి చైతన్య అభినందించినట్లు ఏసీపీ తెలిపారు. సమావేశంలో సిసిఎస్ ఎసిపి నాగేంద్ర చారీ, 1వ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## శృంగేరి పీఠం భగవద్గీత పోటీల్లో

# దోనెపూడి సునీత ఫస్ట్ క్లాస్

### 31,000 నగదు పురస్కారం సర్టిఫికెట్ అందజేత ప్రముఖుల నుండి వెల్లువెత్తుతున్న అభినందనలు



**వైరా జూన్ 11 (నినాదం న్యూస్):** ఇటీవల శృంగేరి పీఠం వారు నిర్వ హించిన భగవద్గీత కంఠస్థ పోటీల్లో వైరాకు చెందిన దోనెపూడి సురేందర్ సతీమణి దోనేపూడి సునీత ఉత్తమ ప్రతిభ కనబరిచి ఫస్ట్ క్లాస్‌ను కైవసం చేసుకుంది. ఈ పోటీల్లో నిర్వాహకులు 730 శ్లోకాల్లో ఏ శ్లోకమైన అడిగిన వెంటనే కంఠస్థంగా చెప్పా ల్సి. నిర్వాహకులు అడిగిన శ్లోకాలను అనర్గళంగా అంతస్థంగా చురుకుగా తెలియజెప్పి ఫస్ట్‌క్లాస్‌కి ఎంపికైన ధోనెపూడి సునీతను పీఠం నిర్వాహకులు అభినందిం చారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ ఆధ్యాత్మికమైన ఈ పోటీలు నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చాయని, ఈపోటీల్లో ఫస్ట్‌క్లాస్ సాధించడం ఆత్మ సంతృప్తి కలిగించిందని మునుముందు ఆధ్యాత్మిక అంశాల్లో ముందుంటూ..ఆ భగవంతుని కటాక్షం పొందుతానని తెలిపారు. ఫస్ట్‌క్లాస్ సాధించిన సునీతను వైరాకు చెందిన ప్రముఖులు అభినందించారు.

# బెస్ట్ స్కూల్ అవార్డుల ఎంపిక

### మండలం నుండి జడ్పీహెచ్‌ఎస్ పాలవరం, వాయిలసింగవరం ప్రాథమిక పాఠశాల ఎంపిక.



**కోదాడ(అనంతగిరి), జూన్ 11(నినాదం న్యూస్):** బెస్ట్ స్కూల్ అవార్డుల ఎంపిక కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న విషయం విధితమే. మండ లాల వారీగా ఎంపికలో భాగంగా అనంతగిరి మండ లంలోని ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేశారు. మండలంలోని జడ్పీహెచ్‌ఎస్ పాలవరం, వాయిలసిం గవరం ప్రాథమిక పాఠశాలు ఈఅవార్డుకు ఎంపికయ్యాయి. బెస్ట్ స్కూల్ అవార్డుల ఎంపికలో అనేక అంశాలు పరిగణించబడతాయి. సాధా రణంగా, విద్యా నైపుణ్యం, మౌలిక సదుపా యాలు, అధ్యాపక నాణ్యత, పాఠ్యేతర కార్యకలాపాలు, విద్యార్థుల సంతృప్తి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేస్తారు. జెడ్పిహెచ్ఎస్ పాలవరం ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య,వాయిలసింగవరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవసింగ్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఎంఈఓ శ్రీనివాస్ సమక్షంలో అవార్డులను బుధవారం అందుకున్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరందించేందుకు సమన్వయంతో పనిచేయాలి

### ప్రతి ఆవాసానికి స్వచ్ఛమైన తాగునీరు
### నీటి నాణ్యతను రెగ్యులర్‌గా పరీక్ష చేయాలి
### ఆర్థిక సలహాదారులు సంజిత్



**ఖమ్మం, జూన్11(నినాదం న్యూస్):** చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు సమన్వయంతో పని చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ, ఆర్థిక సలహాదారు సంజీత్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ, ఆర్థిక సలహాదారు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజలతో కలిసి ప్రధానమంత్రి కృషి సంచయి యోజన (పీ.ఎం.కే.ఎస్.వై), జల్ జీవన్ మిషన్ (జె.జెఎం) ప్రాజెక్టులపై ఇరిగేషన్, మిషన్ భగీరథ, సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించారు.ఖమ్మం జిల్లాలో పీ.ఎం. కే.ఎస్.వై. క్రింద చేపట్టిన వివిధ ప్రాజెక్టు పనుల పురోగతి వివరాలు, మిషన్ భగీరథ, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు వివరాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. జాయింట్ సెక్రటరీ సంజీత్ మాట్లాడుతూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే విధంగా ప్రాజెక్టుల పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన సహాయ, సహకారాలు అందించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో క్షేత్ర స్థాయి పర్యటనలో మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు సరఫరా చేసే నీటి నాణ్యత చాలా బాగా ఉందన్నారు. ప్రతి ఆవాసానికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని, ప్రజలకు సరఫరా చేసే మంచినీటి నాణ్యత ను గ్రామ పంచాయతీ పరిధిలో రెగ్యులర్ గా పరీక్ష చేసేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు రావడం వల్ల రైతులకు వచ్చిన అదనపు ఆదాయం, సాగు పద్ధతులలో మార్పు, మారిన పంటలు వంటి అంశాలపై స్టడీ చేసి రిపోర్టు అందించాలని ఆయన సూచించారు. ఖమ్మం జిల్లా పరిధిలో నీటిపారుదల ప్రాజెక్టు సాగునీరు సరఫరా కోసం పెండింగ్ పనులు ఏమైనా ఉంటే వాటిని పూర్తి చేసేందుకు కేంద్రం సహకరిస్తుందని, కేంద్రం నుంచి ఎటువంటి సహాయం కావాలో ప్రణాళికలు తయారు చేసి ప్రతిపాదనలు అందించాలని కోరారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 7 లక్షల 70 వేల ఎకరాల వ్యవసాయ భూమికి గాను, 4.5 లక్షల ఎకరాలకు నీటిపారుదల వ్యవస్థ క్రింద ఆయకట్టు ఉందని అన్నారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం గత ఏడాది 5వేల నుంచి 35 వేల ఎకరాలకు పెరిగిందని, జిల్లాలో 3 ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఖమ్మం జిల్లాలో స్టోరేజ్ వాటర్ లేవని, కేవలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఆయకట్టు స్థిరీకరణ చేసేందుకు, నూతన ఆయకట్టు సృష్టించేందుకు ప్రస్తుతం గోదావరిపై సీతారామ ఎత్తిపోతల పథకం పనులు జరుగుతున్నాయన్నారు. సమావేశంలో సి.జి.డబ్ల్యూ.బి. టెక్నికల్ అధికారి టి. మాధవ్, సి.డబ్ల్యు.సి. టెక్నికల్ అధికారి రూపేష్, ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ డి.వి. రమేష్ బాబు, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎన్. శివధర్మ తేజ, మిషన్ భగీరథ ఎస్.ఈ. శేఖర్ రెడ్డి, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, నీటి పారుదల శాఖ ఇంజనీర్లు, మిషన్ భగీరథ, వ్యవసాయ శాఖ అధికారులు,అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్

# కనిపించటం లేదు

### బీజేపీ శాసనపక్ష ఉపనాయకులు ఎమ్మెలే పాయల్ శంకర్




**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 11 (నినాదం న్యూస్) :** భవిష్యత్ లో రాష్ట్రంలో బీఆర్ ఎస్ పార్టీ ఉండదని, ఆస్తుల గొడవలతో పార్టీ కూరుకు పోయిందని బీజేపీ శాసనపక్ష ఉపనాయకులు ఎమ్మెలే పాయల్ శంకర్ వ్యాఖ్యనించారు. జిల్లా బీజేపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం విషయంలో తప్పులు చేసిన వాళ్లకు శిక్ష పడాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం కమిషన్ విచారణ పై అనుమానాలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్, బీఆర్ ఎస్ పార్టీ లు కలిసి డ్రామా ఆడుతున్నట్లు అనుమానం ఉందన్నారు. కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం అవినీతిపై సీబీఐ తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.కాళేశ్వరం కమీషన్ డబ్బులు విదేశాలకు వెళ్లినట్లు సమాచారం ఉందన్నారు. కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు కనిపించటం లేదని, అందుకే ఆ పార్టీ నేతలు ఏవేవో మాట్లాడుతున్నారన్నారు. దేశ రక్షణ వ్యవస్థపై దేశ ద్రోహుల్లా మాట్లాడటం బాధాకరమన్నారు. 11 ఏళ్లలో ప్రధాని మోదీ పరిపాలనలో దేశ రక్షణ వ్యవస్థ మరింత బలంగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం రూ. 10 లక్షల 50 వేల కోట్లు కేంద్రం విడుదల చేసిందన్నారు. ప్రజలు బీఆర్ ఎస్ పార్టీ ని బొంద పెట్టారని, కాంగ్రెస్ పార్టీని కూడా భూస్థాపితం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్ కర్ లక్ష్మీనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నాలు

### ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య




**ఖమ్మం,జూన్ 11(నినాదం న్యూస్):** నేడు కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగాన్ని భయభ్రాంతులకు గురిచేసి కార్పొరేట్లకు భారతదేశ వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్న ఈ చర్యలను రైతాంగం ముక్తకంఠంతో వ్యతిరేకించాలని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు అఖిలభారత ఐక్య రైతు సంఘం ప్రథమ సభ ఖమ్మంలో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సభలో ప్రారంభోత్సవం చేసిన గుమ్మడి నరస య్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో సంపదను సామ్రాజ్యవాదులకు అన్ని వర్గాల ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ప్రధానంగా కార్పొరేట్లు వ్యవసాయ రంగం మీద దృష్టి పెట్టినారు తమ లాభాల కోసం రైతన్నలను వ్యవసాయ రంగం నుండి దూరం చేయటానికి కుట్రపూరితంగా రైతాంగ వ్యతిరేక చట్టాలు చేస్తున్నారు వ్యతిరేకించిన రైతాంగం పై అమానుష దాడులు చేస్తారు చేస్తున్నారు కగారు పేరుతో పేరుతో ఆదివాసీలను అమానుషంగా చంపుతున్నారు నేడు కార్పొరేట్లకు దేశ సంపదను కట్టబెట్టడానికి అన్ని వర్గాల ప్రజలపై హిందూ మతం దాడులు చేస్తున్నారు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ పోరాడాలి అందుకు మీరైతాంగం మీ హక్కుల తో పాటు దేశ ప్రజల హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు ఇంకా ఈ సభలో అఖిల భారత ఐక్య రైతు సంఘం తెలంగాణ అధ్యక్షులు రంగయ్య సంగం ప్రణాళిక నిబంధ నిబంధనలను వివరించారు ఇంకా ఈ సభలో రైతు సంఘం సీనియర్ నాయకులు గుర్రం అచ్చయ్య ప్రసంగించారు ఈ మహాసభకు అధ్యక్ష వర్గంగా మలీదు నాగేశ్వర రావు కమ కమిటి నాగేశ్వరరావు ఒగ్గు నాగిరెడ్డి వ్యవహరించినారు. ఈ మహాసభ రైతాంగ సమస్యలపై 18 తీర్మానాలు ఆమోదించింది నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నది నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మలీదు నాగేశ్వరరావు కోలేటి నాగేశ్వరరావు ఎన్నికైనారు మహాసభలో 18 మంది జిల్లా కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.

# ఆపద మిత్రలకు విపత్తులు ఎదుర్కోవడంపై శిక్షణ



**ఖమ్మం, జూన్ 11(నినాదం న్యూస్):** ఆపద మిత్రలకు విపత్తులు ఎదుర్కోవడంపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు బుధవారం జెడ్పీ సమావేశ మందిరంలో ఎన్.డి.ఆర్.ఎఫ్. సభ్యులు ఆర్. మాధిలేటి ఆధ్వర్యంలో శిక్షణ అందించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో విపత్తులు సంభవించినప్పుడు ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. వరదలు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అందుబాటులో ఉన్న వనరులతో ఏ విధంగా బయటపడవచ్చు, సిపిఆర్ ఎలా చేయాలి, దాని ప్రాముఖ్యత వంటి అంశాలను పూర్తిస్థాయిలో వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆపద మిత్రలు, గ్రామీణ అభివృద్ధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టూ వీలర్ పై బడి బాట ప్రచార కార్యక్రమం

### అభినందించినకలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం జూన్ 11(నినాదం న్యూస్):** టూ వీలర్ వాహనంపై బడిబాట కార్యక్రమాన్ని వివరిస్తూ ప్రచారం చేస్తున్న కల్లూరు మండలం చెన్నూరు గ్రామ ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. సుధాకర్‌ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందించారు.బుధవారం కల్లూరు మండలం ఓబుల్ రావు బంజర గ్రామంలో పర్యటించి మూతబడిన ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పునః ప్రారంభించి తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డుపై టూ వీలర్ వాహనం ద్వారా ప్రచారం నిర్వహిస్తున్న ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడిని గమనించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అమ్మ ఒడి ప్రభుత్వ బడి, మీ పిల్లలను మీ ఊరి ప్రభుత్వ బడి లోనే చేర్పించండి అనే మంచి నినాదంతో వినూత్న రీతిలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది పిల్లలు చేరేలా చూడాలని కలెక్టర్ సూచించారు.

# ఊష్ గోల్డెన్ చాంపీయన్ మహ్మద్ ఇమ్రాన్ అలీఖాన్‌కు సన్మానం




**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 11 (నినాదం న్యూస్) :** రష్యాలో 2025 నిర్వహించిన ఇన్ మాస్కో ఉష్ స్పోర్ట్స్ చాంపియన్ లో నవీపేట మండల వాసి మహమ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్ బంగారు పథకాన్ని సాధించడం ఆనందదాయకమని నవీపేట్ మండల తహసిల్దార్ వెంకటరమణ అన్నారు. నవీపేట్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గోల్డెన్ తెలంగాణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉష్ పోటీలో బంగారు పతకం సాధించిన మహమ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్ కి మండల ఎమ్మార్వో వెంకటరమణ, మండలానికి చెందిన పలువురు పెద్దలు బుధవారం శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ నవీపేట మండలం ఫతేనగర్ గ్రామానికి చెందిన మహమ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్ రష్యాలో నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ విభాగం కు చెందిన ఉషు చాంపియన్షిప్ లో 17 దేశాలకు చెందిన 58 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొనగా మహమ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్ అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాన్ని సాధించడం దేశానికి గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షులు పర్వేజ్ అహ్మద్ మాట్లాడుతూ ఒక మారుమూల గ్రామమైన ఫతేనగర్ నుండి అంతర్జాతీయ స్థాయికి వెళ్లి అక్కడ క్రీడల్లో గెలుపొందడం, భారతదేశానికే గర్వకారణం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు బంగారు పతకం సాధించిన ఇమ్రాన్ ఆలీ ఖాన్ కు సహాయ సహకారాలు అందించాలని కోరుతానన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఇమ్రాన్ అలీ ఖాన్ కు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వలు ప్రోత్సహించి మునుముందు మరెన్నో పథకాలు సాధించేందుకు సహకరించాలన్నారు. అనంతరం బంగారు పతకం గ్రహీత ఇమ్రాన్ అలీ ఖాన్ మాట్లాడుతూ నా విజయానికి కారణం తన తండ్రి సర్ఫరాజ్ ఖాన్ అని ఆనందభాష్పాలతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. తన కోచ్ మొహమ్మద్ ఉమర్ బేసిక్ కోచ్ ను అందించగా అనంతరం పటియాలలో పూర్తి కోచింగ్ తీసుకున్నానని వివరించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తనకు ఏదైనా ఉద్యోగ భరోసాతో పాటు ప్లేయర్గా, కోచ్ గా అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ తెలంగాణ సంక్షేమ సంఘం అధ్యక్షులు తహర్బిన్ జాఫర్, ఎంఏ సుభాన్ , జన వికాస్ సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు తెడ్డు పోశెట్టి, టిఆర్ఎస్ నాయకుడు మహమ్మద్ రఫీక్, ఎన్ఆర్ఐ కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్వేజ్ అహ్మద్ , ఫతేనగర్ గ్రామస్తులు స్థానిక యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడీలో చిన్నారులకు చదువుతోపాటు పోషణ

### అమ్మ మాట అంగన్వాడి పాట ప్రారంభోత్సవంలో కలెక్టర్ ప్రావీణ్య





**భీమదేవరపల్లి, జూన్ 11 (నినాదం న్యూస్):** ఐదేళ్ల లోపు ఉన్న చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని హనుమకొండ కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూర్‌లోని ఐదో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో అమ్మ మాట-అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు.అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న చిన్నారుల తల్లులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.చిన్నారులు పాటలు, నేర్చుకున్న పాఠ్యాంశాలను చెప్పారు.అంగన్వాడీ టీచర్ శోభారాణి అంగన్వాడీ పాఠశాలలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుశాతాన్ని పెంచేందుకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల నమోదు శాతాన్ని పెంచేందుకు అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 0-5 సంవత్సరాల చిన్నారులు అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చదివే చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు చదువుతోపాటు సరైనపోషణ ఆహారాన్ని అందిస్తున్న ట్లు చెప్పారు. పాఠ్య పుస్తకాలు ప్రభుత్వం పంపిణీ చేస్తున్నామన్నారు.చిన్నారులు ఇష్టపడే పౌష్టికాహారాన్ని అంగన్వాడీ కేంద్రాలద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి టీచర్లకు వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.చిన్నారుల అసలైన బరువును అంగన్వాడీ టీచర్లు తెలియజేయాలన్నారు. అసలైన బరువు తెలిస్తే వాళ్లకు పౌష్టికాహారం ఎంత అందిం చవచ్చు అనేది తెలుస్తుందన్నారు. పిల్లల బరువు, ఎత్తు గురించి అంగన్వాడి టీచర్లు,చిన్నారుల తల్లిదం డ్రులు దృష్టి పెట్టాలన్నారు. సమావేశం అనంతరం అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు.అంగన్వాడి కేంద్రం ఆవరణలో కలెక్టర్ మొక్క నాటి నీళ్లు పోశారు. ఇదే ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫామ్స్ కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

### టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో డిఈవోకి వినతి



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 11(నినాదం న్యూస్) :** జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో 50% ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి డబ్ల్యూజెఎఫ్) ప్రతినిధులు కోరారు. బుధవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిఇఓ అశోక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీడబ్లుజేఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భాస్కర్, రామచందర్ లు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా విలేకరులు పనిచేస్తుంటారని తెలుపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరింపజేయడంలో జర్నలిస్టు లు కీలక పాత్ర పోషిస్తారన్నారు. అలాంటి జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో తమ కుటుంబాలను నెట్టుకొస్తున్నారని కావున ప్రైవేట్ విద్యా సంస్థలలో, కార్పోరేట్ స్కూళ్లలో చదువుకునే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50% రాయితీ కల్పించాలని కోరారు. అయితే గతంలో విద్యాశాఖ నుంచి ఫీజు రాయితీ కల్పించాలని ఉత్తర్వులు వెలువడ్డపటికి కొన్ని ప్రైవేటు స్కూలు రాయితీ కల్పించలేదని డీఈవో దృష్టికి తీసుకొచ్చారు. డీఈవో స్పందిస్తూ ఫీజు రాయితీ కల్పిస్తామని తెలిపారు. రాయితీ ఇవ్వని విద్యాసంస్థల పై తమ దృష్టికి తీసుకువస్తే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, జిల్లా ప్రతినిధులు పరమేశ్వర్, మధు, కృష్ణ పాల్గొన్నారు.

# పెట్టుబడి సాయం అందేనా.?

- అన్నదాతకు తప్పని పెట్టుబడి సాయం తిప్పలు...
- ఐదెకరాలకే పరిమితమైన రైతు భరోసా నిధులు



**కోదాడ,జూన్ 11(నినాదం న్యూస్):** సేద్యంకు చేతి అందాల్సిన పెట్టుబడి సహాయం అదును దాటి సీజన్ గడిచిపోయినా రైతు భరోసా నిధులు అసంపూర్తిగానే పంపిణీ జరిగింది.గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు బంధు పథకం కింద సీజనకు ముందే ఎకరాకు రూ.5. వేల చొప్పున పెట్టుబడి సహాయం అందించింది. తాము అధికారంలోకి వస్తే పెట్టుబడి సహాయంను ఎకరాకు రూ.5 వేల నుంచి రూ.7500లకు పెంచి రైతు భరోసా పథకం కింద అన్నదాతలకు కాంగ్రెస్ ప్రభుత్వం బరోసా కల్పిస్తామన్న హామీలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి. ఎకరాకు రూ.7500కు బదులు రూ.6వేలకు పెంచి అదికూడా అసంపూర్తిగానే పంపిణీ జరిగింది. యాసంగ్ పంట కోతలు ముగిసి రెండు మాసాలు గడిచిపోతున్నా పెండింగ్లో ఉన్న రైతు బరోసా నిధుల పంపిణీపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన కరువైంది.ఇదిలా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం రైతు సంకీర్ణమే తమ ప్రభుత్వ లక్ష్యమని, రైతు బంధు స్థానంలో రైతు బరోసా పథకానికి పచ్చ జెండా ఊపి జనవరి 26, 2025న పైలెట్ గ్రామాల కింద ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎంపికైన 71 రెవిన్యూ గ్రామాల్లో ఎన్ని ఎకరాల భూములు ఉన్నా అదే రోజు సాయంత్రం రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి. మిగిలిన రెవిన్యూ గ్రామాల పరిధిలోని అన్నదాతలు రైతు బరోసా నిధుల కోసం చెప్పులు అరిగేలా నిత్యం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నా కనికరించే నాధుడే కరువయ్యాడు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పైలెట్ గ్రామాల్లో రైతు బరోసా నిధులకు పచ్చ జెండా ఊపితే యాదాద్రి భువనగిరి జిల్లాలో 17578 మంది రైతులకు గాను రూ.26.95 కోట్లు, నల్లగొండ జిల్లాలో 35568 మంది రైతులకు గాను రూ.46.13 కోట్లు, సూర్యాపేట జిల్లాలో 29352 మంది రైతులకు గాను రూ.37.84 కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసింది. మిగిలిన గ్రామాల్లో రైతు భరోసా నిధులను ఆడపా..దడపాలుగా విడతల వారిగా జమ చేస్తుండటంతో ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలపై కర్తకులు నుంచి. తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం పైలెట్ గ్రామాల్లోని రైతులందరికీ ఎన్ని ఎకరాల భూములు ఉన్న ఏకకాలంలో ఒకేరోజు రైతు భరోసా నిధులు జమ చేసి మిగిలిన గ్రామాల రైతులకు విడతల వారిగా అది కూడా ఐదు ఎకరాల వరకే రైతుల ఖాతాలో జమ చేయడం వల్ల వ్యవసాయ రైతాంగం తీవ్ర ఆసంతృప్తిని వ్యక్తం చేస్తుంది. ప్రభుత్వం అసంపూర్తిగా ఆగిపోయిన రైతు భరోసా రైతుల ఖాతాల్లో జమ చేయడంతో పాటు ప్రస్తుత వానాకాలం సహాయం సీజన్కు ముందే రైతు భరోసా నిధులను రైతులు ఖాతాలు ఏ మేరకు ప్రభుత్వం జమ చేస్తుందో వేచి చూడాల్సిందే.

## ఏకరూప దుస్తులు పంపిణీ



**సూర్యాపేట (ప్రతినిధి జూన్ 11 (నినాదం న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠశాల ప్రారంభం రోజునే ఏకరూప దుస్తులను పంపిణీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంతో జిల్లా మహిళా పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఏకరూప దుస్తులను బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బి. శ్రీనివాస్ పాఠశాలల హెడ్మాస్టర్ లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలోని 43 ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన 3633 జతల దుస్తులను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ సత్య రావు ,ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్ ,గౌసుద్దీన్ ,టిఎంసి శ్వేత ,పొదుపు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకులకు గాయాలు



**గరిడేపల్లి,జూన్ 10(నినాదం న్యూస్):** గుర్తు తెలియని వాహనం ఢీ యువకులకు గాయాలైన సంఘటన గరిడేపల్లి మండలం కేంద్రంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీ సమీపంలో జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం గరిడేపల్లి గ్రామానికి చెందిన చిక్కుల నవీన్,ప్రధాని గణేష్ ఇద్దరి యువకులు బైక్ పై ప్రయాణిస్తూ వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే పడిపోవడం జరిగింది.గణేష్ కి రెండు కాళ్లు విరగగా,నవీన్ కి మోకాలు విరగడం జరిగింది. గమనించిన స్థానికులు ఒకరిని ఆటోలో,మరొకరిని అంబులెన్స్ లో ఎక్కించి మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## రైతు జరుపుకునే పండుగ ఏరువాక : కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి జూన్ 11 (నినాదం న్యూస్):** తెలుగు ప్రజలు జరుపుకునే వ్యవసాయ పండుగ ఏరువాక పౌర్ణమి అని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట నియోజకవర్గం ఆత్మకూర్ ఎస్ మండలంలోని నెమ్మికల్ గ్రామంలో నిర్వహించిన ఏరువాక పౌర్ణమి పూజల్లో పాల్గొని హలం చేతబట్టి పొలం దున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ...... విస్తారమైన వర్షాలతో నదులన్నీ నిండి పంట భూములలో సిరులు పండాలని రైతన్నలు ఎద్దులను నాగలిని పూజించి పొలం దున్నుతారని తెలిపారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవాలని జిల్లా రైతులు అధిక ధాన్యాన్ని పండించాలని ఆకర్షించారు.

## సమస్యపై స్పందించిన బీసీ వెల్ఫేర్ ఆఫీసర్



**నర్సంపేట, జూన్ 11 (నినాదం):** సమస్యపై స్పందించిన బిసి సంక్షేమ అధికారులపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు విద్యార్థిసంఘాల నాయకుడు బోట్ల నరేష్ బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ నల్లబెల్లి మండల కేంద్రం లోని బీసీ హాస్టల్ శిథిలా వ్యవస్థకు చేరుకోవడం జరిగిందన్నారు.విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం బీసీ సంక్షేమ జిల్లా అధికారి పుష్పలత మేడం ద్వారా జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు.సమస్యపై వెంటనే స్పందించి మండల కేంద్రంలోని ఉన్న బిసి హాస్టల్ బిల్డింగ్ పరిశీలించాలని ఆదేశించారన్నారు.కలెక్టర్ ఆదేశాంతో ఎంపీడీవో కార్యాలయం ప్రక్కన ఉన్న హాస్టల్ ను బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రాకేష్ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది.స్థానిక జిల్లా ఆఫీసర్ దృష్టికి తీసుకువెళ్లి విద్యార్థులకు న్యాయం చేయాల్సిందిగా చర్యలు తీసుకుంటామని రాకేష్ తెలిపారు.సమస్యపై స్పందించిన బీసీ వెల్ఫేర్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు విద్యార్థి సంఘాల నాయకులు బొట్ల నరేష్ శనిగరపు రాజేంద్రప్రసాద్, పులి రమేష్ తెలిపారు.

## ఆయిల్ పామ్ గెలల సేకరణతో.. రైతులకు అధికలాభాలు

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, జూన్ 11(నినాదం):** ఆయిల్ ఫామ్ గెలల సేకరణతో రైతులు అధిక లాభాలు సాధించవచ్చని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డిఅన్నారు.నర్సంపేట పట్టణంలో రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ వరంగల్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆయిల్ ఫామ్ గెలల సేకరణ కేంద్రాన్ని నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి బుధవారం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 100 లక్షల టన్నుల ఆయిల్ అవసరం ఉండగా,ప్రస్తుతం 22 లక్షల 48 వేల ఉత్పత్తి జరుగుతుందన్నారు. ఇంకా ఏటా 78 లక్షల టన్నుల ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇతర దేశాల నుండి ఆయిల్ దిగుమతి చేసుకోవడం జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ పంటలతో పాటు ఇతర పంటలను అంతర పంటగా వేసి ఏడాది పాటు లాభాలు గడించాలని సూచించారు. ఈ ప్రాంత రైతుల కోసం నెక్కొండ మండలం రెడ్లవాడలో ఐదు నెలల్లో ఆయిల్ ఫామ్ గెలల నుండి నూనె తీసే పరిశ్రమ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే దొంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద , ఆర్డీవో ఉమారాణి , ఎమ్మార్వో రవిచంద్ర రెడ్డి , నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ , నర్సంపేట సొసైటీ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి , రామ్ చరణ్ ఇండస్ట్రీస్ యాజమాన్యం, అధికారులు, రైతులు, పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో ఎంపిహెచ్‌డబ్ల్యు కోర్సులు ప్రారంభం



**చింతపల్లి, జూన్ 11 (నినాదం న్యూస్):** 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను నేటి నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి విద్యా సంవత్సరాన్ని నిర్వహించడానికి ప్రభుత్వం స్వీకారం చుట్టింది. అయితే ఇంటర్మీడియట్ లో అన్ని గ్రూపులను నిర్వహించడానికి భవన సౌకర్యం లేనందున కేవలం ఎంపి హెచ్ డబ్ల్యు. కోర్సును ప్రారంభించనున్నారు. ప్రస్తుతం ఆరు నుంచి పదవ తరగతి వరకు నిర్వహిస్తున్న కస్తూర్బా పాఠశాలలో ఇంటర్మీడియట్ ప్రారంభించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. అయితే భవన సౌకర్యం లేకపోవడంతో కేవలం ఎం పి హెచ్ డబ్ల్యు కోర్సులను ప్రారంభిస్తున్నట్లు తెలుస్తోంది. పదో తరగతిలో ఉత్తీర్ణత పొందిన వారు ఎం పి హెచ్ డబ్ల్యు కోర్సులో చేరవచ్చని, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వాసవి తెలిపారు. ఎం పి హెచ్ డబ్ల్యు కోర్సు కోసం 40 సీట్లు మాత్రమే ఉన్నాయని, ఇందుకోసం విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. అదేవిధంగా ఎం పి హెచ్ డబ్ల్యు కోర్సులను బోధించడానికి తాత్కాలిక పద్ధతిలో గెస్ట్ అధ్యాపకులుగా పనిచేయడానికి మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. అభ్యర్థులు ఎంఎస్సీలో నర్సింగ్ చేసి ఉండి, లేదా బీఎస్సీలో నర్సింగ్ చేసి పది సంవత్సరాల అనుభవం కలిగిన మహిళలు గెస్ట్ అధ్యాపకునిగా పనిచేయడానికి ఈనెల 18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. అదేవిధంగా ఆంగ్లము బోధించుటకు ఎమ్మే ఇంగ్లీష్ లిటరేచర్ తో పాటు బీఈడీ చేసి ఉన్న మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీహెచ్డబ్ల్యు కోర్సు చేయడానికి ఆసక్తి కలిగిన విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. వివరాల కోసం 9441342635 నెంబర్ కి ఫోన్ చేయాలని ఆమె తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారమే భూభారతి లక్ష్యం

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి జూన్ 11 (నినాదం న్యూస్):** గ్రామస్థాయిలో భూ సమస్యలను పరిష్కరించేందుకు భూ భారతి నూతన రెవెన్యూ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట మండలం కేసారం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడారు.భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవిన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమం జూన్ 20వ తేదీ వరకు కొనసాగుతుందని ఈ రెవెన్యూ సదస్సులో రైతులు పాల్గొని వారి భూ సమస్యల పరిష్కారం కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సమస్యలను ఈ చట్టం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు .భూభారతిలో అధికారులే రెవెన్యూ గ్రామాలకు వెళ్లి గ్రామ సభలు నిర్వహిస్తున్నారని అన్నారు. గతంలో ఏ సమస్య వచ్చినా జిల్లా కలెక్టర్ వద్దకు వచ్చేవారని ఈ కొత్త చట్టంతో తహసిల్దార్ వద్దనే ఎన్నో సమస్యలు పరిష్కరించే విధంగా చట్టం రూపొందించబడిందని పేర్కొన్నారు. అనంతరం సదస్సుకు హాజరైన ఉప్పు లింగయ్య అనే రైతు సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలోని చౌక ధరల దుకాణాన్ని, పల్లె తవ్వకాలను తనిఖీ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవ్ తహసిల్దార్ కృష్ణయ్య, ఆర్ఐ శ్రీధర్ ఇతరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థికసాయం




**మంగపేట, జూన్ 11 (నినాదం న్యూస్) :** మండలంలోని బాలన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని నీలాద్రిపేట గ్రామానికి చెందిన పశువుల కాపరి గాందెర్ల నాగేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మండలంలోని మల్లూరు గ్రామం కేంద్రంగా స్థాపించిన శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ మండల అధ్యక్షులు నూతలకంటి ఈశ్వర్ చందు ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు బుధవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ట్రస్ట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మండల అధ్యక్షులు నూతలకంటి ఈశ్వర్ చందు, సభ్యులు నూతులకంటి గౌరీశంకర్, పూసల నరసింహారావు, చెన్నూరు సాంబయ్య, గాంధర్ల నరసింహారావు, జాడి రవి, జాడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలి



**మంగపేట, జూన్ 11 (నినాదం న్యూస్) :** జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని ములుగు జిల్లా ఇన్చార్జిలు చాతాళ్ళ రమేష్ మాదిగ, తడుగుల విజయ్ మాదిగ పిలుపునిచ్చారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ, శంకర్ మాదిగ ఆధ్వర్యంలో మంగపేట మండల కేంద్రంలో బుధవారం ఎమ్మార్పీఎస్ ముక్యనాయకులసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చాతాళ్ళ రమేష్ మాదిగ, తడుగుల విజయ్ మాదిగలు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూలై 7న ప్రతి మండలం, ప్రతీ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆజెండా ఆవిష్కరణ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎం.ఎస్.పీ ములుగు జిల్లా అధ్యక్షులు, ములుగు మండల ఇంచార్జ్ మడిపల్లి శ్యామ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ళ సురేష్ మాదిగ, ఎల్పీ. ముత్యాలు మాదిగ, ఎల్పీ.శ్రీను మాదిగ, ఎల్పీ.సారయ్య మాదిగ, ఎల్పీ. సిద్దు మాదిగ, కీసర సుమంత్ మాదిగ,ఎల్పీ. చిన్న శ్రీను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**అల్వాల్ జూన్ 11( నినాదం న్యూస్):** పేద మధ్య తరగతి కుటుంబాల ఆడబిడ్డల పెండ్లికి ఆర్థికంగా ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మార్వో రాములు అన్నారు.తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన తహసిల్దార్ రాములు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అనివార్య కారణాలవల్ల హాజరు కానందున ఎమ్మార్వో రాములు చేతుల మీదుగా 90 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మార్వో రాములు మాట్లాడుతూ సకాలంలో అప్లికేషన్లు ఇచ్చి లబ్ధి పొందాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిబ్బంది, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి జూన్11( నినాదం న్యూస్):** సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. బుధ వారం నల్గొండ జిల్లా, నార్కట్ పల్లి మండలం, ఏపీ లింగోటం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ వారికున్న భూ సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఏవైనా భూ సమస్యలు ఉన్న ట్లయితే రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని, ఒకవేళ ఎవరైనా రెవెన్యూ సదస్సులకు హాజరు కాలేకపోతే, ఈనెల 20 వరకు నేరుగా తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించవచ్చని స్పష్టం చేశారు.ఎవరైనా ప్రభుత్వ భూములను అన్యక్రాంతం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ సదస్సులో భూములకు సంబంధించి అన్ని రకాల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, అందువల్ల వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పునరుద్ఘాటించారు. అంతకు ముందు కలెక్టర్ నార్కెట్ పల్లి మండల కేంద్రంలోని 2వ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి “అమ్మ మాట అంగన్వాడి బాట” కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన గర్భిణి స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలతో మాట్లాడి ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం, చిన్నపిల్లలకు పాఠశాల పూర్వ విద్యపై తీసుకుంటున్న చర్యలు వివరించారు. గర్భిణీ స్త్రీలు సమయానికి పరీక్షలు చేయించుకోవడంతో పాటు, పౌష్టికాహారం తీసుకోవాలని, లేనట్లయితే జన్యు లోపంతో పిల్లలు పుట్టే అవకాశాలున్నాయని, అంతే కాక పుట్టిన తర్వాత చనిపోయేందుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా మంచి పోషకాహారంతో పాటు, మెనులో ఎగ్ బిర్యానీ ని చేర్చడం జరిగిందని, దీనివల్ల ఆరోగ్యం బాగా మెరుగవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిన్న పిల్లలతో రైమ్స్ పాడించారు.జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, నార్కెట్పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరావు, సిడిపిఓ హరిత తదితరులు ఉన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్ యాదయ్య



**చింతపల్లి, జూన్ 11( నినాదం న్యూస్):** దేవరకొండ నుంచి హైదరాబాదుకు వెళ్తున్న ఒక మహిళా ప్రయాణికురాలు పోగొట్టుకున్న నగదు బంగారం వస్తువులను ఆ బస్సు కండక్టర్, డ్రైవర్లు తిరిగి ఆ మహిళకు అందజేసి నిజాయితీ చాటుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. దేవరకొండ ఆర్టీసీ డిపో కండక్టర్ దార యాదయ్య, డ్రైవర్ నజీరుద్దీన్ బస్సులో దొరికిన బంగారం, కొంత నగదు ఉన్న బాక్స్ ను డిపో అధికారులకు అందజేసి నిజాయితీ చాటుకున్నారు. దేవరకొండ- హైదరాబాద్ రూట్ లో నడుస్తున్న బస్సులో ఓ మహిళా ప్రయాణికురాలు చింతపల్లి నుంచి సంతోష్ నగర్ కు ప్రయాణిస్తూ బంగారి చెవి రింగులు(అర తులం), రూ.650 ఉన్న బాక్స్ ను మర్చిపోయి అలాగే దిగి వెళ్ళిపోయింది. బస్సులో ఒక బాక్స్ ను ప్రయాణికులు వదిలి వెళ్లారని గమనించిన కండక్టర్ యాదయ్య, డ్రైవర్ నజీరుద్దీన్ లు ఆ బాక్సును భద్రంగా దేవరకొండ డిపోలో అందజేశారు. ఆర్టీసీ ఏడీసీ ఉపేందర్, సెక్యూరిటీ సిబ్బంది సమక్షంలో విచారణ చేసి, బాక్సును పోగొట్టుకున్న ప్రయాణికురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. నిజాయితీ చాటుకున్న సిబ్బందిని ఆర్టీసీ అధికారులు అభినందించారు.బాధిత కుటుంబ సభ్యులు డిపో అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మేడిగడ్డ బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎంపీ గడ్డం వంశీ



**మహాదేవపూర్ / మహా ముత్తారం జూన్ 11 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ లో ఇటీవల ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను బుధవారం పెద్దపెల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీ కృష్ణ పరామర్శించాడు. మహాదేవపూర్ మండలంలోని అంబటి పెల్లి గ్రామానికి చెందిన పట్టిమధుసూదన్, పట్టి శివకుమార్, తోకరి రక్షిత్, కర్నాల సాగర్, మహా ముత్తారం మండలం కొర్లకుంట గ్రామానికి చెందిన రాహుల్, తీపి స్తంభంపల్లి గ్రామానికి చెందిన పండు కుటుంబాలను ఆయన పరామర్శించి మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం మరియు తన వ్యక్తిగతంగా అందుబాటులో ఉంటానని ఆయా కుటుంబ సభ్యులకు ధైర్యంచెప్పారు.ఆయన వెంట మేసినేని గోపాల్ రావు తో పాటు పలువురు ఉన్నారు.

## ఘనంగా డాక్టర్ వివేక్ జన్మదిన వేడుకలు



**డోర్నకల్/మరిపెడ జూన్ 11(నినాదం న్యూస్):** కిసాన్ పరివార్ సీఈవో బహుజన వాది డాక్టర్ వివేక్ జన్మదిన వేడుకలను మహబూబాద్ జిల్లాలోని డోర్నకల్,సిరోల్,కురవి, మరిపెడ,చిన్న గూడూరు, నరసింహుల పేట, దంతాలపల్లి మండల కేంద్రాల్లో మండల కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ హాస్పిటలల్లో రోగులకు పండ్లను,బ్రెడ్ ప్యాకెట్లను అందజేశారు.మండల కేంద్రాలలో కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు.బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన నిలబడే మంచి మనసున్న ప్రజా నాయకుడు, మహబూబాద్ జిల్లాలో విద్యా వ్యవస్థను మెరుగుపరచడానికి బహుజనవాది డాక్టర్ వివేక్ ఎంతో కృషి చేస్తున్నారని,పేద ప్రజల బాగోగులను ప్రత్యక్షంగా చూసి స్వయంగా వారి సమస్యలను అడిగి తెలుసుకుని తీరిచే ప్రజా నాయకుడిగా ఎంతో పేరు ప్రఖ్యాతలను ప్రజలలో సంపాదించుకున్నారు.


## పోల్‌టాక్స్ తగ్గించాలని ఎమ్మెల్యేకు వినతి



**నర్సంపేట, జూన్ 11 (నినాదం):** నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డికి నర్సంపేట డివిజన్ కేబుల్ ఆపరేటర్ల సమస్యలు(ఫోలటాక్స్) తగ్గించాలని బుధవారం వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాదవరెడ్డి మాట్లాడుతూ త్వరలోనే ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి తప్పకుండా కేబుల్ ఆపరేటర్స్ కు న్యాయం జరిగేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మేరుగు గంగాధర్ గౌడ్, చీకటి ఓదెలు గౌడ్,దుపటి కుమారస్వామి గౌడ్, వేణు గౌడ్,నర్సంపేట డివిజన్ కేబుల్ ఆపరేటర్స్ పాల్గొనడం జరిగింది.

## మీసేవ కేంద్రాల ద్వారా ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలి

- ఈడిఎం శ్రీకాంత్



**భూపాలపల్లి, జూన్ 11 (నినాదం న్యూస్):** మీ సేవా కేంద్రాల ద్వారా ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని ఈడీఎం శ్రీకాంత్ తెలిపారు.బుధవారం చిట్యాల మండలంలో మీ సేవా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీ సేవా కేంద్రాల ద్వారా అందించే సేవలు, సౌకర్యాలను పరిశీలించారు. మీ సేవా కేంద్రాల నిర్వాహకులు సమయ పాలన పాటించాలని, మీ సేవా కేంద్రాల అందించే సేవలకు ప్రభుత్వం నిర్దేశించిన రుసుము మాత్రమే తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఏవైనా సమస్యలున్నట్లయితే సంబంధిత అధికారులకు తెలియచేయాలని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాలు ప్రధాన విధి అని అన్నారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించిన ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ సేవా కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా మీ సేవా కేంద్రాలకు సేవల కోసం వచ్చిన ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజు రాయితీ

- జిల్లా విద్యాధికారి విజయ కుమారిని కోరిన (టీయూడబ్ల్యూ జేఎఫ్) నాయకులు



**మేడ్చల్ మల్కాజిగిరి, జూన్11(నినాదం న్యూస్):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీ కల్పించాలని విద్యాశాఖ అధికారి విజయ కుమారి కి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మేడ్చల్ మల్కాజిరి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఆర్థిక పరిస్థితి అందరికీ తెలుసు. పత్రిక రంగాన్ని నమ్ముకుని పని చేస్తున్న జర్నలిస్టులు ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నారు. కాబట్టి జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో వీలైనంత ఎక్కువగా రాయితీ ఇప్పించవలసిందిగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కోరుతున్నది. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరం కూడా మీరు మా జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలలకు ఈ విషయమై ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరారు. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి సానుకూలంగా స్పందించారు. వెంటనే ఉత్తర్వులు జారీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్, జిల్లా కోశాధికారి బెలిదే అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు జి రోజా రాణి, నాయకులు గడ్డమీద అశోక్, పిట్ల శంకర్, ఏ. గోవిందరావు, సంజీవ్ కుమార్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ



**నాచారం, జూన్ 11 (నినాదం న్యూస్)** : మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ఉప్పల్ నియోజకవర్గ లో మైనార్టీలకు మంచి రోజులు వచ్చాయని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా మల్లాపూర్ డివిజన్ మైనారిటీ లబ్ధిదారులకు ఉచిత కుట్టు మెషిన్లను పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా మైనారిటీ సోదరీమణులు తమకు అండగా నిల్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప్పల్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.

# మురికివాడల్లో.. ఇందిరమ్మ ఇండ్ల పథకం

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధికారుల సమావేశంలో అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

**మేడ్చల్ మల్కాజ్‌గిరి, జూన్11(నినాదం న్యూస్):** జిల్లా ప్రభుత్వ భూములలో ఉంటున్న నిరుపేదలకు పక్కా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇచ్చేందుకు స్లమ్స్ ను గుర్తించి నివేదికలు సమర్పించాలని జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా తహసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు సమన్వ యంతో పని చేయాలని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి అదనపు కలెక్టరు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో ఉన్న మురికివాడలలో ఉన్న ఇళ్లను ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద వాటిని తిరిగి నిర్మిం చేందుకుగాను స్థలాలను గుర్తించేందుకు తహసీల్దార్లను, మున్సిపల్ కమీషనర్లు సమన్వయంతో పనిచేసి నివేదిక సమర్పించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద శిథిలావస్థలో, ఇరుకుగా ఉన్న ఇళ్లను పునరాభివృద్ధి చేసేందుకు గాను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ప్రతి మున్సిపాలిటిలలో వార్డులలో ఉన్న స్లమ్ ఏరియాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ



భూములలో మురికివాడలలో ఉన్న ఇళ్లను గుర్తించి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆ కుటుం బాల సమ్మతితో నివేదికలు తయారు చేసి ఈ నెల 13వ తేదిలోగా నివేదికలు అందించాలని తెలిపారు. సర్వేలో, ప్రజలను ఒప్పించడంలో స్థానిక నాయకులను భాగస్వాములను చేయాలన్నారు. భవిష్యత్తులో అన్ని మురికివాడల నివాసితులకు అన్ని సౌకర్యాలతో పాటు గౌరవప్రదమైన గృహాలను అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ హౌజింగ్ ఈఈ రమణమూర్తి, తహసీల్దార్లు,



మున్సిపల్ కమీషనర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ఎక్కువగా వాడొద్దని తల్లి మందలింపు

- అదృశ్యమైన కుమార్తె
- పీఎస్‌లో ఫిర్యాదు చేసిన తల్లి



**జవహర్‌నగర్, జూన్ 11 (నినాదం న్యూస్):** తరచుగా ఫోన్ వాడొద్దని తల్లి మందలించడంతో కోపంతో కుమార్తె ఇంటి నుండి బయటకి వెళ్లి అదృశ్యమైంది. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి జమ్మిగడ్డలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌ఓ సైదయ్య తెలిపిన కథనం ప్రకారం కాప్రా మండల పరిధి జమ్మిగడ్డలోని జై జవాన్ కాలనీలో కేశవ్ కదర, భార్య చంద్ర కదర కుమార్తెతో కలిసి నివసిస్తున్నారు. వీరికి ముగ్గురు కుమార్తెలు ఇద్దరు కుమారులకు వివాహాలు కాగా చిన్న కుమార్తె లాలీతో కలిసి ఉంటున్నారు. ఈనెల 11న లాలి( 20) ఇంట్లో చెప్పకుండా బయటికి వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు. దీంతో ఆమె ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఫోన్ తరచుగా వాడొద్దని తల్లి మందలించడంతోనే లాలి ఇంటి నుండి బయటకు వెళ్లిపోయి ఉండొచ్చని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం

**అల్వాల్, జూన్, 11(నినాదం న్యూస్):** లైన్స్ క్లబ్ ఆఫ్ మేడ్చల్ ఆధ్వర్యంలో విజయ గణపతి దేవాలయం అల్వాల్ ప్రాంగణంలో ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని అల్పాహారం బాటసారులకు అందజేశారు. ప్రతి పౌర్ణమి రోజు అల్పాహారం అందజేయుట లక్ష్యం పెట్టుకుంటున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లైన్స్ క్లబ్ మెంబర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ బాలసుధన్ ,శ్రీధర్ రెడ్డి, ఈ నాజ్, సిమర్జిత్ సింగ్ , శ్రీనివాస్ రెడ్డి , అరవింద్ , సురేందర్ రెడ్డి డింపుల్ తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రతే.. నగర పాలక సంస్థ ప్రథమ కర్తవ్యం





- జేఎంసి కమిషనర్ వసంత

**జవహర్‌నగర్, జూన్ 11 (నినాదం న్యూస్):** పరిసరాల పరిశుభ్రతే నగరపాలక సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి నగరపాలక సంస్థ అభివృద్ధికి పాటుపడాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వసంత పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వంద రోజుల కార్యాచరణ(యాక్షన్ ప్లాన్) ప్రణాళికలో భాగంగా బుధవారం కార్పొరేషన్ పరిధిలోని 17 వ డివిజన్ వైయస్సార్ నగర్ కాలనీ, నందమూరి నగర్, శాంతినగర్ తదితర ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ వసంత ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రజలు పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన పెంచుకోవాలని ప్రజలు తడి చెత్త పొడి చెత్తను వేరు చేయడం ఎలాగో తెలుసుకొని తడి పొడి చెత్తను వేరువేరుగా తగిన డబ్బాలలో వేయాలని సూచించారు. కాలనీలలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని వీధి కుక్కలని పట్టడానికి ప్రత్యేక బృందం అందుబాటులో ఉందని వారి సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ వర్షాకాల సీజన్లో ప్రజలు వ్యాధుల పట్ల అప్ర మత్తంగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులు రాకుండా నిరోధించవచ్చునని, శుభ్రతా పరిశుభ్రత పట్ల ప్రజలు జాగ రుతతో వ్యవహరించాలని సూచించారు. అనంతరం మహిళా సంఘాల వారికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ మాధవాచారి, సానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణప్ప, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సందీప్, మున్సిపల్ సిబ్బంది, వైయస్సార్ నగర్ కమిటీ సభ్యులు, అధ్యక్షుడు ఎండి. జావిద్ పాషా, స్వామి, ఐలయ్య, మాలాద్రి, గిరి, రాజు, శ్రీకాంత్, సంతోష్, శారద, కవిత, అంజలి, విక్టోరియా, జ్యోతి, సుజాత, లక్ష్మి, తదితర కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యను సేవా దృక్పథంతో అందించాలి

- నూతన ఎంఎస్ హై స్కూల్‌ను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూన్ 11 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం125 డివిజన్ పీపీ నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ రషీద్ కుమారుడు సయ్యద్ ఇమ్రాన్ నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్ఎస్ హై స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ విద్యను వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో అందించాలని సూచించారు. విద్య అనేది అందరికీ అందుబాటులో ఉండాలి కానీ ఆర్థికంగా అభివృద్ధి చెందిన కొందరికే కార్పొరేట్ విద్య అందించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మ రెడ్డి, జై రామ్, శ్రీ లక్ష్మి వెంకటేశ్వరా స్వామి ఆలయ చైర్మన్ నరేందర్ రెడ్డి, డైరెక్టర్ బుచ్చి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎం. డి లాయక్, గణేష్ మరియు గఫ్ఫార్, అజయ్, అమీర్ అలీ పాల్గొన్నారు.



## కేసీఆర్ వెంటే మేము



**కుత్బుల్లాపూర్, జూన్ 11 (నినాదం న్యూస్) :** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన జస్టిస్ పీసీ గోష్ కమీషన్ విచారణకు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరఉతున్న నేపథ్యంలో గులాబీ దళపతికి మద్దతుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో బిఆర్కే భవన్ కు తరలివెళ్లారు. న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి బిఆర్కే భవన్ వరకు భారీ సంఖ్యలో ఎమ్మెల్యేలు, ఎంపిలు, నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కు చెందిన పలువురు కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## మచ్చ బొల్లారం డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా..

- కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, జూన్ 11( నినాదం న్యూస్):** మచ్చ బొల్లారం డివిజన్ నుఆదర్శవంతంగా తీర్చి దిద్దుతానని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. డివిజన్ మచ్చ బొల్లారంలోని రాయల్ ఎన్క్లేవ్ లో రోడ్ నెంబర్ 2 ,6 లకు 49.5 లక్షల వ్యయంతో కూడిన సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ కాలనీవాసులు కార్పొరేటర్ మాట్లాడుతూ మచ్చ బొల్లారం డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని అన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో అభివృద్ధి చేస్తానన్నారు. మౌలిక వసతులు కల్పించి డివిజన్ ను అగ్రగామిగా నిలబెట్టుట తన ముందున్న కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు శ్రీనివాస్ రెడ్డి, అశోక్ ,నరసింహారెడ్డి, కొండారెడ్డి ,రాజిరెడ్డి, మహిపాల్, రాజు ,రామలింగం స్వప్న , మల్లేశ్వరి , వీణ రాణి, ప్రవళిక , శిరీష సునీత ,శ్రీదేవి, గీతారాణి డివిజన్ ప్రెసిడెంట్ బొబ్బిలి సురేందర్ రెడ్డి ,లడ్డు, స్వామి కొండల్ రెడ్డి ,వెంకటేష్ గౌడ్ ,వివి రావు ,వెంకటేష్ దేవేందర్ ,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మాన్సూన్ పనులు హైడ్రాకు వద్దు

- కార్పొరేటర్ శ్రావణ్



**అల్వాల్, జూన్ 11 (నినాదం న్యూస్):** జిహెచ్ఎంసి కమీషనర్ కర్ణన్‌ను బీజేపీ కార్పొరేటర్లు శ్రవణ్, శ్రీవాణి, మహేందర్ కలిసి మాన్సూన్ పనులను పూర్తిగా హైడ్రా కు వదలడం పై అభ్యంతరం వ్యక్తం చెసారు. ఎమర్జెన్సీ లో చెట్లు కూలినా, నాలా లో ప్రజలు పడినా, వరద సమస్య లలో జిహెచ్ఎంసి ట్రాక్టర్ టీమ్స్ అద్భుతంగా పని చేశాయని ఎటువంటి అవగాహనా లేని హైడ్రా కివ్వడం వల్ల సమన్వయ లోపం తల్లేత్తు తుందని కార్పొరేటర్ శ్రావణ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. నగర్ లో ఇంకుడు గుంతల నిర్మాణం పై శ్రద్ధ వహించి యుద్ధ ప్రాతిపథకనా చెప్పటాలని కోరారు. చెరువుల వద్ద నిర్మాణాల పైన శ్రద్ధ వహించాలని, మురుగు నీటి డైవర్షన్ ద్వారా మాత్రమే దోమల నియంత్రణ సాధ్యమని కమీసినర్ కు కార్పొరేటర్ శ్రావణ్ తెలిపారు. వెంటనే హైడ్రా జిహెచ్ఎంసి కార్పొరేటర్లకు మొన్సూన్ పై సమన్వయ సమేశం ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేసారు. దీని పై కమిసినర్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు కూడా హైడ్రా తో కలిసి మొన్సూన్ సమస్యలపై పని చేస్తారని, త్వరలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని కార్పొరేటర్ శ్రావణ్ తెలిపారు.

## పేదల ఆరోగ్య రక్షణకు పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి



**కుత్బుల్లాపూర్, జూన్ 11 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 – రంగారెడ్డి నగర్ డివిజన్ పంచశీల కాలనీ ప్రాంతానికి చెందిన మధుస్మిత జెన (25) కేరాఫ్ జెన సురేంద్ర కుమార్ ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు మధుస్మిత జెన కు 1.40 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. బుధవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బాధితులకు కార్పొరేటర్ విజయశేఖర్ గౌడ్ బాధిత కుటుంబసభ్యులకు ఎల్వోసీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పేదల ఆరోగ్య రక్షణకు సీఎం సహాయనిధి పెన్నిధిగా ఉపకరిస్తుందని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధి పథకమును సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్ వివరించారు.

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనరల్ సెక్రటరీగా ఎన్నికైన జగదీశ్వర్ గౌడ్‌కు అభినందనల వెల్లువ..



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనరల్ సెక్రటరీగా ఎన్నికైన జగదీశ్వర్ గౌడ్ కు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు నుండి అభినందనలు వెల్లువెత్తాయి. బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టిపిసిసి జనరల్ సెక్రటరీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబెర్ వి. జగదీశ్వర్ గౌడ్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనరల్ సెక్రటరీగా ఎన్నికైన సంధర్బంగా టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సంధర్బంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని అన్నారు. ఎల్లవేళలా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు, నాయకులను కలుపుకుంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పునరంకితమవుతానని అన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన ఈ అవకాశం నాలో బాధ్యతను, నిబద్ధతను మరింత పెంచాయన్నారు. కాంగ్రెస్ పార్టీ పురోగతి కోసం అలుపులేకుండా పనిచేసేలా నాలో ఉత్సాహం నింపినందుకు కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అనుమానమే పెనుభూతమై...

- భార్యను హత్యచేసిన భర్త
- కాపుకాసి రాడ్డుతో తలపై కొట్టడంతో అక్కడికక్కడే మృతి





**జవహర్‌నగర్, జూన్ 11 (నినాదం న్యూస్):** అనుమానమే పెనుభూతమైకోపం పెంచుకున్న భర్త... పని ముగించుకొని ఇంటికి భార్య వెలుతుండగా దారికాచి రాడ్డుతో తలపై కొట్టడంతో తీవ్రగాయాలపాలై భార్య అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధి కార్మికనగర్లో చోటుచేసుకుంది. పోలీసులు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తమ్మిడి అశోక్(36). సౌందర్య(32), కుమారుడు. కుమార్తెతో కలిసి నివసిస్తుండేవారు. అశోక్‌పై గతంలో ఫోక్సో కేసు నమోదవ్వగా కుటుంబంతో కలిసి ఉండటం లేదు. భార్య సౌందర్య ఇళ్ళల్లో పారిశుధ్య పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. తాగుడుకు బానిసైన భర్త అశోక్ నిత్యం సౌందర్యను వేధింపులకు గురిచేస్తుండేవాడు. మంగళవారం దమ్మాయిగూలోని ఇళ్ళల్లో పని చేసుకుని కార్మికనగర్లోని ఇంటికి సౌందర్య వెలుతుండగా అశోక్ దారికాచి ఆమెను రాడ్డుతో తలపై కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. గమనించిన స్థానికులు సౌందర్యను హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే మృతి చెందిందని డాక్టర్లు తెలిపారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని గాంధీ దవాఖానాకు తరలించామని పోలీసులు పేర్కొన్నారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామన్నారు. ఈ మేరకు కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సిపిఐ మండల కమిటీ ఎన్నిక

- మండల కార్యదర్శిగా, సత్తిరెడ్డి సహాయ కార్యదర్శులుగా ఎండి మక్బూల్ వడ్ల మంజుల



**చేవెళ్ల జూన్ 11(నినాదం న్యూస్):** సిపిఐ చేవెళ్ల మండల కమిటీని చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో సిపిఐ మండల మహాసభలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో మండల మహాసభలలో సిపిఐ చేవెళ్ల మండల నూతన కమిటీని ఎన్నుకోగా, రెండవసారి మండల కార్యదర్శిగా ఏం సత్తిరెడ్డి సహాయ సహాయ కార్యదర్శులుగా ఎండి మక్బుల్ వడ్ల మంజులను ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకం ఉంచి నాకు రెండవసారి సిపిఐ మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు జిల్లా నాయకత్వానికి మండల నాయకత్వానికి ప్రజా సంఘాల నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పేద ప్రజలకు అండగా ఎర్రజెండా ఉంటుందని అదే మా ఎజెండా అని పార్టీ నిర్మాణం కోసం ప్రజాసంఘాల నిర్మాణం కోసం మేమందరం కష్టపడి పనిచేసి పేద ప్రజలకు కష్టజీవులకు కర్షకులకు రైతులకు ఏ సమస్య వచ్చినా అండగా నిలబడి పోరాడుతామని ఒక ప్రకటనలో తెలిపారు.

# వార్డు ప్రజల సంక్షేమమే ఆమె లక్ష్యం

- పదవి కాలం ముగిసిన ప్రజా సమస్యలపై పట్టింపు
- పొనగంటి శ్రీలత సంపత్ దంపతులను అభినందిస్తున్న ప్రజలు



**జమ్మికుంట, జూన్11 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డు మారుతి నగర్ లో ప్రజలు నడవడానికి రోడ్డు సక్రమంగా లేక రోడ్డుపై పిచ్చి మొక్కలు పెరగడంతో స్పందించిన తాజా మాజీ కౌన్సిలర్ పొన్నగంటి శ్రీలత సంపత్ ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్డు రిపేర్ చేయించి కాలనీ వాసుల కష్టాలను తీర్చారు. వివరాలలోకి వెళ్తే జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ల పదవీకాలం ఈ సంవత్సరం జనవరి 26 తో ముగిసింది. అయినప్పటికీ ఎనిమిదో వార్డు మారుతి నగర్ లో కొన్ని సమస్యలు ఉండగా స్పందించిన మాజీ కౌన్సిలర్ పో శ్రీలత సంపత్ వార్డు ప్రజల సమస్యను జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ దృష్టికి తీసుకువెళ్లి కాలనీ వాసుల సమస్యను పరిష్కరించారు. నడిచి వెళ్లడానికి కూడా ఇబ్బందిగా ఉందా రోడ్డు ను శుభ్రం చేసి రోడ్డుపై ఉన్న గుంత లలో మొరం నింపించి లెవెలింగ్ బ్లేడ్ మిషన్ తో శుభ్రం చేసి కాలనీ వాసుల కష్టాల కు తెరదించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ శ్రీలత సంపత్ మాట్లాడుతూ, పదవిలో ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుం టామని కాలనీవాసుల సమస్యలను ఎప్పటికప్పుడు తీరుస్తూ వారి అవసరాలకు అండగా ఉండడం మా లక్ష్యం అని అన్నారు. భవిష్యత్తులో 8వ వార్డు ప్రజలకు ఏ కష్టం వచ్చినా సమస్యలు పరిష్కరిస్తామని మా విజ్ఞప్తిని స్వీకరించి కాలనీవాసుల కష్టాలు తీర్చిన మున్సిపల్ కమిషనర్ అయాజ్ ఏ ఈ నరేష్ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ పథకాలు ప్రతి మహిళకూ చేరేలా చూడాలి

- పదాధికారుల శిక్షణ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, జూన్ 11(నినాదం న్యూస్) :** స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం నుండి వస్తున్న వివిధ రకాల పథకాలు ప్రతి మహిళకూ చేరేలా గ్రామ సంఘం పదా ధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తిమ్మాపూర్ మండలంలో నూతనంగా ఎన్నికైన గ్రామైక్య సంఘం అధ్యక్షులు, కార్యద ర్శులు, కోశాధికారులకు తిమ్మాపూర్ ఎంపీ డీవో కార్యాలయంలో బుధవారం శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పదాధికారుల ఉద్దేశించి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల్లో నిర్ణీత సభ్యుల కంటే తక్కువ సంఖ్య లేకుండా చూడాలని సూచించారు. దివ్యాంగులకు, 60 నుండి 65 సంవత్సరాల లోపు వృద్ధ మహిళలకు ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వృద్ధులను, దివ్యాంగులను కూడా సభ్యులుగా చేర్చుకునే బాధ్యత వి.ఓ లపై ఉందన్నారు. మహిళా సంఘం అంటే ఒక నమ్మకమని, ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతికి తావివ్వకూడదని సూచించారు. పదవ తరగతి పూర్తి చేయని సభ్యులు ఎవరైనా ఉంటే ఓపెన్ స్కూల్లో చేరి పరీక్షలు రాయాలని సూచించారు. ప్రతి సభ్యురాలు బుక్ కీపింగ్, అకౌంటింగ్ వంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలని, సంఘాల్లోని ఖాతా పుస్తకాలను ప్రతి ఒక్కరూ పరిశీలించాలని అన్నారు. జిల్లాలో కేవలం 40 ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మాత్రమే ఉండగా వాటి సంఖ్యను 150 దాకా పెంచినట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ, ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. సభ్యులు తమ పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, ఏపీఎం రామ్మోహన్ పాల్గొన్నారు.

# ఘనంగా మదేలేశ్వరయ్య బోనాలు

- బోనమెత్తి కదిలిన మహిళలు



**జమ్మికుంట, జూన్ 11 (నినాదం న్యూస్) :** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బండమదుగు ప్రాంతంలో రజక కుల ఆరాధ్య దైవమైన మదేలయ్య ఆలయాన్ని 20 లక్షల రూపాయలతో నూతన దేవాలయాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా బుధవారం రోజున గ్రామంలోని రజక సంఘం ఆధ్వర్యంలో మహిళలు ప్రతి ఇంటి నుండి బోనాలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపు తో ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ: కొన్ని దశాబ్దాల కల ఈరోజు నెరవేరిందని ఇల్లంతకుంట మండల కేంద్రంలోని రజక సంఘం ఆధ్వర్యంలో ఆలయాన్ని నిర్మించుకోవడం చాలా సంతోష్ కారమని ఈ ఆలయానికి గ్రామ పుర ప్రముఖులు దాతలుగా సహకరించి ఆలయ నిర్మాణానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలకు రజక కుల సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు రావుల ఎల్లయ్య. గ్రామ అధ్యక్షులు రావుల చిన్న ఎల్లయ, కోశాధికారి రావుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రావుల పరిశరాములు, వెంకటేష్,కుమారస్వామి,మొండయ్య, రజకుల సంఘం ఆధ్వర్యంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షులు పెద్ద కుమార్ ఆలయ నిర్మాణానికి సహకరించిన వారందరికీ చాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రజక కులస్తులు తోపాటు గ్రామర్ ప్రజలు పాల్గొన్నారు.

# శిశుగృహ నుండి శిశువు దత్తత



**కరీంనగర్, జూన్11(నినాదం న్యూస్)** మహిళాబి, వృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధి లోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న 11 నెలల ఆడ శిశువును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా తమిళనా డుకు చెందిన పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం జరిగిన ఈ దత్తత కార్యక్ర మం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ, పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. ఇందుకు జిల్లా పరిషత్ కార్యాలయ భవనంలో గల జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ పర్వీన్, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, రాజేష్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# రేకుర్తి కంటి ఆసుపత్రికి ఐఎస్ఓ సర్టిఫికెట్ల ప్రదానం



**కరీంనగర్, జూన్11 (నినాదం న్యూస్) :** బుధవారం రోజున రేకుర్తి కంటి ఆసుపత్రికి ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ పీవీటి లిమిటెడ్ సంస్థ వారు ఐఎస్ఓ సర్టిఫికెట్లు ఆసుపత్రి చైర్మన్ కొండ వేణు మూర్తికి ప్రధానం చేశారు. ఎక్కువ సంఖ్యలో కంటి ఆపరేషన్లు చేస్తున్నందుకు గాను, ఎనర్జీ మేనేజ్మెంట్ సిస్టమ్ అనుసరిస్తున్నందుకు పర్యావరణ పరిరక్షణకు గాను,లను సంస్థ అధినేత శివయ్య ప్రధానం చేశారు. ఆసుపత్రి నిర్వహణ, శుభ్రతను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్ కోల అన్నారెడ్డి, ఆసుపత్రి ట్రస్టు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# మన అలవాట్లే మన వ్యక్తిత్వాన్ని నిర్ణయిస్తాయి

- కెప్టెన్ డా.బుర్ర మధుసూదన్ రెడ్డి, ప్రముఖ కాలమిస్ట్, వ్యక్తిత్వ వికాస నిపుణుడు

**కరీంనగర్, జూన్ 11(నినాదంన్యూస్) :** ఒక వ్యక్తి వ్యక్తిత్వాన్ని నిర్ణయించేది ఆ వ్యక్తి అలవాట్లు మాత్రమే అని, మంచి అలవాట్లు ఉజ్వల భవితకు మెట్ల వలె పని చేస్తాయని ప్రముఖ కాలమిస్టు, వ్యక్తిత్వ విసాస నిపుణులు, విశ్రాంత ప్రిన్సిపాల్ కెప్టెన్ : డా : బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. వెదిర సమీప ఇంటర్నేషనల్ ఆల్ఫోర్స్ హైస్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్న 10 రోజుల ఎన్‌సిసి వార్షిక శిక్షణా శిబిరంలో కెడెట్లను ఉద్దేశించి మాట్లాడుతూ సదాలోచనలతో సత్కార్యాలు, సత్కార్యాలతో మంచి అలవాట్లు, మంచి అలవాట్లతో మంచి గుణగణాలు, మంచి గుణగణాలతో సమోన్నత లక్ష్య సాధన సిద్ధిస్తాయని వివరించారు. చిన్ననాటి నుంచే మన వ్యక్తిత్వం నిర్మింపబడాలని, మన ఉత్తమ దినచర్య ద్వారా సత్ఫలితాలు వస్తాయని అన్నారు. మనం ఏ పని చేసిన దానితో ఒక ప్రత్యేకత ఉండే విధంగా చూసుకోవాలని, మనం పాటించే క్రమశిక్షణ మాత్రమే మన ఎదుగుదలకు నిచ్చెనగా నిలుస్తుందని అన్నారు. మన ఇష్ట దైవం, మనల్ని కన్న తల్లిదండ్రులు, మనకు విద్య నేర్పిన గురువులకు బేషరతుగా లొంగిపోవాలని, వారు చెప్పిన పనులను మరో ప్రశ్న వేయకుండా పాటించాలని సూచించారు. మన దినచర్య వేకువజామున 4 గంటలకు ప్రారంభమై, రాత్రి 9 గంటలకు ముగియాలని, అలాంటి దినచర్య మనకు దారి దీపంగా నిలుస్తుందని తెలిపారు. అబ్దుల్ కలాం జీవితం నేటి యువతకు మార్గదర్శనం కావాలని, ఎదగడానికి పేదరికం అడ్డుకాదని అన్నారు. మన పేదరికం మనలో కసిని, కృషిని పెంచాలని హితబోధ చేశారు. ఈ



కార్యక్రమంలో కమాండింగ్ అధికారి కల్నల్ జయంత, పరిపాలనాధికారి కల్నల్ కృష్ణ, ఎస్ఎం సాగర్ సింగ్, ఎన్‌సిసి అధికారులు, ఆర్మీ బోధన సిబ్బంది, 600 మంది కెడెట్లు పాల్గొన్నారు. కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పిన వారికి బహుమతులు అందజేశారు.

# సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి సదస్సులు




- జమ్మికుంట తహసీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి

**జమ్మికుంట, జూన్ 11 (నినాదం న్యూస్) :** రైతుల భూ సమస్యల పరిష్కారానికే అన్ని రెవెన్యూ గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట మండల తాహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి అన్నారు. జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం రూపొందించారని దీని ద్వారా ప్రతి రెవెన్యూ గ్రామంలో రైతు సదస్సులు నిర్వహించి రైతుల సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి తెలిపారు. బిజిగిరి షరీఫ్ గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుకు గ్రామంలోని రైతులు వారి సమస్యలపై దరఖాస్తులను రెవెన్యూ అధికారులకు అందించారని తెలిపారు. రైతు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని దీనిపై ప్రజలకు గతంలోనే అవగాహన కల్పించడం జరిగిందని ఇప్పుడు ప్రతి రెవెన్యూ గ్రామంలో జరగబోయే భూభారతి సదస్సుకు ముందు రోజే మా సిబ్బంది ఆ గ్రామంలో ఉన్న రైతులకు అవగాహన కల్పించి వారికి అప్లికేషన్లు అందించడం జరుగుతుందని రైతు సమస్యలను అప్లికేషన్ ద్వారా సదస్సులో అందిస్తే సరిపోతుందని తహసిల్దార్ తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో సదస్సులు నిర్వహించడం రైతులు సహకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకట్ రెడ్డి డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గడ్డం శంకర్, సత్యనారాయణ, ఎంపిఎస్ఓ రెవిన్యూ సిబ్బంది సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో
# అంతరాయం

**జమ్మికుంట, జూన్ 11 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలో నేడు ఉదయం 8:30 నుండి 10 గంటల వరకు కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పట్టణ ఇన్చార్జి ఏ ఈ కట్కోజ్వల సురేష్ తెలిపారు. గురువారం మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ పాత మార్కెట్ ఏరియా రాము హాస్పిటల్ ఏరియా అంబేద్కర్ కాలనీ ఏరియాలో ఏరియాలో చెట్ల కొమ్మలు ఫాల్ట్ ఇన్సులేటర్లు ట్రాన్స్ఫార్మర్ ఏ బి స్విచ్ రిపేర్ లూస్ జంపర్లు సరి చేయడం పనులు ఉండడంవల్ల విద్యుత్ సరఫరాను నిలిపివేసి మరమ్మత్తులు చేయడం జరుగుతుందని అంతరాయానికి పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

# జమ్మికుంటలో దొంగలు బాబోయ్ దొంగలు

- మంగళవారం వచ్చిందంటే వణుకుతున్న ప్రజలు
- వారసంత రోజు వాహనాల దొంగతనం



**జమ్మికుంట, జూన్ 11 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణ ప్రజలు మంగళవారం వచ్చిందంటే వనికి పోతున్నారు. ప్రతి మంగళవారం వారసంత పట్టణంలో జరుగుతుందన్న విషయం అందరికీ తెలిసిందే. గతంలో ప్రతి మంగళవారం బంగారు ఆభరణాలు సెల్ఫోన్ దొంగతనాలు బాగా జరిగేవి. గత రెండు వారాలుగా గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తూ వాహనదారులకు భయం పుట్టిస్తున్నారు. గత మంగళవారం గొర్ల అంగడి వద్ద నిలిచి ఉన్న ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు తీసుకు వెళ్లారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మంగళవారం రోజున మునిసిపల్ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన గడ్డం రాజేందర్ అనే వ్యక్తి వారసంత లో కూరగాయలు తీసుకుందామని కాకతీయ ఈ టెక్నో స్కూల్ ముందు ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేసి కూరగాయలు తీసుకొని వచ్చేలోపు తన ద్విచక్ర వాహనాన్ని ఎవరో దొంగిలించినట్లు బుధవారం జమ్మికుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు. వరుస దొంగతనాల తో పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు నిఘాను పెంచి దొంగలను పట్టుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. అంతేకాకుండా పట్టణంలో పనిచేయకుండా పోయిన నిఘా నేత్రాలను పనిచేసే విధంగా ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

# రామడుగు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన గౌష్ ఆలం



**కరీంనగర్, జూన్ 11(నినాదం న్యూస్) :** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని రామడుగు పోలీసుస్టేషన్ ను బుధవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు విచ్చేసిన కమీషనర్ కు స్టేషన్ ఎస్సై పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ దళ పోలీసుల గార్డ్ అందించిన గౌరవ వందనం స్వీకరించారు.హాజరు ఉన్న సిబ్బంది పరేడ్ మరియు లాఠీ పరేడ్ నిర్వహించిన తీరును పర్యవేక్షించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. తెలంగాణ పోలీసులు టెక్నాలజీ వినియోగంలో భాగంగా వినియోగించే సీసీటీఎన్ఎస్ 2.0, పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్‌లో ఈ-సమన్ల జారీ అమలు, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్ , సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక మరియు ఆర్థికేతర నేరాల గురించి, సీడీఆర్ వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి వాటిని రోజు వారి విధుల్లో విరివిగా వినియోగించాలన్నారు. పోలీసు స్టేషన్ కి కేటాయించబడిన వస్తువులను పరిశీలించారు. పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ ను బ్లూ కోల్ట్స్ సిబ్బంది వినియోగించే తీరును పరిశీలించారు. ఎఫ్ ఐ ఆర్ ఇండెక్స్ ని పరిశీలించారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ , చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ , రామడుగు ఎస్సై రాజు లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలను క్రీడాకారులను..
# ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదగాలి
- ముగిసిన ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జూన్ 11(నినాదం న్యూస్) :** వేసవి శిక్షణ శిబిరాలలో నేర్చుకున్న వివిధ మెలకువలతో విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగా లని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా క్రీడా శాఖల ఆధ్వర్యంలో గత 25 రోజులుగా జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు బుధవారం సాయంత్రం ముగిసాయి. శిబిరాల ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన, సుడా చైర్మన్ మాట్లాడుతూ, ఈ వేసవిలో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ శిబిరాలలో వేల మంది విద్యార్థులు పాల్గొని వివిధ క్రీడాంశాలలో శిక్షణ పొందడం అభినందనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. క్రీడాకారుల అభివృద్ధికై ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీని ఏర్పాటు చేసింది అన్నారు. అలాగే రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి క్రీడలను ప్రోత్సహిస్తుంది అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ, ఈ వేసవిలో 16 క్రీడాంశాలలో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహించమన్నారు. దాదాపు 1500 మంది క్రీడాకారులు ఈ శిబిరాలలో పాల్గొని శిక్షణ పొందారన్నారు. ఈ శిక్షణలో నేర్చుకున్న మెలకువలతో విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. కరీంనగర్ జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్ కార్యదర్శి నివేదిక సమర్పిస్తూ 25 రోజులపాటు ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నగరపాలక సంస్థ, జిల్లా క్రీడా శాఖలు నిర్వహించాయి. అన్నారు. 16 క్రీడాంశాలలో దాదాపు 1500 మంది విద్యార్థులు శిబిరాలలో శిక్షణ పొందారున్నారు. భవిష్యత్తులో విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగేందుకు ఈ శిక్షణ శిబిరాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ మేయర్లు సర్దార్ రవీందర్ సింగ్, యాదగిరి సునీల్ రావు, జిల్లా ఒలంపిక అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, కోశాధికారి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, నెహ్రూ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిల్లా ఎస్జిఎఫ్ కార్యదర్శి బి వేణుగోపాల్, పేట టీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాబు శ్రీనివాస్, ఆడపు శ్రీనివాస్, టీజీ పేట అధ్యక్షులు అంతటి శంకరయ్య, ప్రైవేట్ పేట అధ్యక్ష కార్యదర్శులు గౌతమ్ రెడ్డి, శ్రీధర్, యువజన అవార్డు గ్రహీత సత్తినేని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ రక్షణ కోసం కరాటేను నేర్చుకోండి

- కరాటే మాస్టర్ సుంకర యాదయ్య ప్రోత్సాహం అభినందనీయం
- ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ ఎస్ తిరుపతయ్య
- కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టులు అందజేత



**జమ్మికుంట, జూన్ 11 (నినాదం న్యూస్) :** ఆత్మ రక్షణ కోసం కరాటే విద్య ఎంతో అవసరమని ముఖ్యంగా ఆడపిల్లలు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందాలని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎస్ తిరుపతయ్య తెలిపారు. బుధవారం జమ్మికుంట ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో సమ్మర్ క్యాంపులో శిక్షణ పొందిన 32 మంది విద్యార్థులకు వారి ప్రతిభ ఆధారంగా పసుపు రంగు బెల్టు తో సహా బ్లాక్ బెల్ట్ ను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ, కరాటే శిక్షణలో ఎంతో మంది పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించిన పట్టణానికి చెందిన డాక్టర్ సుంకర యాదయ్య ప్రోత్సాహం అభినందనీయమని వారు కొనియాడారు. ఎంతోమంది పిల్లలను రాష్ట్రంలోనే కాకుండా జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలలో గెలు పొందే విధంగా శిక్షణ ఇచ్చి తయారు చేసిన ఘనత యాదయ్యకే దక్కుతుందని వారు ప్రశంసించారు.

**కరాటే నేర్పించడం నాకు సంతృప్తి..**
**కరాటే మాస్టర్ డాక్టర్ సుంకర యాదయ్య**

పిల్లలకు విద్య వినయం విధేయలతో పాటు ఆత్మ రక్షణ కోసం కరాటే శిక్షణ ఎంతో అవసరమని ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు తమను తాము రక్షించుకోవడం కోసం మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందాలని డాక్టర్ సుంకర యాదయ్య సూచించారు. కరాటే నేర్పించడం నాకు సంతోశమని ఎంతోమంది పిల్లలను అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లడం వారికి గోల్డ్ మెడల్ తో పాటు బ్లాక్ బెల్టు లను సంపాదించే విధంగా తయారు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు విద్యార్థినిలకు కరాటే నేర్పించాలన్న కుతుహులం బాధ్యత వారి తల్లిదండ్రుల పైన బంధువుల పైన ఉండాలని వారి ప్రోత్సాహంతోనే వారు మార్షల్ ఆర్ట్స్లో రాణిస్తారని తెలిపారు. భవిష్యత్తులో ఎంతోమంది పిల్లలను అంతర్జాతీయ స్థాయికి వెళ్లే విధంగా తయారు చేస్తానని అన్నారు. బుధవారం సమ్మర్ క్యాంపులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రంతో పాటు వారు సాధించిన బెల్టులను అందించడం జరిగిందని తెలిపారు.

VILLAGE FESTIVAL

# పల్లెల్లో పండుగల సందడి

## గ్రామాల్లో ఇళ్లన్నీ కళకళ




- శ్రావణం దాకా ఊరూర సంబురం
- నెల పాటు సందడి వాతావరణం
- కొత్త జంటలకు ఎడబాటు
- నేటి నుంచి ఆషాఢం ప్రారంభం

తొలకరి జల్లులతో ప్రకృతి పచ్చని కోకను సింగరించుకునే వేళ ఆషాడమాసం వచ్చింది. ఆచార వ్యవహారాలకు పెద్దపీట వేసే హిందువులకు ఇది శూన్యమాసం. గురువారం నుంచి మొదలై జూలై 12వరకు ఎలాంటి శుభకార్యాలకు అవకాశం లేదు. ఈ మాసంలో పూర్తిగా ఆధ్యాత్మికత ప్రాధాన్యత సంతరించుకుంటుంది. ఆషాడం అంటేనే పండుగల సీజన్. పల్లెల్లో అయితే ఇంటింటా సంబురాలే. నేటి నుంచి శూన్య మాసం ప్రారంభం కావడంతో పోచమ్మ, మైసమ్మ, గంగమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ బోనాల జాతర సాగుతుంది. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లు, నృత్యాలతో శ్రావణం దాకా సంబురం అంబరాన్ని అంటుతుంది. అయితే కొత్తగా పెళ్లి చేసుకున్న దంపతులను ఈ నెలలో వేర్వేరుగా ఉంచే సాంప్రదాయం అనాదిగా వస్తుంది. ఉగాది తర్వాత (కొత్త సంవత్సరంలో) ఈ మాసంలో వచ్చే తొలి ఏకాదశి నుంచి చాతుర్మాస దీక్ష, వ్యాస పౌర్ణమి, దక్షిణాయనం ప్రవేశం కూడా ఈ నెలలోనే.

– జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం)





### ఆషాడ మాసం అంటే..!

పౌర్ణమిన ఏ నక్షత్రం చేరువలో ఉంటే దానిని ఆమాసం పెట్టారు. పేరు పౌర్ణమి ఏ నక్షత్రం ఉంటే దానిని ఆమాసం పేరు ఆ మోసం పేరు పెట్టారు ఉత్తరాషాడ పూర్వాషాఢ నక్షత్రాల సమీపంలో మిథున రాశి నుంచి కర్కాటక రాశిలోకి సూర్యుడు ప్రవేశ సమయాన్ని దక్షిణాయన కాలంగా పిలుస్తారు. భారీ డిస్కౌంట్లతో మార్కెట్లో అన్ని దుకాణాలు కళకళలాడటం కూడా ఈ మాసం విశేషం. దీంతో పల్లెలకు మాత్రం పండుగల వేళ వచ్చింది. తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఈ వేడుకలు శ్రావణం దాకా కొనసాగుతాయి.

### శుభకార్యాలు ఎందుకుండవంటే..!

ఈ మాసంలో నైరుతి రుతుపవనాలు వస్తాయి. వర్షాలు విస్తృతంగా కురుస్తాయి. ఇంటిల్లిపాది వ్యవసాయం పనుల్లో నిమగ్నం అవుతారు. దీంతో శుభకార్యాలు జరుపుకునే అవకాశం తక్కువగా ఉంటుంది.


### పండుగలు, బోనాలు..!

ఆషాడం మొదటి రోజు నుంచే ఆషాడ నవరాత్రులు మొదలవుతాయి. తెలంగాణ వ్యాప్తంగా బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. హైదరాబాదులో గోల్కొండ బోనాలు, ఇదే రోజు ఒడిషా రాష్ట్రంలోని పూరి జగన్నాధుని రథయాత్ర, హైదరాబాద్ హరిబౌలిలోని అక్కన్న, మాదన్నల ఆలయంలో బోనాలు తీస్తారు. ఇదే నెలలోనే తొలి ఏకాదశి జరుపుకుంటారు. వ్యాస పూర్ణిమ, సంకష్ట హర చతుర్థి, చుక్కల అమావాస్య ఈ నెలలోనే ఉంటుంది.



### ఊరూర జాతర..!

ఆషాడ మాసంలో ప్రారంభమైన శ్రావణ మాసం దాకా గ్రామాలు, పట్టణాల్లో బోనాల జాతరలు కొనసాగుతాయి. ఏ గ్రామంలో చూసిన బంధువుల రాకలు, అలంకరించిన ఇంటి పరిసరాలు, పచ్చని మామిడి తోరణాలతో కళకళలాడుతాయి.



### కొత్తగ పెండ్లి చేసుకున్న జంటలకు ఎడబాటు..!

మూడుముళ్లు, ఏడడుగుల బంధంతో ఒక్కటైన దంపతులు మొదటి ఏడాది ఆషాడమాసంలో ఎడబాటుగా ఉంటారు. ఈ క్షణాలన్నీ మధురానుభూతిగా నిలిచిపోతాయి. కొత్త దంపతులకు అత్తగారింట్లో, తల్లిగారింట్లో లభించే ఆదరాభిమానాలు అంతా ఇంతా కాదు. తోచినంతలో లాంఛనాలతో సత్కరిస్తారు. దీంతో నవ దంపతుల్లో ఆనందం, ఉల్లాసం కనిపిస్తుంది. హిందూ సంప్రదాయం ప్రకారం ఆషాడమాసంలో కొత్త పెళ్లి కూతురు అత్త ఒకరినొకరు చూసుకుంటే అరిష్టమని నానుడి ఉంది. దీంతో వధువులను పుట్టింటికి పంపించడం ఆనవాయితీగా వస్తుంది. అంతే కాకుండా ఈ నెలలో మహిళ గర్భవతి అయితే ఏప్రిల్ మే నెలల్లో ప్రసవం ఉంటుంది. అది ఎండాకాలం కాబట్టి తల్లీబిడ్డల ఆరోగ్యానికి మంచిది కాదని ఆషాడంలో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటాయని పనుల ఒత్తిడిలో పడి అనారోగ్యం బారిన పడతారని అందుకే పుట్టింటికి పంపిస్తారని మరికొందరు పేర్కొంటారు.

ఇదే మాసంలో గ్రామాల్లో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠలు జరుపుకుంటారు. మేకపోతులను గావు పట్టి ఊరి కట్టుకడతారు. విస్తారంగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఇంటిల్లిపాది బాగా ఉండాలనీ గ్రామ దేవతలకు కొలుస్తారు. ఎలాంటి రోగాలు దరిచేరవద్దని దేవతలకు కోళ్లు, మేకలు, గొర్రెలు బలి ఇస్తారు.



# లవంగాలు.. పోషకాల పవర్‌హౌస్.!

## ఖాళీ కడుపుతో వీటిని రెండు నోట్లోవేసుకుంటే.. అంతులేని ఆరోగ్య లాభాలు మీ సొంతం!

లవంగంలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. రోజు ఒక లవంగం నమలడం వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అందుకే లవంగాలని పోషకాల పవర్‌హౌజ్ అని కూడా అంటారు. ఇందులో పవర్ ఫుల్ యాంటీ ఆక్సిడెంట్స్, యూజీనాల్ ఉంటాయి. ఇది ఓ రకమైన యాంటీ ఆక్సిడెంట్, ఇది శరీరాన్ని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడేందుకు హెల్ప్ చేస్తుంది. ముఖ్యంగా చలికాలంలో ఖాళీ కడుపుతో లవంగాలు తినడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయంటున్నారు ఆరోగ్య నిపుణులు అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..



లవంగాలు నోటి పూత, గొంతు వాపులతో కూడా పోరాడుతుంది. రోజూ లవంగం తీసుకుంటే కీళ్ళనొప్పులు, ఆర్థరైటిస్ గణనీయంగా తగ్గుతాయి. క్రమం తప్పకుండా లవంగాలు తీసుకోవడం వల్ల గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయి. లవంగం నమలడం వల్ల గొంతు నొప్పి తగ్గుతుంది. లవంగంలో ఉన్నటువంటి ఔషధ గుణాల వల్ల కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. కాలేయ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. ఖాళీ కడుపుతో లవంగం నమలడం వలన రక్తపోటు నియంత్రణలో ఉంచుకునేందుకు సహాయపడుతుంది. లవంగాలను ఖాళీ కడుపుతో తీసుకోవడం వలన ఇన్‌ఫెక్షన్ల నుండి పోరాడే శక్తి లభిస్తుంది, రోగ నిరోధక శక్తి లభిస్తుంది.

యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ సెప్టిక్ లక్షణాలు లవంగాల్లో అధికంగా ఉండటం వలన ఓరల్ హెల్త్ మెరుగవుతుంది. లవంగాల్లో సంప్రాదాయమైన ఔషధ గుణాలున్నాయి. దీని వలన పంటి నొప్పి,ఓరల్ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. లవంగాల్లో జీర్ణ శక్తి పెంచే ఎంజైమ్స్ ఉంటాయి, దీని వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. లవంగాలలో ఫైబర్, మాంగనీస్, విటమిన్ సి, కె ఉన్నాయి. మాంగనీస్ మెదడు పనితీరును పెంచుతుంది మరియు ఎముకలు గట్టి పడటానికి ఉపయోగపడు తుంది. లవంగాలలో యాంటీమె క్రోబియల్ లక్షణాలు తిమ్మిర్లు, అలసట, అతిసారము వంటి రుగ్మతలకు కారణమైన బ్యాక్టీరియా పెరుగుదలను నియంత్రించడంలో సహాయపడుతుంది. లవంగం నూనె చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి బాగా పనిచేస్తుంది.

లవంగాలలో ఉన్న యాంటీబ్యాక్టీరియల్ లక్షణాలు అంటువ్యాధులకు కారణమైన బ్యాక్టీరియా పెరుగుదలను అడ్డుకుంటుంది. లవంగం నూనె బ్రాంకైటిస్, ఆస్తమా, ఇతర శ్వాసకోశ సమస్యలను, జలుబు, దగ్గు వంటి వాటిని తగ్గిస్తుంది. లవంగంలో శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కలిగి ఉంటాయి. ఇందులో యుగెనల్ ఉంటుంది. ఇది మంట సమస్యను తగ్గిస్తుంది. ఇది క్రమంగా ప్రాణాంతక వ్యాధుల నుంచి దూరంగా ఉంచుతుంది. లవంగాలని తీసుకుంటే ఆర్థరైటీస్, గుండె సమస్యలు, క్యాన్సర్, మధుమేహం, పంటి నొప్పి, కడుపుపూతల వంటి సమస్యలను నివారిస్తాయి.

లవంగం నూనె శరీరం జీవక్రియను ప్రభావితం చేసి శరీర ఉష్ణోగ్రత తగ్గించి రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. లవంగాలు తింటుంటే మగవారిలో సంతానోత్పత్తి సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది. లవంగం నూనె శరీరం జీవక్రియను ప్రభావితం చేసి శరీర ఉష్ణోగ్రత తగ్గించి రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. లవంగాలు తింటుంటే మగవారిలో సంతానోత్పత్తి సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది.



### ఆరోగ్య నిధి.. పచ్చి బాదంపప్పు

పచ్చిబాదంలోనూ అనేక పోషకాలు ఉంటాయి. ఎండిన బాదం కంటే కూడా పచ్చి బాదంలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. మలబద్ధకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది.
ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పచ్చి బాదంపప్పులో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల త్వరగా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. బరువును నియంత్రణలో ఉంచుతుంది. పచ్చి బాదంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ బి, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. పచ్చి బాదంలో ఉండే విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. రోగాలు రాకుండా రక్షిస్తుంది. పచ్చిబాదంలో అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. పచ్చి బాదం తినటం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి పచ్చిబాదం ఎంతో మేలు చేస్తుంది. దీంతోపాటు గుండె పోటు రాకుండా రక్షిస్తుంది. పచ్చి బాదంలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ అధికంగా ఉండి చర్మం, జుట్టు సంరక్షణకు మేలు చేస్తుంది.



# ఈ రోజు టాప్ స్టాక్స్ ఇవే..

## లాభాలతో ముగిసిన సూచీలు..

నినాదం మార్కెట్

విదేశీ మదుపర్లు పెట్టుబడులను క్రమంగా పెంచుకుంటుండడంతో దేశీయ సూచీలు గత కొన్ని రోజులుగా పరుగులు పెడుతున్నాయి. మంగళవారం కూడా విదేశీ సంస్థాగత మదుపర్లు రూ.2302 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. గత మూడు రోజులుగా వారు షేర్ల కొనుగోలుకు మొగ్గుచూపుతున్నారు. దీంతో సూచీలు ఇటీవలి నష్టాల నుంచి క్రమంగా కోలుకున్నాయి. బుధవారం కూడా స్టాక్‌మార్కెట్లు ఓ మోస్తరు లాభాలను ఆర్జించాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను అరశాతం మేర తగ్గించడం అటు విదేశీ, ఇటు స్వదేశీ మదుపర్లను ఆకట్టుకుంటోంది. ఈ నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ బుధవారం లాభపడ్డాయి.



మంగళవారం ముగింపు (82, 391)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల్లోకి దూసుకెళ్లింది. ఓ దశలో 350 పాయింట్లకు పైగా లాభపడి 82, 783 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. బుధవారం సెన్సెక్స్ 82, 308-82,783 శ్రేణి మధ్యలో కదలాడింది. చివరకు సెన్సెక్స్ 123 పాయింట్ల లాభంతో 82, 515 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 37 పాయింట్ల లాభంతో 25, 141 వద్ద రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ మాత్రం వరుసగా రెండో రోజు కూడా నష్టపోయింది.



### ఎల్ఐసీ తదుపరి సీఈఓగా ఆర్ దొరైస్వామి: ఎఫ్ఎస్ఐబీ

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి సంబంధించిన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (CEO), మేనేజింగ్ డైరెక్టర్ పదవికి ఆర్ దొరైస్వామిని ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్‌స్టిట్యూషన్స్ బ్యూరోబుధవారం సిఫార్సు చేసింది. ప్రస్తుత తాత్కాలిక CEO, MD 'సత్ పాల్ భానూ' స్థానంలో 'దొరైస్వామి' నియమితులు కావచ్చు. 'భానూ' 2025, జూన్ 8న ఈ పదవికి నియమితులయ్యారు. 2025, సెప్టెంబర్ 7 వరకు ఈ పదవిలో సంస్థకు సేవలందించను న్నారు. 2023, సెప్టెంబర్ నుంచి LICలో ప్రస్తుతం MDగా ఉన్న 'దొరైస్వామి'కి, ఆపరేషన్స్, మార్కెటింగ్, టెక్నాలజీ, అకాడమిక్ రంగాల్లో మూడు దశాబ్దాలకు పైగా అనుభం ఉంది.

### తత్కాల్' కొత్త రూల్..

#### ఆధార్ వెరిఫైడ్ యూజర్లకు మాత్రమే టికెట్లు!



దిల్లీ: రైల్వే తత్కాల్ టికెట్లకు సంబంధించి కేంద్రం కొత్త నిబంధనను తీసుకొచ్చింది. కేవలం ఆధార్ ధ్రువీకరణ ఉన్న వ్యక్తులే జులై 1 నుంచి తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునేందుకు అవకాశం కల్పించినున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. ఈ మేరకు అన్ని జోన్లకు తాజాగా సర్క్యులర్ జారీ చేసింది. 'ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్/ యాప్‌లో ఆధార్ అథంటికేటెడ్ వ్యక్తులకే టికెట్ బుకింగ్ అవకాశం కల్పించాలి" అని రైల్వే శాఖ తన సర్క్యులర్‌లో పేర్కొంది.

అలాగే, జులై 15 నుంచి తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఆధార్ బేస్డ్ ఓటీపీ కూడా తప్పనిసరి చేస్తున్నట్లు కేంద్రం తెలిపింది. రైల్వే శాఖకు చెందిన టికెట్ బుకింగ్ కౌంటర్లు, అధీకృత ఏజెంట్లు తత్కాల్ టికెట్లు బుక్ చేయాలంటే వ్యక్తుల మొబైల్‌కు వచ్చే ఆధార్ ఓటీపీని ఎంటర్ చేయాల్సి ఉంటుందని తన సర్క్యులర్‌లో పేర్కొంది. దీంతో పాటు అధీకృత ఏజెంట్లకు తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు తొలి 30 నిమిషాల పాటు అవకాశం ఇవ్వబోమని స్పష్టంచేసింది. అంటే ఏసీ తరగతులకు ఉదయం 10.30 గంటల తర్వాత, నాన్ ఏసీ తరగతులకు ఉదయం 11.30 గంటల తర్వాత మాత్రమే టికెట్ బుకింగ్‌కు వెసులుబాటు కల్పించనున్నారు. ఈ ఆదేశాలకు అనుగుణంగా రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, ఐఆర్‌సీటీసీ తమ సిస్టమ్స్‌లో మార్పులు చేసుకోవాలని రైల్వే శాఖ సూచించింది. అనధికారిక టికెట్ బుకింగ్‌లను నిలిపివేయడానికి గానూ రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

24 గంటల ముందే వెల్లడి

ట్రైన్ బయల్దేరడానికి కంటే నాలుగు గంటల ముందు మాత్రమే ప్రస్తుతం వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న టికెట్ల స్టేటస్ తెలుస్తోంది. ఇకపై 24 గంటల ముందే ఆ వివరాలు వెల్లడించేందుకు రైల్వే శాఖ సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా బికనేర్ డివిజన్‌లో పైలట్ ప్రాజెక్ట్ చేపట్టినట్లు రైల్వే బోర్డుకు చెందిన సీనియర్ అధికారి వెల్లడించారు. వెయిటింగ్ లిస్ట్ టికెట్ కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ప్రయోగాత్మకంగా దీన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

# కుర్రాళ్ల కలల బైక్‌పై రూ.45 వేల తగ్గింపు..!



కుర్రకారు స్పోర్ట్స్ బైకులంటే పడిచస్తారు. వాటిని రోడ్లపై రైయ్ రైమ్ మంటూ పరుగులు పెట్టించాలని కలలు కంటూ ఉంటారు. కానీ, ప్రస్తుతం బైక్‌లు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి.దాంతో చాలా మంది కుర్రాళ్ల బైక్ కల కలగానే ఉండిపోతుంది. అలాంటి వారికోసమే అన్నట్లు.. ఓ స్పోర్ట్స్ బైక్ కంపెనీ భారీ ఆఫర్‌తో ముందుకొచ్చింది. కవాసకి ఇప్పుడు దేశంలోని తన ప్రసిద్ధ బైక్ లైనప్‌పై డిస్కౌంట్లను ప్రకటించింది. నింజా 500, Z900, ఎలిమినేటర్, మరిన్నింటిపై రూ. 45,000 విలువైన డిస్కౌంట్లను పొందవచ్చు. అయితే ఈ ఆఫర్ లభ్యత, నగరం, డీలర్‌షిప్‌కు భిన్నంగా ఉండవచ్చు.

కవాసకి నింజా 500

జూన్ 2025 లో కవాసకి నింజా 500 పై రూ.45,000 వరకు తగ్గింపు లభిస్తుంది. ఇందులో 451cc, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజన్ ఉంది, ఇది 45.4 hp, 43.6 Nm టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. ఇది రూ.5.29 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరకు లభిస్తుంది.

కవాసకి Z900

కవాసకి ప్రస్తుతం Z900 పై రూ.40,000 వరకు తగ్గింపును అందిస్తోంది. దీని ప్రారంభ ధర రూ.9.52 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఈ సూపర్‌నేక్డ్ మోటార్‌సైకిల్ 948cc, లిక్విడ్-కూల్డ్, ఇన్‌లైన్-ఫోర్ ఇంజిన్‌తో పనిచేస్తుంది, ఇది 125 hp, 98.6 Nm టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.

కవాసకి నింజా 650

కవాసకి నింజా 650 బైక్ 649cc, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజిన్ తో పనిచేస్తుంది, ఇది 68 hp పవర్, 64 Nm టార్క్ ఉత్పత్తి చేస్తుంది. దీని ప్రారంభ ధర రూ. 7.27 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుండి లభిస్తుంది.

కవాసకి వెర్సిస్ 650

జూన్'25లో కవాసకి వెర్సిస్ 650 రూ.20,000 వరకు ఆఫర్‌లను అందుకుంటుంది. ఇది 649cc, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజిన్‌ను కలిగి ఉంటుంది, ఇది 68 hp, 61 Nm టార్క్‌ను అందిస్తుంది. దీని ప్రారంభ ధర రూ.7.93 లక్షలు (ఎక్స్-షోరూమ్).

కవాసకి ఎలిమినేటర్

కవాసకి ఎలిమినేటర్ 451cc, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్‌తో పనిచేస్తుంది, ఇది 5.62 లక్షలు (ఎక్స్-షోరూమ్) బయటకు నెట్టగలదు. కవాసకి ప్రస్తుతం జూన్ 2025లో ఎలిమినేటర్‌పై రూ.20,000 వరకు తగ్గింపును అందిస్తోంది.

## ప్రైవేట్ పాఠశాలల వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు పొందాలి

- జిల్లా రవాణా అధికారి రామ్ చందర్ నాయక్

**ఆసిఫాబాద్, జూన్11 (నినాదం న్యూస్) :** ఈ నెల 12వ తేదీ నుండి పాఠశాలలు పున ప్రారంభం అవుతున్న దృష్ట్యా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తమ వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్లు పొందాలని జిల్లా రవాణా అధికారి రామ్ చందర్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. చెల్లుబాటు అయ్యే ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండా బస్సును నడపడానికి అనుమతించడం జరగదని, ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండా నడుపుతున్న బస్సులను గుర్తించడానికి ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రవాణా వా హనాలు చెల్లుబాటు అయ్యే పత్రాలు కలిగి ఉండాలని, త్రైమాసిక పన్ను చెల్లించి ఉండాలని తెలిపారు. జిల్లాలోని అన్ని నాన్ పేమెంట్ వాహనాల పన్ను చెల్లించి జరిమానాలను నివారించాలని

## మోగనున్న బడి గంటలు

- రేపటి నుండి పాఠశాల పున:ప్రారంభం




**మంథని, జూన్11 (నినాదం న్యూస్) :** సుమారు రెండు నెలల వేసవి సెలవుల అనంతరం పాఠశాలల బడిగంటలు మోగనున్నాయి. గురువారం నుండి 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలను తెరుచు కొనున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచినందుకు సదరు శాఖ గత కొద్దిరోజులుగా బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాల సైతం విద్యాసంస్థల్లో చేరాల్సిందిగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. బడులు తెరుచుకోవడంతో విద్యార్థులకు కావలసిన పాఠ్యపుస్తకాలు బ్యాగులు సామాగ్రి కొను గోలుకు బుక్ సెల్లర్, స్టేషనరీ కలకలాడుతున్నాయి. ప్రతి సంవత్సరంతో పోలిస్తే అన్ని వస్తువుల ధరలు పెరగడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పై భారం పడిన కొనుగోలు చేస్తున్నారు.

## విద్యా సంవత్సరం పునః ప్రారంభానికి
# పాఠశాలలను సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ,జూన్ 11(నినాదం న్యూస్) :** ఈ నెల 12వ తేదీ నుండి విద్యా సంవత్సరం పునః ప్రారంభం అవుతున్న సందర్భంగా పాఠశాలలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల/కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రత్యేక అధికారికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సెలవులు ముగించుకొని విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా పాఠశాలలోని గదులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా పాఠశాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. వంటగది, నిత్యవసరాలు, కూరగాయలు నిల్వ చేసే ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు అందించే మెనూ లో తాజా కూరగాయలను, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, వంట సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి నివేదికల సమర్పించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా శుద్ధమైన త్రాగు నీటిని అందించాలని, విద్యార్థిని, విద్యార్థులు త్వరగా పాఠశాల లకు హాజరయ్యే విధంగా వారి తల్లిదండ్రులకు సమాచారం అందించి, విద్య ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి బయట, మధ్యలో బడి మానివేసిన పిల్లలు తిరిగి పాఠశాలలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, డ్రాప్ అవుట్ విద్యార్థులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి, వాంకిడి ఎస్. ఐ., సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ మున్సిపల్‌గా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకరించాలి

- 100రోజుల ప్రణాళికతో స్వచ్ఛ కాలనీలు
- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్



**సుల్తానాబాద్,జూన్ 11(నినాదం న్యూస్):** స్వచ్ఛముని్సిపల్ గా తీర్చిదిద్దేందుకు ప్రజల సహ కరించాలి అనిమున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ స్పష్టంచేశారు.బుధవారం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని మొదటివార్డు(సుగ్లాంపల్లి, శ్రీరాములపల్లి)లో కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు ఒక మార్పు అభివృద్ధికి మలుపు స్వచ్ఛతపై తొలి అ డుగు అనే నినాదంతో 100రోజుల ప్రణాళిక లో భాగంగా సాని టేషన్, మిషిన్భగీరథ మంచినీటిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ, స్వచ్ఛత పై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ కాలనీలను పరిశుభ్రంగా చూసుకుంటే ఎలాంటి రుగ్మతలు దరి చేరవని త ద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నా రు. నిత్యం కాలనీలకు వచ్చే మున్సిపల్ చెత్త సే కరణ వాహనాలకు విధిగా తడి, పొడి చెత్తను అందించాలని రోడ్లపై మురుగు కాలువలలో వేయ వద్దని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్మిక సిబ్బంది చేస్తున్న శానిటేషన్ పనులను పరిశీలిం చారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ అలిమొద్దీన్, ఏ.ఇ. రాజ్ కుమార్,సంబంధిత వార్డ్ ఆఫీసర్లు, ఆ ర్పీలు, మంచినీటి సరఫరా సిబ్బంది, శానిటేషన్ సిబ్బందితో పాటు గ్రామస్తులు పలువురు పాల్గొ న్నారు.



## నేనే రాజు.. నేనే మంత్రి : ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 11(నినాదం న్యూస్):** కాంగ్రెస్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి వస్తే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు సంబరాల్లో మునిగిపోవడం విచిత్రంగా ఉందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. బుధవారం మెయిన్ రోడ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచిర్యాల లో బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు మిలాఖత్ అయ్యాయని ఆరోపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే మంత్రి అయితే ఆరెండు పార్టీలు తెగ సంతోషించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మంచిర్యాల నియోజక వర్గానికి నేనే మంత్రి నేనే రాజు అని స్పష్టం చేశారు. ఎవరి జోక్యం ఇక్కడ అవసరం లేదని సూచించారు. డిసెంబర్ నాటికి విస్తరణ పనులు మంచిర్యాల లోని ప్రధాన వీధుల సుందరీకరణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు. వర్షాల ఆటంకం లేకపోతే డిసెంబర్ నాటికి రోడ్ల విస్తరణ, భూగర్భ మురికి కాలువల నిర్మాణా లు పూర్తవుతాయని తెలిపారు. రోడ్లు విస్తా రంగా ఉంటేనే భావితరాలకు అభివృద్ధి ని అందించిన వారం అవుతామన్నారు. కొంత మందికి రోడ్ల విస్తరణ లో నష్టం జరిగినా తర్వాత కాలంలో వ్యాపారాలు ఊపందుకుం టాయని తెలిపారు. విశ్వనాథ ఆలయం దుకాణాల సముదాయం కూల్చివేతకు అను మతి లభించిందని గురువారం ఉదయం కూల్చివేతలు ఉంటాయని తెలిపారు. వేంపల్లి లో ఐటీ పార్కుకు ఆమోద ముద్రపడిందని చెప్పారు. ఆటోనగర్ , పరిశ్రమలు ఏర్పాటు తో అభివృద్ధి తో పాటు స్థానికులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు.

## ఘనంగా విజిత్ కుమార్ జన్మదిన వేడుకలు



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 11(నినాదం న్యూస్) :** టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ కుమార్ జన్మదినాన్ని బుధవారం నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. నస్పూర్ పట్టణ బి ఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో షిర్కే సెంటర్ లో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ పట్టణ అధ్యక్షులు అక్కూరి సుబ్బయ్య ,పార్టీ పట్టణ కార్యదర్శి మేరుగు పవన్ కుమార్, ఎస్ సి సెల్ అధ్యక్షులు గరిసే రామస్వామి,కౌన్సిలర్ లు వంగ తిరుపతి, కుర్మిళ్ళ అన్నపూర్ణ టిబిజికెఎస్ కార్యదర్శి కె సురేందర్ రెడ్డి, రావు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలి

- షీ టీం ఎస్ఐ లావణ్య



**సుల్తానాబాద్, జూన్ 11(నినాదం న్యూస్):** ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉం డాలి అని షీ టీం ఎస్సై లావణ్య అన్నారు. బుధ వారంరామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో సుల్తా నాబాద్ మండలం గర్రెపల్లి గ్రామం లోని గోదాం హమాలీ వర్కర్స్ కి షీ టీం అవగాహన సదస్సు ని ర్వహి%శీ%చారు. ఈ సందర్భంగా షీ టీం మెంబర్ స్నే హలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కో సం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తా లో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరం తరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకుగురిచేస్తే మహిళలు విద్యార్థులు భయ పడకుండా6303923700నంబర్ కు ఫోన్ చేసి స మస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివ రాలు గోప్యంగాఉంచడంజరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెది రింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయ ల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీ మ్ సభ్యులుమౌనిక,సురేష్,పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ,జూన్ 11, (నినాదం న్యూస్) :** ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కొరకు భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. బుధవారం జిల్లాలోని వాంకిడి మండలం అర్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు సందర్శించి అర్జీదారుల సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం అమలులో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును రిజిస్టర్ లో నమోదు చేసి రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వివిధ రకాల సమస్యలపై వచ్చిన దరఖాస్తులను కేటగిరీల వారీగా వేరు చేయాలని, దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, తహసిల్దార్ స్థాయిలో పరిష్కరించవలసిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి తమ పరిధిలో లేని దరఖాస్తులను పై స్థాయికి పంపించాలని తెలిపారు. రైతులు భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు సమర్పించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ డి. కవిత, మండల సర్వేయర్ పుల్గం రామకృష్ణ, గిర్ధవార్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా

- తప్పిన పెను ప్రమాదం

**మంథని జూన్ 11 (నినాదం న్యూస్) :** ముత్తారం మండ లం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో వ్యవసాయ భూమిలో చదును చేస్తుండగా అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన గసిగంటి శ్రీనుకు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## పత్తిపాకలో యువశక్తి యూత్ ఆధ్వర్యంలో బడిబాట



**ధర్మారం జూన్11 (నినాదం న్యూస్) :** తాము చదివిన పాఠశాలలను బలోపేతం చేయడానికి నడుం కట్టిన యువత కొన్ని సంవ త్సరాల క్రితం తాము చదివిన పాఠశాల అభి వృద్ధికి సంకల్పించారు ఆ గ్రామ యువ కులు. మేము సైతం బడిబాటలో అంటూ కదంతోక్కి తమ గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచుట కొరకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. వివరాల్లోకి వెళితే ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో యువశక్తి యూత్ వెల్ఫర్ అసోసియేషన్ సభ్యులు బుధవారం రోజు తమ గ్రామంలో బడిబాట కార్యక్రమం పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా గ్రామంలోని ఇంటింటా కరపత్రాలు పంచుతూ తమ ఊరిలోని ప్రభుత్వ పాఠశాల ల్లోనే పిల్లలను చేర్పించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సరిత, కృష్ణమోహన్, శారద, స్వరూప యువశక్తి యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు రేశవేణి మహేష్,ప్రధాన కార్యదర్శి రాకేష్,ప్రచార కార్యదర్శి నితిన్, రాకేష్, అభిషేక్, గణేష్ స్వామి, వర్కర్ అసోసియేషన్ అధ్యక్షులు మారం కనకయ్య,కొమరయ్య యువశక్తి యూత్ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి పురస్కారం అందుకున్న సయ్యద్ జావిద్ పాషా



**మంథని జూన్ 11( నినాదం న్యూస్) :** అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సయ్యద్ జావిద్ పాషాకు రవీంద్రభారతిలో వసుంధర విజ్ఞాన వికాస మండలి ఆధ్వర్యంలో స్ఫూర్తి పురస్కారం బుదవారం ప్రదానం చేశారు. ఎన్నో సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో పర్సనాలిటీ డెవలప్మెంట్ క్లాసులు మోటివేషన్ క్లాసులు ఎన్జీవోస్ లో అనాధ పిల్లలకు కౌన్సిలింగ్ క్లాసులు అనాధ పిల్లల హక్కులకై పోరాటం చేయడం అనేక సామాజిక కార్యక్రమాలు చేయడం ద్వారా ఈ పురస్కారం ప్రదానం చేశారు . వ్యవస్థాపకులు మధు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో ఈ అవార్డును అందజేశారు .ఈ కార్యక్రమంలో ఏనుగుల నరసింహారెడ్డి కట్కూరి శంకర్ కే చంద్రశేఖర్ రెడ్డి దేవి నర్సయ్య మ్యాజిక్ రాజా జబ్బర్ ఖాన్ తదితరులు పురస్కారాన్ని ప్రధానం చేశారు.

## భూ భారతితో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

- తహసీల్దార్ మహమ్మద్ బషీరుద్దీన్
- సుల్తానాబాద్, మియ్యాపూర్ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు



**సుల్తానాబాద్, జూన్10 (నినాదం న్యూస్):** భూభారతితోభూ సమస్యలు శాశ్వత పరిష్కారం లభిస్తుందని సుల్తానాబాద్ తాహసిల్దార్ మహమ్మ ద్ బషీరుద్దీన్ స్పష్టం చేశారు. బుధవారం సుల్తా నాబాద్ మండలం మియాపూర్, సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళా శాల లో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడు తూ, రైతుల భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే తెలంగాణ ప్రభుత్వంభూభారతి చట్ట ము తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తు ను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సమస్య పరి ష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో 187 రాగ మియాపూర్ గ్రామంలో 40 దరఖాస్తు లు వచ్చాయని అన్నారు. రైతు లందరూ ఈ స దస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ రెవెన్యూ సదస్సులో నాయబ్ తాహసిల్దార్ రాకేష్, ఆర్ ఐ లు వినోద్, సమ్మయ్య, సీనియర్ అసిస్టెంట్ వినయ్, రాజేందర్, సుకుమార్ , సిబ్బం ది తో పాటు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పా ల్గొన్నారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటాను



**ధర్మారం జూన్ 11 (నినాదం న్యూస్) :** మండలంలోని చామనపెల్లి గ్రామంలో మంగళవారం రోజున ప్రమాదవశాత్తూ విద్యుత్ఘా తంతో సుమారు 52 గొర్రెలు మృతి చెంద గా విషయం తెలుసు కున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి గొర్రెల కాపరి కుటుంబాలను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయాన్ని అందించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## శానిటేషన్ వర్కర్స్‌కు ఒకరోజు శిక్షణా కార్యక్రమం

- మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య
- విద్య సంవత్సరానికి సర్వం సిద్ధం, ప్రతి ఒక్కరికి శిక్షణ పూర్తి



**సుల్తానాబాద్, జూన్ 11(నినాదం న్యూస్):** విద్యా సంవత్సరానికి సర్వం సిద్ధం చేసినట్టు మం డల విద్యాధి కారి ఆరేపల్లి రాజయ్య స్పష్టం చేశా రు. బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శానిటేషన్ వర్క ర్స్ కు ఒకరోజు శిక్షణ శిబిరం నిర్వహించడం జరిగిందని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడు తూ, జిల్లా విద్యాధికారి పెద్దపల్లి ఆదేశాను సారం మండల స్థాయిలోని ప్రాథమిక, ప్రాథమికొన్నత , ఉన్నత పాఠశాలలో పని చేయుచున్న పారిశుధ్య కార్మికులకు పాఠశాలల పరిశుభ్రతపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం ఏ విధంగా శుభ్రపరచాలో తె లిపామన్నారు. అదే విధంగా రోజుకు కనీసం రెం డుసార్లు టాయిలెట్లను శుభ్రం చేయాలని సూచిం చారు.పారిశుధ్యానికి అవ సరమైన సామాగ్రి) అనగా చీపుర్లు, బకెట్లు, చేతి తొడుగులు, చెత్త సంచులు, డబ్బాలు మొదలగునవి ఎప్పటికప్పు డు అందుబాటులో ఉంచుకోవాలని సూచించా రు.ఈ కార్యక్ర మంలో హై స్కూల్ సుల్తానాబాద్ ప్రధానోపాధ్యాయులు ఎస్. రత్నాకర్ రెడ్డి, మం డల ఆర్.పి. ఎ. కిషన్, సి. ఆర్.పి.లు సదానందం, రామచంద్రం, ప్రియాంక,ఎమ్ ఐ స్ కో ఆర్డినేటర్ ప్రియాంక పాల్గొన్నారు.

## భావి భారత పౌరుల జీవితాలతో ఆడుకుంటున్నా హలో కిడ్స్ స్కూల్ యజమాన్యం : మిద్దెల మల్లారెడ్డి




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** భావి భారత పౌరుల జీవితాలతో ఆడుకుంటున్నా హలో కిడ్స్ స్కూల్ యజమాన్యం ఆడుకొం టోందని టిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. లింగంపల్లి డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీలో గల ప్లాట్ నెంబర్ 258 హలో కిడ్స్ స్కూల్ యజమాన్యం ఎలాంటి అనుమతులు లేకుండా అదనపు అంతస్తు నిర్మించడంపై ఆయన అందోళన చెందారు. ఈ మేరకు బుధవారం డిప్యూటీ కమిషనర్ సర్కిల్ 20 ప్రశాంతి, ఏసీపీ వెంకటరమణలకు, టిపిఎస్ జీశ్యం, చైన్‌మెన్ మల్లేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. గత రెండు నెలలు సెలవులలో ఉన్నప్పుడు అదనపు అంతస్తు వేశారని తెలిపారు. స్కూలు స్టార్ట్ అయ్యే ముందట ఇప్పుడు చెక్క కొట్టి అదనపు అంతస్తు వేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా తమరు విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా వెంటనే సెంట్రింగ్ ను తీసేసి అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలన్నారు. నేటి నుంచి స్కూలు ప్రారంభం కానున్నాయని స్కూలుకు వచ్చే చిన్న పిల్లలకు పైనుంచి ఏ చక్కనో ఇటుక పెళ్లనో ఏ సిమెంట్ రాయో పడితే పిల్లలు ప్రాణాలకే ప్రమాదమని అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత ఆలోచించే కంటే ప్రమాదము పొంచి ఉన్నప్పుడు ఆ ప్రమాదం జరగకుండా చూడడమే మానవత లక్షణనమని అన్నారు.

## అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట



**ఆళ్లపల్లి జూన్ 11 నినాదం న్యూస్ :** చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య ఎంతో కీలకం. వారు పాఠశాలల్లో చేరే నాటికి అక్షరాలు, అంకెలు నేర్పి ఆటపాటలతో కూడిన విద్య అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మరో విన్నూత కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అంగన్వాడి సూపర్వైజర్ విజయ కుమారి అన్నారు. రెండున్నర ఏళ్లు దాటిన చిన్నారులను గుర్తించి అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించేందుకు బుధవారం అమ్మ మాట... అంగన్వాడి బాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట.. అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహిస్తాం. చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు అలవాటు చేసి ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్య అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కరకపల్లి మమత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదోడి సొంతింటి కల నెరవేర్చుతాం

- ఇందిరమ్మ ప్రభుత్వంలో సంక్షేమ ఫలాల అమలు
- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**ములుగు ప్రతినిధి, (నినాదం):** ఇందిరమ్మ రాజ్యమంటే రాష్ట్రంలోని ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యమని, గత పాలకులు చేసిన అప్పులను తీర్చుకుంటునే సంక్షేమ ఫలాలను అమలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీని వాస్ రెడ్డి అన్నారు. బుధవారం ములుగు జిల్లా ఇంచర్ల గ్రామం లోని ఇందిరమ్మ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావుతో కలిసి 23 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఇంచర్ల ఎంఆర్. ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 22 వేల 500 కోట్ల రూపాయలతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని లక్ష్యంతో ముందుకు సాగుతుందన్నారు, గతంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసిందని అన్నారు. గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్‌లో నిర్మించి ఇస్తా మని పేదలకు సాకులు చెప్పి 10 సంవత్సరాల కాలంలో కేవలం 93 వేల ఇండ్లకు టెండర్లను పిలిచి 60 వేల ఇండ్లను మాత్రమే పూర్తి చేసిందని, గత ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందమైన బొమ్మలు చూపుతూ రెండుసార్లు ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చారని విమర్శించారు. రాష్ట్రంలోని ఇందిరమ్మ ప్రభుత్వం సంవత్సర కాలంలోనే నాలుగున్నర లక్షల ఇండ్లను నిర్మించా లని లక్ష్యం తో ముందుకు సాగుతుందని, ములుగు నియోజకవర్గానికి 3 వేల ఇండ్లు మంజూరు కాగా ఐటీడీఏకు మరో 1500 ఇండ్లు మంజూరయ్యాయని, తాను మరో వెయ్యి ఇండ్లను మంజూరు చేస్తున్నానని హామీ ఇచ్చారు. జిల్లాను పూర్తిస్థాయిలో పర్యాటక ప్రాంతంగా మార్చడానికి నిధులు కేటాయించడం జరిగిందని, 70 కోట్ల రూపాయలతో రామప్పలో పనులు చేపట్టడమే కాకుండా 30 కోట్ల రూపాయలతో ఐలాండ్ అభివృద్ధి పనులు చేయడం జరుగు తుందని అన్నారు. ఇంత వరకు ఏ మంత్రి వెళ్ళని తెలంగాణ రాష్ట్రానికి మారుమూల ప్రాంతమైన జిల్లాలోని టేకులగూడెం అనే చిన్న ప్రాంతంలో కూడా స్వయంగా మంత్రుల ద్వారా ఇందిరమ్మ గృహాల శంకుస్థాపన జరగడం ప్రజల్లో ప్రభుత్వం పట్ల ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని అన్నారు.

భద్రాచలం నియోజకవర్గలో 4500 గృహాలు మంజూరు అయ్యాయని ప్రతి పేదవాడికి పక్కా గృహం ఉండాలని ఉద్దేశంతో మరో అదనంగా 1000 గృహాలను ప్రభు త్వం మంజూరు చేసిందని రాబోయే కాలంలో ప్రజలు మళ్ళీ ప్రభుత్వానికి పట్టం కట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా ఎస్పీ శబరీష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

## నినాదం ఎఫెక్ట్

# చెత్త తొలగింపు






**మంగపేట, జూన్ 11 (నినాదం న్యూస్):** అధికారులలో లోపించిన చె(చి)త్త శుద్ధి, పారిశుధ్యంలో కమలా"పూర్", నినా దానికే పరిమితమైన స్వచ్ఛ భారత్ అంటూ బుధవారం నినాదం దిన పత్రికలో వచ్చిన కథనానికి కమలాపురం గ్రామ పంచాయతీ అధికారులు స్పందిం చారు. ఇందుకు సంబంధించి వివరాలు. మండలంలోని కమలాపురంలో పంచాయతీ అధికారులు స్వచ్ఛత పాటించకపోడంతో కమలాపురం గ్రామంలోని పలు చోట్ల పారిశుద్యం అస్తవ్య స్తంగా ఉంది. పరిశుభ్రత విషయంలో ఏ మాత్రం పట్టించు కోకుండా ఉండ డాన్ని అధికారులలో లోపించిన చె(చి)త్త శుద్ధి, పారిశుధ్యంలో కమలా "పూర్" నినాదానికే పరిమిత మైన స్వచ్ఛ భారత్ అంటూ నినాదం దినపత్రిక బుధవారం కథనం ప్రచురించింది.

దీంతో స్పందించిన కమలాపురం గ్రామ పంచా యతీ అధికారులు, సిబ్బంది కమలాపురంలో రోడ్డు ప్రక్కన ఉన్న చెత్తా చెదారాన్ని కమలాపురం గ్రామ పంచాయతీకి చెందిన పారిశుధ్య కార్మికులతో ఎత్తి వేయించి ట్రాక్టర్ ద్వారా బయటికి తరలించారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా
# ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ఆసిఫాబాద్,జూన్ 11, (నినాదం న్యూస్):** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ముందస్తు జాగ్రత్త చర్య లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నా రు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీతారాం తో కలిసి వైద్యాధి కారులతో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, గర్భిణుల సంక్షేమంపై ముందస్తు ప్రణాళిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు, సిబ్బంది ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైల్ ఏరియా వంటి వ్యాధుల ప్రబలకుండా నియంత్రించాలని, కలుషిత నీరు త్రాగడం వల్ల కలిగే వ్యాధుల ప్రభావంపై ఆరోగ్య, ఆశ కార్యకర్తలతో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అవసరమైన మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఆశ, అంగన్వాడీ కార్యకర్తల వద్ద అందుబా టులో ఉంచాలని తెలిపారు. నెలలు నిండిన గర్భిణులను ప్రసవం కొరకు ముందస్తు ప్రణాళిక రూపొందించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీ నుండి విద్యా సంవత్సరంలో పాఠశాలలు, గురుకులాలు, కళాశాలలు ప్రారంభం అవుతున్న దృష్ట్యా వంట చేసే సిబ్బందికి స్థానికంగా వైద్య పరీక్షలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని తెలిపారు. గురుకులాలలో విధులు నిర్వహించే నర్సుల వద్ద అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద విధులు నిర్వహించే వైద్య సిబ్బంది ప్రతి పి.వి.పి.జి. గ్రామాన్ని సందర్శించి వ్యాధులు ప్రబల కుండా శిబిరాలు నిర్వహించాలని, వర్షాకాలం దృష్ట్యా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సంబంధిత అధికారులకు పాల్గొన్నారు.

## పట్టణంలో విలీన ప్రాంతాలను అభివృద్ధిలో
# ముందు ఉంచుతాం

**మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**



**జమ్మికుంట, జూన్11(నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కొత్తగా విలీనమైన ధర్మారం, రామన్నపల్లి, కొత్తపల్లి ప్రాంతాలతో పాటు అయ్యప్ప టెంపుల్ ఏరియా, జర్నలిస్టుల కాలనీ, మారుతీనగర్ ఏరియా ప్రాంతాలలో డ్రైనేజ్, పారిశుధ్య పను లను సర్వే చేయించి, ఆ చోట్ల అవసరమయ్యే రోడ్లు, డ్రైనేజ్ ఎస్టిమేట్ వేయించి సీడీఎంఏ దృష్టిలో పెట్టి నిధుల మంజూరు అయిన వెంటనే పనులు చేపించి పట్టణ అభివృద్ధికి పాటుపడుతామని తెలిపారు. మారుతీ నగర్ సమీపంలో రోడ్లపై బుషలు, ముళ్ళ కంపల వల్ల డ్రైనే జ్ వాటర్ పోకుండా అడ్డుపడుతున్నాయని, బుధవారం జేసీబీ సహాయంతో వాటిని తీసివేసి నీరు సాఫీగా వెళ్ళే విధంగా చేసినట్లు ఆయ న తెలిపారు. ఆస్తి పన్నులో, 5శాతం రిబేట్ లో మొదటి స్థానంలో నిలిచిన జమ్మికుంట పట్టణ ప్రజలకు, వార్డులలో మౌలిక సదుపా యాలు సమకూర్చే విధంగా చూస్తామని కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈలు నరేష్, వికాస్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందంలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కేసీఆర్ జీవితం తెలంగాణ కోసమే

**మాజీ మేయర్ సర్ధార్ రవీందర్ సింగ్**




**కరీంనగర్, జూన్ 11(నినాదం న్యూస్):** తెలంగాణ జాతిపిత కేసీఆర్ ను అర్థం చేసుకోవడానికి రేవంత్ రెడ్డి జీవితకాలం సరిపోదని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారు. బుధవారం రోజున హైదరాబాద్ లో బీఆర్కే భవన్ వద్ద మాట్లాడుతూ,నేడు ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ దశ ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ప్రాజెక్టు అని వారు అన్నారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణలో భాగంగా విచారణకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను విచారించడం పై మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ మండిపడ్డారు. తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు 'ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, శాశ్వత పరిష్కారం చూపించారని కేసీఆర్ దూర దృష్టిని అర్థం చేసుకోవడానికి ప్రతిపక్ష నాయకులకు జీవితకాలం కూడా చాలదాని ధ్వజమెత్తారు .కేసీఆర్ కమిషన్ ముందు నుంచో బెడితే మీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని వారు అన్నారు. ఆయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడు మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూరు?లే బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు అని కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు అని కొనియాడారు.భవిష్యత్తులో కూడా ప్రజాస్వామ్య మార్గాల్లో తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు వారి వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, జిల్లా నాయకులు పోన్నం అనిల్‌గౌడ్, రాజేశ్వరరెడ్డి కొత్తకొండ శ్రావణ్ పాల్గొన్నారు.




## బన్నీ కథతో..ఎన్టీఆర్ సినిమా
### రూట్ మార్చిన దర్శకుడు త్రివిక్రమ్



ప్రస్తుతం గత కొన్నిరోజులుగా త్రివిక్రమ్ తరువాతి ప్రాజెక్ట్ గురించే చర్చ నడుస్తోంది. పుష్ప 2 తరువాత అల్లు అర్జున్,. త్రివిక్రమ్‌తో ఒక సినిమా చేయాల్సి ఉంది. డైనమిక్ ద్యూ అనే పేరుతో బన్నీ త్రివిక్రమ్ సినిమాను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు కూడా. ఇక పుష్ప 2 తరువాత.. బన్నీ, అట్లీ సినిమాను ఓకే చేయడంతో పాటు పట్టాలు కూడా ఎక్కించేశాడు. అట్లీ సినిమా అవ్వడానికి దాదాపు ఏడాది పడుతుంది. ఈలోపు గురూజీ.. ఎప్పటినుంచో వెంకటేష్ తో ఒక సినిమా చేయాలనుకుంటున్న విషయం తెల్సిందే. ఇప్పుడు ఆ సినిమాను పట్టాలెక్కించి పనిలో ఉన్నాడు. ఇక ఇది కాకుండా రామ్ చరణ్ తో కూడా మరో సినిమాను ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే చరణ్ కు కథ వినిపించడం, ఆయన ఓకే చెప్పడం కూడా జరిగిందట. అయితే చరణ్ తో సినిమా అనేసరికి.. అది బన్నీకి వినిపించిన కథనే అని టాక్ నడిచింది. అందుతున్న సమాచారం ప్రకారం.. చరణ్ కు గురూజీ చెప్పిన కథ బన్నీది కాదట. అది పూర్తిగా వేరని తెలుస్తోంది. ఇక బన్నీకి చెప్పిన కథను త్రివిక్రమ్.. ఎన్టీఆర్‌కు చెప్పడానికి రెడీ అయ్యినట్లు– తెలుస్తోంది. అట్లీ– సినిమా తరువాత అయినా త్రివిక్రమ్ సినిమాకు బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇస్తాడా అనే నమ్మకం లేదు. దీంతో బన్నీతో సినిమాను క్యాన్సిల్ చేసుకొని ఆ కథను ఎన్టీఆర్ తో చేయాలని చూస్తున్నాడని టాక్. మైథలాజికల్ జోనర్ కాబట్టి.. ఎన్టీఆర్ బాగా సెట్ అవుతాడని, ఈ కథకు ఎన్టీఆర్ కూడా ఓకే చెప్పేలా ఉన్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఎన్టీఆర్ త్రివిక్రమ్ కాంబోలో అరవింద సమేత లాంటి హిట్ పడింది. ఇప్పుడు ఈ కాంబో రిపీట్ అవుతుంది. ఈ ఏడాదిలోనే గురూజీ.. వెంకటేష్ మూవీని పట్టాలెక్కిస్తాడు. అది వచ్చే ఏడాదికి రిలీజ్ అవుతుంది. దీని తరువాత చరణ్ మూవీ. ఒకవేళ చరణ్ కనుక బిజీగా ఉంటే.. ఎన్టీఆర్ మూవీని సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నాడట త్రివిక్రమ్. ఇంకోపక్క ఎన్టీఆర్.. వార్ 2 ను ముగించి ప్రశాంత్ నీల్ సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా కూడా వచ్చే ఏడాది లోపు పూర్తి అవుతుంది. ఎన్టీఆర్ కనుక గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. వచ్చే ఏడాదిలోనే ఈ సినిమా పట్టాలెక్కేస్తోంది. మరి ఎన్టీఆర్– త్రివిక్రమ్ కాంబో రిపీట్ అవుతుందో లేదో చూడాలి.



# న్యూ ఏజ్ లవ్ స్టోరీ సయారా

యష్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్ మీద మోహిత్ సూరి తెరకెక్కిస్తున్న న్యూ ఏజ్ లవ్ స్టోరీ 'సయారా'.ఈ మూవీతో అహాన్ పాండే తెరకు పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాలో అనీత్ పద్దా హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన సయారా టీజర్, టైటిల్ సాంగ్ అందరినీ ఆకట్టుకుంది. ఇదొక న్యూ ఏజ్ లవ్ స్టోరీ అని, నేటి ట్రెండ్‌కి, యూత్‌ని అద్దం పట్టేలా ఉందని టీజర్ చూస్తే అర్థం అవుతుంది. తాజాగా సయారా నుంచి రెం డో పాటను రిలీజ్ చేశారు. 'బర్బాద్' అంటూ సాగే ఈ పాట ను యంగ్ సెన్సేషన్ జుబి న్ ఆలపించారు. ఈ పాటకు ది రిష్ సాహిత్యాన్ని అందించడమే కాకుండా బాణీని సమకూ ర్చారు. ఇక ఈ రొమాంటిక్ లవ్ సాంగ్ కోసం జుబిన్‌ను ఎంచుకోవ డానికి ప్రత్యేక కారణం ఉందని దర్శకుడు మోహిత్ తెలిపారు. ఈ మేరకు మోహిత్ మాట్లాడు తూ.. 'ప్రేమ పాటల్ని పాడేం దుకు ప్రతీ తరంలో ఓ గాయ కుడు పుట్టు–కొస్తారు. నేను బర్బాద్ ట్యూన్ విన్నప్పుడు జుబిన్ గాత్రం సరిగ్గా సరిపో తుందని భావిం చాను. ఆయన గొంతులో ఇలాంటి రొమాంటిక్ లవ్ సాంగ్స్ ఇంకా ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తాయి. సయారా –టైటిల్ ట్రాక్‌కి మాకు లభించిన అద్భుతమైన స్పందన తర్వాత మళ్లీ ఇలా 'బర్బాద్'ను తీసుకు వస్తున్నాం. ఈ పాటకి కూడా ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వస్తుందని ఆశిస్తున్నాము' అని అన్నారు. ఈ మూవీని జూలై 18న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు.




## ఉస్తాద్ రెగ్యులర్ షూటింగ్

ఇటీవలే 'హరిహర వీరమల్లు' చిత్రం డబ్బింగ్ పనులు ముగించారు పవన్ కల్యాణ్. ఇప్పుడు ఆయన 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం సెట్స్‌లోకి అడుగుపెట్టారు. ఈ చిత్రం తాజా షెడ్యూల్ మంగళవారం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో మొదలైంది. పవన్‌కల్యాణ్‌తో పాటు ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. గతంలో పవన్‌కల్యాణ్‌తో 'గబ్బర్‌సింగ్' లాంటి బ్లాక్ బస్టర్‌ను తెరకెక్కించిన హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: అయనంక బోస్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, డైరెక్టర్ హరీష్ శంకర్, మైత్రి మూవీ మేకర్స్ సెన్సేషనల్ కాంబినేషన్‌లో తెరకె క్కుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చాలాకాలంగా పెండింగ్‌లో ఉంది. పవన్ ఎంట్రీతో సెట్స్‌లో జోష్ నెలకొంది.

## లేడీ డాన్‌గా అనుష్క



కార్తీ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్వకత్వంలో రాబోయే 'ఖైదీ 2' పట్టాలెక్క డానికి ఇంకొన్ని నెలలు సమయం పడుతుంది. ఖైదీ, విక్రమ్, లియో చిత్రాలకు ముడి పెడుతూ ఖైదీ 2 ఉంటుందట. దీనిలో భాగంగా సినిమాలో చాలా పాత్రలు అదనంగా ఉంటాయి. అయితే ఖైదీ 2 చిత్రంలో అందమైన లేడీ భామల్ని కూడా రంగంలోకి దించుతున్నట్లు సమా చారం. దీనిలో భాగంగా స్వీటీ అనుష్క ఈ చిత్రంలో లేడీ డాన్ పాత్రలో కనిపించబోతుందని కోలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే లోకేష్ సినిమాలో డోస్ పరిమితిని మించి ఉంటుంది. పాత్ర రగ్గడ్‌గా.. రఫ్‌గా ఉంటుంది. ఆ విషయంలో లోకేష్ ఎక్కడా రాజీ పడడు. లోకేష్ డెన్‌లోకి ప్రవేశిస్తే అనుష్క కెరీర్ కూడా కొత్త టర్నింగ్ తీసుకుంటుంది.

## మత్తెక్కించేస్తున్న
# శాలిని పాండే

శాలిని పాండే తరవాత పెద్దగా సినిమాల్లో కనిపించలేదు. బాలీవుడ్‌లో మాత్రం అవకాశాలు దక్కించుకుంటోంది. ఈ మధ్య ఈ అమ్మడు తన ఎక్స్‌పోజింగ్‌తో కుర్రకారును మత్తెక్కిస్తోంది. తాజాగా శాలిని ఫోటోలు హాట్‌హాట్‌గా మారాయి.





# కుబేర నుంచి దుండుం పాట విడుదల



నాగార్జున, ధనుష్, రష్మిక మందన్న కాంబినేషన్‌లో టాలీవుడ్ సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'కుబేర'. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మాతలు. జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచిన మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన పాటలు, గ్లిమ్స్ టీ–జర్ మూవీపై అంచనాలను రెట్టింపు చేశాయి. ఈనేపథ్యంలో ఈ చిత్రం నుంచి పీపీ దుండుండుం అంటూ కథానాయిక రష్మికపై చిత్రీకరించిన వీడియో సాంగ్‌ను మేకర్స్ బుధవారం ఉదయం విడుదల చేశారు. చైతన్య పింగళి సాహిత్యం అందించిన ఈ పాటను మంగ్లీ సోదరి ఇంద్రావతి చౌహాన్ ఆలపించగా రాక్‌స్టార్ దేవీశ్రీ ప్రసాద్ సంగీతం సమకూర్చాడు. ఈ పాట వింటుంటే మరో హిట్ అవడమే గాక సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంటుందని నెటిజన్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

6tPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741